Pubilshed from Tirupathi PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 87 | శనివారం | డిసెంబర్ 6, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No :87 | Saturday | 6 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# జర్నలిజం దిగజారిపోయిందా..

# దిగజార్చుతున్నారా..?

## అక్రిడేషన్ మంజూరుకు అనేక ఆంక్షలు

- అక్రిడేషన్ అపర సంజీవిని చేసారీ అపర మేధావులు
- అక్రిడేషన్ లో అడ్డంకులు సృష్టించేది ఈమేధావులే..
- ఆ నెపం అధికారులపై నెట్టి అమాయకంగా ఉండేది వీరే
- అక్రిడేషన్ లు తగ్గిస్తే నేరాలు కట్టడి అవుతాయా
- బ్లాక్ మెయిలింగ్ ,దోపిడీలు అగుతాయా
- జర్నలిస్టు నేరుగాడయ్యాడా - నేరగాళ్లు జర్నలిజం లోకి చొరబడ్డారా
- అక్రిడేషన్ వల్ల ఉన్న ఉపయోగం.. నిరుపయోగమేమిటి...
- జర్నలిస్టుకు ప్రామాణికం అక్రిడేషన్ ఉండాలని ఉందా..!
- అవినీతి అన్ని వ్యవస్థల్లో లేదా.
- పాలించే ప్రభువులే అనేక అవినీతి ఆరోపణలలో ఉన్నారే
- ఐఏఎస్ ,ఐపీఎస్ లే జైలుకు పోతున్నారు..వస్తున్నారు గా
- రాజ్యాంగం తెలియని వారు రాజ్యాంగ పదవి లోకి వస్తున్నారు గా
- ఉచిత బస్సు పథకం కంటే పనికిరాని వారా జర్నలిస్టులు
- అక్రిడేషన్ వల్ల వచ్చే గుర్తింపు దేనికి సంకేతం
- సమాచార శాఖ కమిషనర్ కే సంకెళ్లు వేయాలని సిఐడి కార్యాలయంకు పిలవలేదా
- జర్నలిస్ట్ సంఘాలు లేకుండా కార్డులిస్తారా అంటే..?
- చందాలు, దందాల కోసం సంఘాలే పోతుంటే
- ఆ సంఘాల సంతకాలు పెట్టిన వారు సజ్జనులవుతారా
- తాపీ మేస్త్రీ,లారీ డ్రైవర్ లకు రాష్ట్ర స్థాయి కార్డులెలా ఇచ్చారు ..?
- ఎంఫ్యానల్ మెంట్ ఉంటేనే నీతి పరులవుతారా..?
- నీతి పరులకు ఎంఫ్యానల్ మెంట్ ఇవ్వరా
- ఎందుకి విభేదాలు ..ఎవరి ఉనికి కోసం ఈ భేషజాలు..?
- జర్నలిస్ట్ జీవితాలతో చెలగాటమడుతున్నదేవరు
- నాలుగో స్తంభమా ఎందుకే ఈ నవ్వులపాలవటం

(రామమోహన్ రెడ్డి)

రాజ్యాంగం ఎంత గొప్పది అయిన దానిని అమలు చేసే వాడు మంచి వాడు అయితే మంచి పలితాలు వస్తాయి...చెడ్డవాడు అమలు చేస్తే చెడు పలితాలు వస్తాయి అయితే ఆయా పలితాలు రాజ్యాంగానికి అపాదించడం సరియైనది కాదని ఆనాడే రాజ్యాంగ నిర్మాణత డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ చెప్పియున్నారు. అలానే నేడు రాజ్యాంగ పరిరక్షణ కు మూల స్తంభాలలో మూలమైన నాలుగో స్తంభమైన జర్నలిజం నవ్వుల పాలవ్వడం చూస్తుంటే నేటి సమాజానికి ఎంత కానీ కాలం దాపురించిందనిపిస్తోంది. ఇలా ఎందుకు అనాల్సి వస్తుందని అనుకుంటే ఈ రాష్ట్రంలో అక్రిడేషన్ అనే కార్డు మంజూరుకు ఉన్న అనేక అడ్డంకులు చూసి ఆవేదన చెందుతున్న అనేక హృదయాలలో మొదలైన అలజడి బట్టి చెప్పాల్సి రావడం ఈ రాష్ట్ర పత్రికా లోకం చేసుకున్న పాపమని చెప్పాలి.




నేడు ఈ సమాజం లో పత్రికా వ్యవస్థ పతనావస్థకు చేరుకోవడానికి గల కారణాలు నిశితంగా పరిశీలిస్తే అనేక రకాల పరిణామాలు చోటుచేసుకున్నాయని చెప్పక తప్పడం లేదు.ఒక జాతి కుల,మత ప్రయోజనాలను కాపాడి సమ సమాజ స్థాపన కు ఆద్యంతం అండగా ఉన్నా పత్రికా వ్యవస్థ నేడు అవినీతి లో నెట్టబడి కునారిల్లి పోయి కుళ్ళి పోయిన సమాజంలో కీలక భాగస్వామ్యం ఏర్పుచుకోవడం ఈ దారిద్ర్య పరిస్థితి కి కారణం అవుతుంది .

2 పేజీలో..



## భారత్,రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ : శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. - మిగతా 2లో..



## తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా..

- అవసరమైతే ఢిల్లీతో కొట్లాడతా: రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని రేవంత్ రెడ్డి హామీ
- ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని వ్యాఖ్య
- నిధులు ఇవ్వకుంటే కొట్లాడుతానన్న రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## 'కలలకు రెక్కలు' పథకంతో విదేశీ విద్యకు సహకారం

### పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు



- త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్
- మూడేళ్లల్లో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించాలి... మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలి
- ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లలోని టీచర్లే బెస్ట్
- విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తోన్న మంత్రి లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భామిని ఏపీ మోడల్ స్కూలును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి,పార్వతిపురం : మన్యం జిల్లా, భామిని:లి విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికోసం 'కలలకు రెక్కలు' పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం, భామిని గ్రామంలో ఏపీ మోడల్ హైస్కూల్లో జరిగిన పీటీఎం 3. కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్, టీచర్, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్ ను పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి కూర్చుని చూశారు. ఈ సందర్భంగా భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయి...



## పాన్ మసాలాపై కొత్త సెస్సు..

### బిల్లుకు లోక్ సభ ఆమోదం

- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

న్యూఢిల్లీ : పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. - మిగతా 2లో..




## ఐదురుగు విద్యార్థుల మృతి

### శోకసంద్రంలో కుటుంబాలు

ప్రజాభూమి ప్రతినిధి, పల్నాడు : చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

- మిగతా 2లో..

## పోలవరం, అమరావతి అంతులేని, ముగింపులేని కథలు

### మాజీ మంత్రి అంబటి రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి అంతులేని, ముగింపులేని కథలని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరాన్ని 41 మీటర్లకే పరిమితం చేసి బ్యారేజీ స్థాయికి చేర్చారని, దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పోలవరాన్ని ఎటిఎంలా వాడుతున్నారని అన్నారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం పూర్తి చేయాల్సి ఉంటే చంద్రబాబు తీసుకున్నారని, కాపర్‌డ్యామ్ కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారని, అది కొట్టుకుపోవడంతో రూ.వెయ్యి కోట్ల నష్టం జరిగిందని, స్పిల్‌వే నిర్మిస్తే డబ్బులు రావని వదిలేశారని తెలిపారు. తొలిదశ నిర్మాణానికి రూ.12,175 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉందని, చంద్రబాబు కుట్రపన్ని రాకుండా చేశారని అన్నారు.

- మిగతా 2లో..



మంత్రి నారా లోకేశ్

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల మైండ్‌సెట్ మారాలి

- ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు వద్దన్న లోకేశ్
- 2029 నాటికి ఏపీ విద్యావ్యవస్థను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- విద్యతో పాటు నైతిక విలువల బోధనకు అధిక ప్రాధాన్యం
- బడిని బలోపేతం చేసేందుకు మెగా పీటీఎం కార్యక్రమాలు
- పాఠశాలల అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని స్పష్టం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో, ముఖ్యంగా తల్లిదండ్రుల్లో ఉన్న చిన్నచూపు ధోరణి మారాలని, వారి మైండ్‌సెట్ మారినప్పుడే విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాఠశాలల్లో రాజకీయాలకు ఏమాత్రం తావులేదని స్పష్టం చేసిన ఆయన, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామినిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు తో కలిసి ఆయన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ బడులపై కొంతమందికి చిన్నచూపు ఉంది. ఆ ఆలోచనా ధోరణి మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

2 పేజీలో..

ప్రజాభూమి
శనివారం, డిసెంబర్ 6, 2025 2

## సంపాదకీయం

### ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న

# ఆర్థిక వ్యవస్థ !

సమాజం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియ చేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నా రు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు.. ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటు న్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోం ది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్స్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచే యడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్ప కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మ కమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పలేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరిగేదేమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫియాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమ లుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్ల అభివృద్ధి చేయాలి. కోతులు, కుక్కలను తరిమేం దుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉప యోగిం చాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పడే రాష్ట్రాలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.

### జర్నలిజం దిగజారిపోయిందా..

# దిగజార్చుతున్నారా..?

మొదటి పేజీ తరువాయి

"పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో " అని చెప్పారు పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు. ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయితీగా, నిర్భీతిగా ఉండాలని కోరేవాడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్పువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పాడు నార్ల .కానీ అమహనీయుడు అన్న మాటలు అక్షర సత్యాలుగా నిలిచి పత్రికా రంగం ఆత్యంత ప్రమాదకరమైన స్థితిలోకి నెట్టివేయబడుతుంది.

ఒక జర్నలిస్ట్ నేరగాడయితే ఈ సమాజం ఆలోచన చేస్తుంది. నేరగాడే జర్నలిస్టుగా అవతరణ చెందుతున్నాడంటే ఈ సమాజం సిగ్గుతో తలదించుకుంటుంది. ఆ తప్పెవరిది... ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలోబడా నాయకులుగా చెలామణి అవుతూ నేరగాళ్ల వెనుక ఉండి ప్రోత్సహిస్తున్న అపర మేధావులదే.వారి అండదండలు ఉండటమే. రాజ్యాంగానికి మూలమైన ప్రతి వ్యవస్థ లో అతి భయానకమైన సంఘటన లు జరుగుతున్నా ఆ వ్యవస్థలను నియంత్రణ చేసే దమ్ము లేని వారు కేవలం ఒక నాలుగో స్తంభం గా విరాజిల్లుతున్న పత్రికా రంగం పై మాత్రమే ఇన్ని ఆంక్షలు ఆరోపణలు అవమానాలు, అడ్డంకులు ఇంకా ఎన్నో మరెన్నో.

సాధారణంగా అక్రిడేషన్ కార్డు అనేది ఆనాటి కాలం లో అతి తక్కువ మంది పాత్రికేయులున్నప్పుడు ప్రభుత్వం నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు, ముఖ్యమైన నేతల పర్యటన,పత్రికా సమావేశాలు నిర్వహించే టప్పుడు ఈ కార్డు ఉంటే ఆ కార్డు దారుడు ఫలానా మీడియా అని గుర్తింపు కోసం ఇవ్వడం జరిగేది. కానీ నేడు అక్రిడేషన్ అనేది అనేక సంఘ విద్రోహ చర్యల కు,అసాంఘిక కార్యకలాపాలకు కాపలా ఉండటానికి, అనేక అవినీతి పనుల చేయుటకు అడ్డంకులు ఎదురవ్వకుండా ఉండేందుకు ఇది ఒక ఉత్తమ మార్గం గా తయారుచేయబడింది. అందువల్ల అక్రిడేషన్ కార్డు అనేది అపర సంజీవిని చేసిన అపర మేధావులు వారి పరిధి దాటి పత్రికా లోకం ప్రవేశించి వారి నియంతృత్వ పోకడలు పెరిగి పోవడంతో వారికి దీటుగా ఎదుగుతున్న జర్నలిస్టుల ను చూసి జీర్ణించుకోలేక అటు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆపార్టీ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతూ మేమే ఈ సమ సమాజ స్థాపన కు పాటు పడే పోటుగాళ్ల మంటూ పెద్ద పెద్ద బడాయి మాటలు మాట్లాడుతూ లోన సన్నాయి నొక్కులు నొక్కుతూ పత్రికా రంగాన్ని నాశనము చేయుటకు నాంది పలుకుతు న్నారు.ఇక్కడ పాలించే ప్రభువు ,ఆ ప్రభువు పాలనలో పనిచేసే వ్యవస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్న పాలకులకు ,ఆ పాలకుల నిర్ణయాలను అమలు చేసే అధికార వ్యవస్థ కు మధ్య అంతరాయంగా అతి కొద్ది మంది మేధావులమని చెప్పుకుని చెల్లుబాటవుతున్న వారి చిల్లర చేష్టలకు పత్రికా వ్యవస్థ చిన్నా భిన్నమై చితికి పోయే స్థితికి చేరుకుంటుంది .

అసలు అక్రిడిటేషన్" అంటే తెలుగులో గుర్తింపు, ధృవీకరణ, లేదా అధికారిక ఆమోదం. ఒక సంస్థ నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తుందని, సామర్థ్యం కలిగి ఉందని స్వతంత్ర మూడవ పక్షం అధికారికంగా ధృవీకరించే ప్రక్రియను ఇది సూచిస్తుంది. ఇది కూడా ఏదయిన కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నాటి ఆర్ ఎన్ ఐ .నేటి పీఆర్ జిఐ సర్టిఫికెట్ కలిగి ప్రతి రోజు ముద్రితం అవుతున్న పత్రిక సిఫార్సు చేయాలి. అయితే ఈ గుర్తింపు దేనికోసం అంటే ఒక నాడు ఉండే గౌరవం వేరు నేడు అనేక నేరమయ సంఘటనలకు అనుకూలంగా చేసుకునేందుకు అసలు నేర స్వభావం కలిగి ఉన్నవారు తమ రక్షణ కోసం ఈ వ్యవస్థలోకి చొరబడటంతో సమాచార శాఖ అధికారులు అనేక కఠిన మైన నియమ నిబంధనలను తీసుక రావడం జరిగింది. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వం 142 జీవో తీసుక వచ్చినప్పుడు జర్నలిజం చచ్చి పోయిందని వాపోయారు.కానీ నాటి సమాచార శాఖలో విచ్చల విడి అవినీతి వల్ల బుట్ట బిర్యానీ, బొంగు చికెన్,ఏలూరు ఆఫీల్ ,నూజివీడు మామిడి కాయలు,

రాజమండ్రి పులస ,కాకినాడ ఖాజా ఇలా అనేక రకాలుగా ఇచ్చి పుచ్చు కోవడం తో తాపీ మెస్త్రీ, లారీ డ్రైవర్,వెల్డర్ ఒకటి కాదు ఎంతో మంది అనర్హులకు ఐ అండ్ పి ఆర్ లో ఫ్రీ లాన్స్,వెటరన్ జర్నలిస్టులుగా ఇవ్వడం జరిగింది. అనేక అవినీతి ఆరోపణల నేపథ్యంలో సమాచార శాఖ కమిషనర్ నే సీఐడీ కార్యాలయంకు పిలిచి సంకెళ్ళు వేయకుండా ఆపేసారు. ఇప్పటకి ఏసీబీ విజిలెన్స్ విచారణ జరుగుతూనే ఉంది. ఏ శాఖ నిబంధనలు పెట్టిందో అదే శాఖ పీకల్లోతు అవినీతి లో కూరుకు పోయిందని లోకం కోడై కూస్తుంది. అయితే ఇక్కడ సమాచార శాఖ వారి భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.జర్నలిస్టుల యూనియన్ నాయకులతో ఉన్న కమిటీ సిఫార్సు మేరకే కదా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసిందని చెప్పుకొచ్చింది. నిజమే కమిటీ ఆమోదం తోనే అన్ని జరిగాయి.అయితే ఆ కమిటీ లో ఉన్న సంఘాలు ఎలా సత్యవంతంగా ఉన్నాయో బైటి ప్రపంచంలో చూస్తే తెలిసి పోతుంది. ప్రస్తుతం హైకోర్టు లో కూడా ఈ సంఘాల ఎంపిక పై స్పష్టత రావాల్సి ఉంది.ఇలాంటప్పుడు సంఘాల ముసుగులో చేసే సన్నాసి పనులకు సాధారణ జర్నలిస్టుల జీవితాలను సుడిగుండంలో కి నెట్టడం అనేది ఎంత వరకు సహేతుకంగా ఉంటుందనే ప్రశ్న జర్నలిస్టు వర్గాల నుండి వినిపిస్తోంది. ఇక అవినీతి అంటారా ఆ మాట వినపడకుండా చేసే సత్తా ఈ విశ్వంలో అసాధ్యం. భారత దేశ అత్యున్నత స్థాయి హెూదా సాదించిన అనేక మంది ఐ ఏఎస్,ఐపీఎస్ లే అసాంఘిక కార్యకలాపాలకు,అవినీతి కి పాల్పడ్డారని జైల్లో ఉన్నారు..జైలు నుంచి బైటకి వస్తున్నారు...అత్తారింటికి వెళ్లి వచ్చిన చందాన జైలుకు పోవడం రావడం పరిపాటిగా మారుతున్న తరుణంలో ఆ వ్యవస్థకు అడ్డుకట్ట వేయగలిగారా అంటే మౌనమే సమాధానం. ఆఖరికి ఎక్కడ అన్యాయం జరిగిన న్యాయస్థానం ఉందని నమ్మే న్యాయవ్యవస్థ లో కూడా అనేక అవినీతి ఆరోపణలు గతంలో వచ్చి ఓ సిబీఐ జడ్జి జైలుకు పోగా నేడు సామాజిక మాధ్యమాల్లో న్యాయ వ్యవస్థపై వస్తున్న పలురకాల పుకార్లు చేస్తుంటే న్యాయమూర్తులు నివ్వెర పోతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాము.

ఇక ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన పాత్ర పోషించే రాజకీయ వ్యవస్థ ఎలా దిగజారి పోయిందో చెప్పనక్కర్లేదు. చట్టాల రూపకల్పన కు నాంది పలికే నాయకులే నిస్సిగ్గుగా నీతిలేని పనులు చేసి చేస్తూ జైలు కూడు తింటున్నారు...మళ్ళీ ప్రజాస్వామ్య వ్యవస్థలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్నారు.

ఇలాంటి దుర్భకర పరిస్థితులలో వ్యవస్థలు ఉంటే కేవలము ఒక పత్రికా వ్యవస్థపైనే ఇన్ని ఆంక్షలు ,అడ్డంకులు సృష్టించబడడం ఏమాత్రం సరైనది కాదని పాత్రికేయ లోకం అభిప్రాయపడుతోంది.

ఇక చివరగా తాంబూలం ఇచ్చాము తన్నుకు చావండి అన్న చందాన ఎంప్యానల్ నాన్ ఎంప్యానల్ అనే దాన్ని పెద్ద భూచిగా చూపుతున్నారు. నిర్దిష్టమైన విధి విధానాలు పాటించడం అనేది అసాధ్యమైనది.అయితే అర్హత ప్రామాణికంగా కొంచెం తేడా ఉండొచ్చు కానీ పూర్తిగా ఎంప్యానల్ ఉంటేనే పత్రిక మనుగడ సాధ్యమా అంటే ఆ ఎంప్యానల్ కోసం ఎదురుచూసి కళ్ళు కాయలు కాస్తున్నాయి అనేక మంది పత్రికాధిపతులకు.కొంతమంది అధికారుల తీరుతో ఎంప్యానల్ అనే దాని కోసం అనేక అగచాట్లు పడాల్సి వస్తోంది. ఇలాంటి అవరోధాలు కూడా ఎదుర్కొంటు ఈ సమాజంలో నిలబడుతున్న పాత్రికేయ లోకానికి ప్రభుత్వం ఉచిత బస్సు పథకంటే హీనంగా పరిస్థితి దాపురించి నవ్వుల పాలవ్వడం నాలుగో స్తంభంకె దక్కింది.

### 'కలలకు రెక్కలు' పథకంతో

# విదేశీ విద్యకు సహకారం

దీనికి అందరూ సహకరించాలి. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారు. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకునేందుకు... దానికి అనుగుణంగా విశ్లేషించుకుని స్కై, మౌంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోంది. నేను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉంది. పిల్లలు కూడా వాటిని అందిపుచ్చుకుంటున్నారు. పరీక్షలు జరిగిన తర్వాత సమర్థత తెలుసుకోవడం కాకుండా... ఎప్పటికప్పుడు పిల్లల చదువును విశ్లేషించేలా క్లిక్కర్ బాగా పని చేస్తోంది. పిల్లలు మట్టిలో మాణిక్యాలు... సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరు. అంధ క్రికెట్ క్రీడాకారిణి కరుణ కుమారి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అంధ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ను సాధించింది. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది... నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. అందుకే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాం. అంతే కాకుండా... ఈ తరహా సమావేశాల్లో అందరూ పాల్గొంటున్నాం. పల్నాడులో మెగా పీటీఎంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధిలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కష్టంగా కాదు..ఇష్టంగా చదవండి :** 'ఒకప్పుడు పిల్లలు భారం అనుకునే వారు... కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నాం. విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. దానికి సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరాం. చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్ లు ఉండేవి. ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించాం. శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పని చేస్తున్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదు.. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నాం. విద్యలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు క్లస్టర్ అప్రోచ్ ద్వారా ప్రయత్నిస్తున్నాం. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నాం. విదేశాలకు వెళ్లి టీచర్లు అధ్యయనం చేస్తున్నారు. టీచర్లను రిక్రూట్ చేయకుండా చదువు చెబితే అది బూటకమే అవుతుంది. ప్రభుత్వ టీచర్లను నియమించాం... చక్కటి చదువు చెప్పిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం. ట్రాన్స్‌ఫర్లను పారదర్శకంగా నిర్వహించాం. పిల్లలకు అవసరమైన విద్యను అందిస్తాం... దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉంది.' అని సీఎం సూచించారు.

**విద్యార్థులు..వినూత్న ఆలోచనలు**

'ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక టీచరుకు 18 మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఒక టీచరుకు 25 మంది పిల్లలు ఉన్నారు. అంటే ప్రభుత్వ స్కూళ్లే బెటర్ అని అర్థమవుతుంది. స్కూళ్లకు ఇంత మంది టీచర్లను రిక్రూట్ చేశాం... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితి రావాలి. గతంలో టీచర్లను అవమానించారు... మద్యం షాపుల దగ్గర నిలబెట్టారు. టీచర్లను గౌరవించే బాధ్యత మాది... పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది. ఏపీ విద్యా రంగాన్ని దేశంలో నెంబర్ 1 చేయాలి. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసింది... మేం సరి చేస్తున్నాం. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాం... పిల్లలు అదరగొట్టారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నాం. ఏడో తరగతి నుంచి వినూత్నంగా ఆలోచించాలి. గ్రూప్ గా... వ్యక్తిగతంగా ఇన్నోవేషన్స్ చేసేలా ఆలోచన చేయాలి. ఇన్నోవేటివ్ గా ఆలోచించే వారిని జిల్లాల స్థాయిలో గుర్తిస్తాం. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో జరిగే ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. ఆ సదస్సుకు వివిధ ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తాం. పిల్లల ఆలోచనలు బాగుంటే వారి ప్రతిభను గుర్తించి రివార్డులు అందిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ సోలార్ ప్యానెళ్లు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేయాలి.'అని ముఖ్యమంత్రి సూచించారు.

**ఏపీలోని విద్యార్థుల బాధ్యత విద్యా శాఖ మంత్రిదే**

'మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నారనే విషయమాన్ని తెలుసుకునేందుకు నేను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదు... లోకేష్ కు చదువు చెప్పే టీచర్లతో నేను ఎప్పుడూ మాట్లాడలేదు. అంతా లోకేష్ తల్లి భువనేశ్వరినే చూసుకునేవారు. కొన్ని అంశాల్లో లోకేష్‌కు ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించాం.. ఆ తర్వాత చక్కగా చదువుకున్నారు... ఇప్పుడు మంత్రి అయ్యారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్ ను నేను ఫోర్స్ చేయలేదు. వ్యాపారం మీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించాను. కానీ లోకేష్ రాజకీయాల్లోకి ఇష్టంతో వచ్చారు. విద్యా శాఖ చాలా కష్టంగా ఉంటుందని చెప్పినా... విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారు. దానికి అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. భువనేశ్వరి లోకేష్ ను స్టాన్ ఫోర్డ్ వరకు తీసుకెళ్లారు... ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా శాఖ మంత్రి లోకేష్ దే.'అని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## పాన్ మసాలాపై కొత్త సెస్సు..

ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల మైండ్‌సెట్ మారాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాబోయే మూడేళ్లలో 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్' సాధించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా, టెక్నాలజీని జోడించి మెరుగైన విద్యను అందిస్తాం. 2029 కల్లా రాష్ట్ర విద్యారంగాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటా" అని ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గది నుంచే రూపుదిద్దుకుంటుందని ముఖ్యమంత్రి బలంగా విశ్వసిస్తారని లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు అందరినీ బడితో అనుసంధానం చేయాలనే లక్ష్యంతోనే 'మెగా పీటీఎం' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. బాపట్ల, సత్యసాయి జిల్లాల తర్వాత ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యపై సమానంగా దృష్టి సారించామని వివరించారు. విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు కూడా ఎంతో ముఖ్యమని లోకేశ్ నొక్కిచెప్పారు. "పిల్లల భవిష్యత్తుకు చదువు ఒక్కటే సరిపోదు, నైతిక విలువలు చాలా అవసరం. అందుకే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారిని నైతిక విలువల సలహాదారుగా నియమించాం. ఆయన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పుస్తకాలు రూపొందిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు నైతిక విలువలపై పాఠాలు చెబుతున్నాం" అని తెలిపారు. ఇటీవల పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతదినోత్సవ వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, పరిశుభ్రతను స్ఫూర్తిగా తీసుకుని మన పాఠశాలలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, ప్రముఖ కథా రచయిత కీ.శే. కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు చెప్పిన 'సామాజిక రుణం' అనే మాటను లోకేశ్ గుర్తుచేశారు. "మనం తల్లి, తండ్రి, గురువు రుణాలతో పాటు సమాజ రుణం కూడా తీర్చుకోవాలి. మనమంతా కలిసి బడిని బాగుచేయడం ద్వారా ఆ సామాజిక రుణం తీర్చుకుందాం" అని ఆయన పిలుపునిచ్చారు.

### భారత్,రష్యాల

## శాంతిమార్గం

భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

## ఐదురుగు విద్యార్థుల మృతి

జాతీయ రహదారిపై అనుమానిత కంటైనర్‌ను ఆర్టీవో అధికారులు ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కంటైనర్‌ను పట్టుకోవడానికి ఆర్టీవో అధికారులు వారి వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టారు. దీంతో కంటైనర్ డ్రైవర్ ఆపే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించని విద్యార్థులు కారుతో అత్యంత వేగంతో వచ్చి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగు రు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే నలుగురు విద్యార్థులు అయ్యప్ప మాల లో ఉన్నారు. శనివారం శబరిమల యాత్ర వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తున్న క్రమంలోనే ఈ ఘటన జరిగింది. విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగం వందవరకు ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కారు తునాతునకలై పోయింది.

### పోలవరం, అమరావతి అంతులేని, ముగింపులేని కథలు

45.72 మీటర్లు కట్టకపోతే ఉత్తరాంధ్రకు నీరు వెళ్లదని పేర్కొన్నారు. అమరావతి గురించి మాట్లాడే చంద్రబాబు ఇప్పటి వరకూ ఎందుకు ఇల్లు కట్టుకోలేదని ప్రశ్నించారు. అడ్డగోలుగా అంచనాలు పెంచుకుంటూ పోతున్నారని, దోపిడీకి పరాకాష్టగా అమరావతి నిలుస్తుందని విమర్శించారు. ధాన్యం సేకరించడం చేతగాని నాదెండ్ల మనోహర్ కూడా జగన్‌ను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ బియ్యంలో కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సీజ్ చేయాలన్న షిప్‌ను సీజ్ చేశారా? అని ప్రశ్నించారు. ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందించలేకపోతున్న మంత్రి సత్యకుమార్ కూడా విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాగే పులివెందుల ఎమ్మెల్యే అని సంబోధిస్తున్న వారందరూ ఎక్కడో ఒక్కచోట నుండి ఎమ్మెల్యేలే అనే విషయాన్ని మర్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా..

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే ఢిల్లీతోనైనా పోరాడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని, నిధుల కోసం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి నిధులు అడగడం, అనుమతులు కోరడం ముఖ్యమంత్రిగా తన బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయాల కోసం ఎంత దూరమైనా వెళ్లే ఓపిక, వయస్సు తనకు ఉన్నాయని, సమస్యను వివరించే పరిజ్ఞానం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచంతో పోటీ పడాలి

## చిన్నారులతో కలసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి నాదెండ్ల, జిల్లా కలెక్టర్

అంగలకుదురు (గుంటూరు జిల్లా)
ప్రజాభూమి ప్రతినిధి

ప్రపంచంతో పోటీ పడాలని విద్యార్థులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0) జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందించారు. టెక్నాలజీని ఉన్నతికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మీ చుట్టుప్రక్కల వాతావరణాన్ని గమనించండి... సమాజానికి ఉపయోగపడే అంశాలను స్వీకరించాలన్నారు. గ్రామానికి ఏ విధంగా ఉపయోగపడగలమో ఆలోచించాలని సూచించారు. ఇందుకు సమాజం బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చక్కటి వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చదివిస్తున్న ఉపాధ్యాయునిని అభినందించారు. ఆత్మవిశ్వాసంతో సభలో మాట్లాడిన చిన్నారులను ప్రశంసించారు. ఒక విద్యార్థి సి.ఇ.ఓ





కావాలి అనుకోవడంను అభినందించారు. పేదలకు సహకరించుటకు, విద్యార్థుల చదువుకు సహకరించుటకు సి.ఇ.ఓ కావాలని నిర్ణయించుకోవడం విద్యార్థి ముందు చూపును అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని కోరారు. నెస్లే కంపెనీ 20 బయో టాయిలెట్స్ ఇవ్వడాన్ని అభినందిస్తూ దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తుందన్నారు. సమాజంలో పారిశుధ్యం అవసరం అని, సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు. ఎవరు చదువుకు దూరం కాకూడదని ప్రభుత్వ ఆదాయం అన్నారు. రాష్ట్రంలో రూ.46 వేల కోట్లు విద్య కోసం ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (Artificial intelligence) వచ్చిందని, ఇపుడు అనుకునే ఉద్యోగాలు తరువాత ఉండకపోవచ్చని, ఇతర రకాల ఉద్యోగాలు ఉండవచ్చు అని తెలిపారు. తరువాత చూస్తాం అనుకోకూడదని, భవిష్య త్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలను ఇప్పుడే అంచనా వేయాలని సూచించారు. ఇప్పటి నుండే లక్ష్యం ఉండాలని, ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. భారతీయులు గణితం, సైన్స్ లలో అందెవేసిన చేయి అని అందుకే ప్రపంచంలో ప్రముఖ పెద్ద కంపెనీలకు సి.ఇ. ఓలుగా రాణిస్తున్నారని చెప్పారు. ఎదగాలని ఆలోచన చిన్న తనంలోనే ఉండాలని సూచిం చారు. వినూత్న ఆలోచనలు దిశగా ఆలోచించాలని చెప్పారు. విద్యలో కూడా డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ వస్తుందని మంత్రి చెప్పారు. ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలలో చద వాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యా ర్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలని పేర్కొంటూ ఉపాధ్యాయుడు లేనిదే ప్రపంచం లేదు.. విలువలు లేవు అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. చిన్నారులు డ్రగ్స్ కు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, పోలీస్ ఫోన్ నంబర్ల వంటి కనీస సమాచారం కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంకు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంకు రైతాంగం ధాన్యంను అందించుటకు ముందుకు వచ్చిన రైతాంగానికి అభినందించారు. అంగలకుదురు ప్రాంత అభివృద్ధికి అందరూ సమష్టి కృషి అవసరం అన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1049 పాఠశాలలుతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదిక (Holistic Progress Card) ను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక యాప్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, మార్షల్ ఆర్ట్స్, ఎక్స్పోజర్ విసిట్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలను తెలియజేయాలని అన్నారు. చిన్నారులకు పాఠ్యాంశాలతో పాటు ఇతర పుస్తకాలు చదవాలని కోరారు. బాల్య వివాహాలు వద్దని, ఉన్నత స్థాయికి చేరడమే లక్ష్యమని సూచిం చారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల అభ్యసన ప్రక్రియను తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులను ఆకట్టుకోవడానికి ఉపాధ్యాయులు విభిన్న బోధనా పద్ధతులు వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకత వెలికి తీయడం అవసరం అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుకమాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలు వివరించారు. ప్రధాన ఉపాధ్యాయులుఅనురాధ మాట్లాడుతూ పాఠశాల ప్రగతిని వివరించారు. పి.ఎం శ్రీ పాఠశాలగా ఉందని చెప్పారు. పదవ తరగతి పరీక్షలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. తల్లిదండ్రుల తరపున వసుంధర మాట్లాడుతూ ఉపాధ్యాయులు చిన్నారులను క్రమ శిక్షణతో విద్యను బోధిస్తున్నారని చెప్పారు. షేక్ రీహాన అనే జూనియర్ ఇంటర్ విద్యార్థి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రవేశ పెట్టడం ఆనందదాయకం అన్నారు. జాతీయ స్థాయిలో పోటీలకు శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. పాఠశాలలో నైతిక విలువలపై బోధిస్తున్న ఒక కథను 8వ తరగతి విద్యార్థి ఐశ్వర్య ఆత్మీయ సమావేశానికి హాజరైన అతిథులు, తల్లిదండ్రులకు వివరించారు. 3వ తరగతి చిన్నారి ఆంగ్లంలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి వసతులు సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా డబ్బు వృథా చేయరాదన్నారు. పాఠశాల విద్యార్థులు పాఠశాలలో నేర్పిస్తున్న మార్షల్ ఆర్ట్స్ ను ప్రదర్శించారు. పి.ఎం శ్రీ క్రింద రూ.15.58 లక్షలతో నిర్మించిన కెమిస్ట్రీ లాబ్ ను మంత్రి ప్రారంభించారు. చిన్నారులతో కలసి మధ్యాహ్న భోజనంను మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉప విద్యా శాఖ అధికారి జి.శాంతకుమారి, సర్పంచ్ రామ లక్ష్మి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు నాగ లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి



ప్రజాభూమి, పుట్లూరు

నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం నాగ లింగయ్య మృతదేహాన్ని పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి తరలింపు పంట పెట్టుబడికి వ్యాపారంలోనూ నష్టం రావడంతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు భార్యకు వాయిస్ మెసేజ్ పంపిన రైతు నాగలింగయ్యబాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ఇచ్చారు. రైతు నాగలింగయ్య కుమారులు ఇద్దరు చదువులను తామే భరిస్తామని భరోసా ఇచ్చి, రైతులెవరు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎదురెదురుపడ్డ సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది.


## గిరి పుత్రుల్లోని ప్రతిభను ఉద్భవింపజేసిన వేదిక ఉద్భవ్-2025



తాడేపల్లి , ప్రజాభూమి ప్రతినిధి

గిరిజన బిడ్డల్లో కళా నైపుణ్యాలను ప్రోత్సహించి వారిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్భవ్-2025 వేడుకలు సరైన వేదిక అని గుంటూరు జిల్లా ఇన్ చార్జి మంత్రి కందుల దుర్గే ష్ అన్నారు. శుక్రవారం కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ సాంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవ్.. ఉద్భవ్-2025 ముగింపు వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గిరిజ న సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మా ట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి ప్రతిభ చూపడం అసాధారణ విషయమన్నారు. ఇటువంటి జాతీయ స్థాయి కార్యక్రమానికి ఏపీ వేదిక కావడం గర్వించే విషయమని అన్నారు. ఒక సరికొత్త ఆరంభమే ఈ ఉద్భవ్ అన్న మాటకి అర్థమని పేర్కొన్నారు. సరైన సదుపాయాలు లేని చోటు నుంచి సమగ్ర అభివృద్ధి సాధించడం సామాన్య విషయం కాదని వెల్లడించారు. అడవిలో పుట్టిపెరిగిన వారు సైతం అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడు తూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ సాంస్కృతి, సాహిత్య మరియు కళా ఉత్సవ్ ఉద్భవ్-2025 వేడుకలు ఆంధ్రప్రదేశ్ లో విజయవంతంగా నిర్వహించ డం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదొక అద్భుతమైన కార్యక్రమంగా అభివర్ణించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ దిశానిర్దేశంలో ఇలాంటి గొప్పవేడుక విజయవంతంగా జరుపుకోవడం గర్వించదగ్గ అంశం అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన బిడ్డలకు ఇలాంటి సాంస్కృతిక పోటీలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది బాలబాలికలు తమ అద్భుత ప్రతిభ పాటవాలతో దేశ సంస్కృతిని సాంప్రదాయాలను ఎలుగెత్తి చాటడం, దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన కళలను ఒకే వేదికపై చూడటానికి రెండు కళ్లు సరిపోలేదన్నారు.. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. భిన్న జాతులు, సంస్కృ తులు కలిగిన సువిశాల భారత దేశంలో గిరి పుత్రుల ప్రతిభని ప్రపంచానికి పరిచయం చేసిన ఉద్భవ్ చరిత్రలో నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అభినందనలు తెలిపారు. గొప్ప ప్రదర్శనలకు చిరునామాగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ సాగు తుండటం గొప్ప విషయం అన్నారు. చదువుతోపాటు ఆల్ రౌండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అందించడం సామాన్యమైన విషయం కాదన్నా రు. గిరిజన బిడ్డలకు అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యనందించడమే కాకుండా క్రీడలు, కళల్లోనూ మెరికల్లా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. గిరిజన కళల గురించి, మన ఆచార, వ్యవహారాల గురించి దేశవ్యాప్తంగా మార్మోగేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ ఉద్భవ్-2025 ద్వారా గిరిజన విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు ఎక్కడో కొండకోనల్లో, అడవి తల్లి ఒడిలో నాగరిక సమాజానికి దూరంగా ఉండే అడవి బిడ్డల్లోని భయం, బిడియం పోగొట్టి వారిలో ఆత్మవిశ్వాసాన్ని, కళల్లో సత్తా చాటాలి అనే నమ్మకాన్ని ఈ కార్యక్రమం కలిగించింది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఉద్భవ్ అంటే ఉద్భవించడం అని, గిరి పుత్రుల్లో కొత్త ప్రతిభను ఉద్భవింపజేసిన వేదికని అర్థం అన్నారు. గిరి పుత్రుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రోత్సహిస్తున్నాయి అన్నారు. తద్వారా ఎంతోమంది గిరిజన బిడ్డలు స్టార్లు, సూపర్ స్టార్లుగా ఎదుగుతున్నారన్నారు. మన గిరిజన కళలు ఎంతో ప్రాచీనమైనవని, ఇలాంటి కళలను పట్ల అభిరుచిని, వాటిని సంరక్షించి, భావి తరాలకు అందించాలన్న స్ఫూర్తిని పిల్లల్లో కలిగించే ప్రయత్నం ఈ ఉద్భవ్-2025 ద్వారా జరిగినందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కందల దుర్గేష్ వెల్లడించారు.

> కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ సాంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవ్.. ఉద్భవ్-2025 ముగింపు వేడుకలకు హాజరైన గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్
> ఆంధ్రప్రదేశ్ లో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించడంపై హర్షం
> గిరి పుత్రుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రోత్సహిస్తున్నాయని వెల్లడి
> మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం పలికిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు





## ఆలపాటి సురేష్ ని కలిసిన విశ్వనాథన్



అమరావతి, ప్రజాభూమి ప్రతినిధి

సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన యీ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణ పై పలు అంశాలపై చర్చించారు. డైరక్టర్ విశ్వనాథన్ కు సి.ఆర్.మీడియా కార్యాలయం వద్ద సెక్రటరీ వి. మణిరాం, మేనేజర్ ఎం. భాస్కర నారాయణ స్వాగతం పలికారు. సమావేశం అనంతరం కార్యాలయ సిబ్బంది ని డైరక్టర్ కు సెక్రటరీ మణిరాం పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్. శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి. శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలి రెడ్డి, ఆదిత్య లు పాల్గొన్నారు.

## నైతిక విలువల పెంపుదలకు కృషి చేయాలి

### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి
### - ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలలో అమలు విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు శాతం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సమీక్షించారు. స్మార్ట్ ట్యాబ్ వినియోగం, డిజిటల్ లెర్నింగ్ విధానాల ద్వారా అధునాతన సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకీ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విధ్యార్థులకు అణుగుణంగా వివిధ విద్యా ఫలాలను అందిస్తున్నారన్నారు. విధ్యార్థులు కూడా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి, మంచి విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి రూ. 50 వేలు నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేసి, దీనిపై వచ్చే వడ్డీ డబ్బులతో ప్రతి ఏడాది పదోతరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేయాని హెచ్ఎం, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడీ శ్యాముల్, ఎంఇఓలు వెంకట రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, డిప్యూటీ ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి, పాఠశాల హెచ్ఎం నాగాంజనేయులు, ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్
### ప్రజాదర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల

ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. శుక్రవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో శరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. అందరిలో నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సి ఆర్ రెడ్డి కాలేజీ విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం

## మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి యు.రవిచంద్ర




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు రవిచంద్ర శక్తి టీం సభ్యులు శక్తి యాప్ యొక్క ఉపయోగాలను గురించి, మహిళా చట్టాలు, ఫోక్సో చట్టం మైనర్ లు పై జరిగే అనర్థాలను గురించి వాటి యొక్క నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సదస్సు ను సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా దగ్గర కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల విద్యార్థులకు రక్షణకు ఉపయోగపడే పలు తేలిక విషయాలు వివరించారు.శక్తి యాప్ ఒక మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర స్పందన మొబైల్ అప్లికేషన్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసింది. ముఖ్యంగా మహిళలు,బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడినది.అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ను ఉపయోగించిన ఎడల లేదా డయల్ 112 కు సమాచారం అందించినట్లయితే సమీప శక్తి టీం గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకుంటారని డీఎస్పీ రవిచంద్ర వివరించారు. మహిళా రక్షణపై నమ్మకమైన సాధనం ఈ యాప్ ద్వారా మహిళలు రాత్రి పూట లేదా ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు భద్రతగా ఉంటుందని తెలియజేశారు. అవగాహన శక్తి యాప్ లో మహిళల హక్కులు, చట్టాలు, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ లు మొదలైన సమాచారం లభిస్తుందన్నారు. సైబర్ నేరాలు, హరాస్మెంట్ వంటి వాటి గురించి కూడా అవగాహన పొందవచ్చని తెలియజేశారు.112 -ఎమర్జెన్సీ నెంబర్ 181 - మహిళా హెల్ప్ లైన్ వంటి నెంబర్లను నేరుగా యాప్ నుండి ఫోన్ చేయవచ్చని తెలియపరిచారు.ఫ్రెండ్ ట్రాకింగ్ / సేఫ్టీ షేరింగ్. మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో లైవ్ లొకేషన్ ను పంచుకోవచ్చు వారు మీ ప్రయాణాన్ని గమనించడం ద్వారా రక్షణ పొందవచ్చు అన్నారు.శక్తి యాప్ ను ఉపయోగించ వలసిన సందర్భాలు వేధింపులు కిడ్నాప్ ప్రయత్నం గృహ హింస రహదారిలో ఒంటరిగా ప్రయాణం అనుమానాస్పద వ్యక్తుల ప్రవర్తన శక్తి యాప్ ఒక ఆత్మ విశ్వాసానికి కలిగి ఉంటాడడానికి నిదర్శనం, మహిళలు ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండేందుకు పోలీస్ శాఖ తీసుకున్న అద్భుతమైన చర్య. ప్రతి మహిళా తమ ఫోన్ లో ఈ యాప్ తప్పనిసరిగా ఉంచుకోవాలి అని డీఎస్పీ విద్యార్థులకు తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో కాలేజీ కరెస్పాండెట్జాస్తి మల్లికార్జునుడు ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వర రావు, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, మహిళా ఎస్ఐ నాగమణి, శక్తి టీం సభ్యులు, సి ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు 63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎ ఆర్ అదరపు ఎస్పి ముని రాజా



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, పెరేడ్ గ్రౌండ్ నేడు జరగబోయే 63వ హెూం గార్డ్ ఆవిర్భవ దినోత్సవం వేడుకల రిహార్సల్స్ ఏ ఆర్ అదనపు ఎస్పి జి ముని రాజా పరిశీలించారు.ఈ సందర్భంగా ఏ ఆర్ అదనపు ఎస్పి ముని రాజా మాట్లాడుతూ 63వ హెూం గార్డ్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా, ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పెరేడ్ గ్రౌండ్ లో హెూంగార్డులు రిహార్సల్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఆవిర్భవ దినోత్సవ వేడుకలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అదనపు ఎస్పీ హెూంగార్డుల పెరేడ్ ను, ఇతర కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన సూచనలు ఇచ్చారు.ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెూం గార్డుల మధ్య ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీలు సిబ్బందిలో ఉత్సాహాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించాయి, ముని రాజా హెూంగార్డుల క్రమశిక్షణ, నిబద్ధతను అభినందించారు. నేడు ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్ర శేఖర్ , ఆర్ ఐ సతీష్ ఆర్ ఎస్ ఐ భాస్కర రావు, హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదపాడు జడ్పీ హైస్కూల్లో మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం




ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ప్రభుత్వ ఆదేశాల మేరకు పెదపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి సబ్బితి నరసింహ మూర్తి తెలియజేశారు, ముఖ్యంగా తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థుల యొక్క సామర్థ్యాలు పరిశీలనకు మరియు విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పరిశీలించుటకు మెగాపిటిఎమ్ మంచి సాధనంగా ఉపయోగపడుతుందని ఎంఈఓ నరసింహ మూర్తి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెదపాడు సాగునీటి సంఘ కమిటీ చైర్మన్ కాశి బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల యొక్క చదువు స్థితిని ఎప్పటికప్పుడు మదింపు చేయాలని, ఉపాధ్యాయులు తో మాట్లాడుతూ ఉండాలని తద్వారాగా మీ పిల్లలు యొక్క సామర్థ్య పాటవాలు తెలుస్తాయని తెలియజేశారు టిడిపి నాయకులు గుత్త అనిల్ మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్ కు అందరు తల్లిదండ్రుల సహకారం అవసరమని, ఎక్కువమంది హాజరై విద్యార్థులు యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని తెలియజేశారు, కార్యక్రమం అనంతరం విద్యార్థి యొక్క సామర్థ్యాలపై వివిధ రకాల కార్యక్రమాలు చేయడం జరిగింది ,తల్లిదండ్రులు చాలామంది తమ యొక్క పూర్తిస్థాయి సంతృప్తిని పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బి ఇందిర, ఏఎస్ఐ గజపతిరాజు, బొప్పన బాబ్జి, విద్యా కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంగా జరిగిన మెగా పిటీఎం కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-కుక్కునూరు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పిటీఎం కుక్కునూరు మండలంలో ప్రతి స్కూల్లో పండుగ వాతావరణంగా మెగా పిటిఎం కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని ఎంఈఓ ఎం కృష్ణ ప్రసాద్ తెలిపారు ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఇప్పుడు మూడవ పిటీఎం జరిగిందని ఈ కార్యక్రమంలో అన్ని తరగతుల విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారని ఇదే కార్యక్రమంలో వాటిని తల్లిదండ్రులకు క్లాస్ టీచర్ చూపించి వ్యక్తిగతంగా వారితో మాట్లాడారని ఈసారి కూడా ఈ కార్యక్రమానికి దాతలు పూర్వ విద్యార్థులు ప్రజాప్రతినిధులు భాగస్వాములు అయ్యారని మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణ ప్రసాద్ తెలిపారు అదేవిధంగా స్థానిక ఉన్నత పాఠశాల లో జరిగిన మెగా పిటిఎం కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ మరియు టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు మరియు కూటమి నాయకులు కోటగిరి సత్యనారాయణ గంగరాజు అప్పారావు పులి శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ ప్రాంత పరిధిలో గల

## పాఠశాల నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాల విద్యార్థులు, ముఖ్యంగా బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏలూరు రూరల్ ఎస్ఐ నాగ బాబు శక్తి టీం సభ్యులు నిర్వహించారు.ఏలూరు 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఏలూరు రూరల్ ఎస్ఐ నాగ బాబు ఏలూరు శక్తి టీమ్ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఎస్.ఐ. నాగ బాబు శక్తి టీమ్ సభ్యులు విద్యార్థినీ, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు, బ్యాడ్ టచ్, మధ్య తేడాను స్పష్టంగా వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లి దండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.

పిల్లలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి ఉద్దేశించిన పోక్సో యాక్ట్ యొక్క నిబంధనలు, దాని ఉల్లంఘనకు శిక్షలు, బాధితులకు రక్షణ గురించి వివరించారు.ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం డయల్ 112 నెంబర్ ను మరియు శక్తి టీమ్ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ ను గుర్తుంచుకోవాలని, ఎటువంటి భయం లేకుండా సహాయం కోరాలని సూచించారు.సైబర్ క్రైమ్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహనను కల్పించారు ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైన యెడల వెంటనే 1930 సమాచారం అందించిన ఎడల వారి యొక్క సహాయ సహకారాల అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మరక్షణ, చట్టం పట్ల అవగాహన పెంచడం తమ లక్ష్యమని పోలీసులు తెలిపారు.తల్లి దండ్రులు ఉపాధ్యాయులు కూడా తమ పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించాలని కోరారు.

## పాలకొల్లు డిప్యూటీ ఎంపీడీవోగా పద్మాజీ రావు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా డి పద్మాజీరావు ఎంపీఓ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గ్రేడ్ వన్ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై పాలకొల్లు జిఎస్డబ్ల్యూఎస్ అధికారిగా బదిలీపై పాలకొల్లు మండలానికి వచ్చారు. ఆయన నియామక పత్రాన్ని ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా పద్మాజీ రావును ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో టీ మూర్తి బాబు,సూపరిండెంట్ కె. వి. రామరాజు నాయుడు, గ్రామకార్య దర్శుల సంఘ అధ్యక్షులు పాలా శ్రీనివాస్, కార్యదర్శి శివరామకృష్ణ అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల చదువుల్లో తల్లి, తండ్రి ప్రోత్సాహం అవసరం

### హెచ్ ఎం రాయపూడి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఉదయం 9.00 గంటల నుండి మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పిఎంసి చైర్మన్ కరణం పాపారావు ఆధ్వర్యంలో జరిగింది. పాఠశాలకు ముఖ్య అతిథులుగా దానని సూర్య ప్రకాష్ రావు. మజ్జి శంకరం హాజరయ్యారు. ఈ సందర్భంగా పేరెంట్స్ ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ సమగ్ర మూల్యాంకన పత్రంపై తల్లిదండ్రులతో చర్చ, ఫండమెంటల్ లీటర్సి ప్రోగ్రాం పై తల్లిదండ్రులకు అవగాహన పరచటం, తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, మరియు లైబ్రరీ బుక్స్, స్పోర్ట్స్ మెటీరియల్ ప్రదర్శన, విద్యార్థులచే శతక పద్యాలు, విద్యార్థుల ప్రదర్శించిన ప్రాజెక్ట్ వర్క్స్, తదితర అంశాలపై అభ్యాసన కృత్యాలు సాధించడంలో తల్లిదండ్రుల సహకారం ఎంత అవసరమని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం దాత డా.ఎస్.వి. రంగారావు. బాలి



ఏడుకొండలు సమకూర్చిన శుభదిన్ భోజనాలు పెట్టడమైనది. తల్లిదండ్రులకు పి. యన్ . డి. వి. వరప్రసాద్ సహకారంతో బహుమతులు అందజేయమైనది. ఈ కార్యక్రమంలో సహెూపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీలా కుమారి పాల్గొన్నారు.

## ఉన్నత స్థానంలో నిలిచే లక్ష్యంతో విద్యార్థులంతా సంకల్ప సహితులై ప్రయత్నించాలి

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచే లక్ష్యంతో విద్యార్థులంతా సంకల్ప సహితులై గట్టిపట్టుతో ప్రయత్నించాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు.అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని, నిర్దేశించుకున్న గమ్యాన్ని సునాయాసంగా చేరగలుగుతారని ఆయన హితవు పలికారు.ఏలూరు అగ్రహారంలోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ - టీచర్ మీట్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది.అనంతరం విద్యార్థులు తయారు చేసిన క్రాఫ్ట్స్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు మరింత మెరుగుపర్చేలా కూటమి ప్రభుత్వం అనేక నూతన విద్యావిధానాలను అందుబాటులో తెచ్చిందన్నారు. రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఇళ్ళకు - ప్రభుత్వ పాఠశాలలకు మధ్య వినూత్న వంతెన నిర్మించారని, దానిపేరే మెగా పేరెంట్స్ - టీచర్ మీట్ అని అభివర్ణించారు. దీని ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సమిష్టిగా విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా నిర్మించవచ్చునని అన్నారు. దాంతోపాటూ పిల్లల బలహీనతలను బలాలుగా మార్చే వారధే ఈ సమావేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సంకల్పాలకు ప్రతిరూపాలని ప్రశంసించిన ఆయన విద్యార్థుల నైపుణ్యాల స్థాయిలను గ్రహించి, విద్యాబోధన చేయగలిగిన దిట్టలని కితాబిచ్చారు. ఇదేసమయంలో విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. 1వ తరగతి నుండి చదివిన చదువు, క్రమశిక్షణలే పదో తరగతి ఉత్తీర్ణతకు దోహదపడతాయన్న ఆయన అందుకు విద్యార్థులు పూర్తి సంసిద్ధతతో ఉండాలని హితవు పలికారు. రానున్న టెన్త్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్తులో కిరణాలుగా భాసిల్లే విద్యార్థులు పట్టుకొమ్మలవంటి వారని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చేపట్టిన వందరోజుల క్యాంపెయిన్‌లో భాగంగా ప్రతిఒక్కరితో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, ఎస్ఎమ్‌సి చైర్మన్ సుష్మ, ఎంఈవో - 2 అరుణ్ కుమార్, ఏలూరు అర్బన్ తహశీల్దార్ గాయత్రీ దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీ లత పాల్గొన్నారు.

## మొబైల్ టవర్లను త్వరగా ఏర్పాటు చేయండి

- మంత్రి పెమ్మసానితో ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో మొబైల్ టవర్ల అంశం.
- సిగ్నల్ సమస్యలతో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు.
- బిఎస్ఎన్ఎల్ కొత్త టవర్లు త్వరగా ఏర్పాటు చేయాలి.
- కేంద్ర మంత్రి పెమ్మసానికి ఏలూరు ఎంపీ విజ్ఞప్తి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న బిఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్ల ఏర్పాటు అంశంపై అధికారులకు వెంటనే ఆదేశాలు జారీచేయాల్సిందిగా కేంద్ర కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. శుక్రవారం పార్లమెంటులో కేంద్ర మంత్రిని కలిసిన ఏలూరు ఎంపీ, ఏలూరు పార్లమెంట్ పరిధిలో కొన్ని ప్రాంతాలలో మొబైల్ నెట్వర్క్ కవరేజ్ సరిగా లేని విషయాన్ని, కొత్త మొబైల్ టవర్లు ఏర్పాటు చేయవలసిందిగా గతంలోని కోరగా, కేంద్రం అంగీకరించిన విషయాన్ని కూడా ఎంపీ మంత్రి పెమ్మసానికి గుర్తు చేశారు. సిగ్నల్ నెట్ వర్క్, కనెక్టివిటీ సమస్యల వల్ల ఈ గవర్నెన్స్ సహా బ్యాంకింగ్ సేవలు మరియు ఇతర ప్రభుత్వ, ప్రజా అవసరాలు, గ్రామీణ అభివృద్ధి సేవలు ప్రభావితం అవుతున్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రమంత్రికి వివరించారు. అనేక గ్రామీణ, సెమీ అర్బన్ మండలాల్లో కొత్త బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు కేంద్ర స్థాయిలో ఆమోదం కోసం చాలా కాలంగా పెండింగ్లో ఉన్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి వ్యవహారాలను పర్యవేక్షించడంలో మంత్రి పెమ్మసాని చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, బిఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్ల ఏర్పాటుకు వేగంగా చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో మొబైల్ సిగ్నల్ సమస్యలపై సీరియస్ గా దృష్టి సారించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇటీవల బిఎస్ఎన్ఎల్ అధికారులతో ఏలూరులో సమావేశం ఏర్పాటు చేసి కొత్త టవర్ల ఏర్పాటు అంశాన్ని సమీక్షించిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా శుక్రవారం ఢిల్లీ లో కేంద్రమంత్రిని కలిసి మొబైల్ టవర్ల ఏర్పాటుకు ఒత్తిడి తీసుకువచ్చారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పెమ్మసాని వీలైనంత త్వరలో మొబైల్ టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీ కృషితో తొందరలోనే ఏలూరు పార్లమెంటు పరిధిలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు.

## రాష్ట్రానికి 9. 71 లక్షల పిఎంయువై ఎల్పిజీ కనెక్షన్లు.

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి సమాధానం.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ప్రధానమంత్రి ఉజ్వలఉజ్వల యోజన (పిఎంయువై) పథకం కింద గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 9.71 లక్షల ఎల్పిజీ కనెక్షన్లు ఇవ్వగా, ఇందులో ఏలూరు జిల్లాలో 23,719 పీఎంయువై కనెక్షన్లు ఉచితంగా ఇచ్చినట్లు కేంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వెల్లడించారు. పీఎంయువై పథకం అమలు తీరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఇచ్చిన ఉచిత గ్యాస్ కనెక్షన్ల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సురేష్ గోపి సమాధానం ఇచ్చారు. పేద కుటుంబాలలోని మహిళలకు డిపాజిట్ లేకుండా ఎల్పి జి కనెక్షన్ అందించాలనే లక్ష్యంతో 2016లో ప్రారంభమైన పిఎంయువై పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 2025 నవంబర్ నాటికి మొత్తం 10.33 కోట్ల ఎల్పిజీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. వచ్చే 2025- 26 ఆర్థిక సంవత్సరంలో మరో 25 లక్షల పీఎంయువై గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి సురేష్ గోపి తెలియజేశారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సత్సంబంధాలతో మెలగాలి

## కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి

స్వర్ణాంధ్ర లక్ష్యాలు, విద్యా రంగ సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా మెగా పేటీఎం సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కామనగరువు పంచాయతీలోని పితాని వారి పాలెం మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో ఏర్పాటుచేసిన మెగాపిటీయం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఫలాల జాతర మెగా పిటీఎం కార్యక్రమ స్ఫూర్తికి అనుగు ణంగా విజయ వంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలతో నేర్చుకున్న పాటల పట్ల ఈ మేరకు అవగా హన కలిగి ఉన్నది ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సత్సం బంధాలు తో మెలగాలని సూచించారు. ప్రోగ్రెస్ రిపోర్టు లపై ముఖా ముఖి చర్చలు అత్యంత ఫలప్రదం గా నిర్వహించారన్నారు. జిల్లా వ్యాప్తంగా 1582 పాఠశాలలు 13 జూనియర్ కళాశాలలో మెగా పి టీ ఎం 3.0 నిర్వహించినట్లు తెలిపారు మెగా పీటీఎం స్ఫూర్తికి అనుగు ణంగా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అకడ మిక్‌గా విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులుపై ముఖాముఖి చర్చలు నిర్వహించి భవిష్యత్తు కార్యా చరణ రూపొందించడంపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు పాఠశాలల్లో ఈ ఏడాది కొత్తగా మెగా పిటిఎం ప్రవేశ పెట్టా రని, ఇందులో పిల్లలు పరీక్షలు ఎలా రాశారు వారు సాధించిన పురోగతి, పొందిన ఫలితాలు ఇవన్నీ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా మార్కులు తెలుసుకోవ డమే కాకుండా పిల్లల విద్యాభి వృద్ధి, శారీరక ఆరోగ్యం, సామా జిక నైపుణ్యా లు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామ ర్థ్యాలు, సైన్స్ ప్రయోగ సామర్థ్యాలు వంటివన్నీ నమోదుపై చర్చించార న్నారు. చిన్నారుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచ డంలో తల్లిదండ్రులు ఎలాంటి సహాయ సహకారాలు అం దించాలనే విషయాల పైన కూడా సుదీర్ఘంగా చర్చించార న్నారు. విద్యా ర్థుల ప్రగతి కార్డులు అందజేత విద్యార్థుల విషయ ప్రగతి సమగ్రా భివృద్ధి, పురోగతి విద్యా ర్థుల ప్రగతే లక్ష్యంగా ఆద్యంతం సమావే శాలు నిర్వహించారన్నారు. పిల్లల విద్యా విషయక ప్రగతి, వారి పురోభివృద్ధిపై మెగా పీటీఎం-3.0లో చర్చించా మన్నారు. కొత్తగా ప్రవేశ పెట్టిన హోలిస్టిక్ కార్డుల్లో పొందుప రిచిన పిల్లల విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగా లు, సైన్స్ ప్రయో గాల పరిస్థితి, క్రీడల్లో ప్రతిభ, మేధో సామర్థ్యాలు తదితర అంశా ల్లో సమగ్ర వికాసంపై సమా వేశంలో చర్చించనున్నా రు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంటింగ్, భాష, సైన్స్, గణిత సామ ర్థ్యాలపై చర్చలు నిర్వహించార న్నారు. డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజ నం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశార న్నారు తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సమాజ అనుసంధానాన్ని మరింత బలవరి చేలా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమా ణాలను మెరుగుపరచడం, విద్యా ర్థుల వ్యక్తిగత వికాసం, తల్లిదండ్రుల భాగస్వా మ్యం పెంపు లక్ష్యంగా నిర్వహించారన్నారు. విద్యా ర్థుల వ్యక్తిగత వికాసం, పాఠశాలల అభి వృద్ధి లో ప్రజల భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యా లను సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కార్యక్ర మాన్ని నిర్వహించారన్నారు. పాఠశాలల మౌలి కసదుపాయాలు, బోధన నాణ్యతపై తల్లిదం డ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు ప్రభు త్వానికి తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఉత్తమవేదికగా ఉపయోగ పడిందన్నారు పేర్కొ న్నారు. డీఈవో షేక్ సలీం భాష ప్రసంగిస్తూ మెగా పేరెంట్- టీచర్ మీట్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశా లల విద్యా ప్రమా ణాల పెంపు, తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమవు తుందన్నా రు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, స్కూల్ కమిటీ సభ్యులు, సర్పంచ్ నక్క అరుణ కుమారి విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బండారు



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

కొత్తపేట - కొత్తపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వినతులు సమర్పించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సమస్యల పరిష్కారానికి రావులపాలెం క్యాంపు కార్యాలయంతో పాటు, ప్రతి మండల కేంద్రంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు సైతం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 238 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురక్షితమైన మంచి నీటిని ఇంటింటికి అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెదనాపల్లి అదియాంధ్ర కాలనీలో 75 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ప్రతి గ్రామంలో త్రాగునీటి సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ మూదీ నారాయణస్వామి ఏలేశ్వరం మండల టిడిపి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక సరఫరా పారదర్శకంగా సజావుగా నిర్వహించాలి

## కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉచిత ఇసుక పాలసీకి ఆనుగుణంగా ఇసుక త్రవ్వకాలు, రవాణా మరియు పంపిణీ ప్రక్రియలను పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సజావుగా ఇసుక సరఫరా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థాని కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు దీనిలో ప్రధానంగా ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు నిర్వహించిన లావాదేవీలు,ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ, రవాణా నియం త్రణ, అక్రమ తవ్వకాలపై చర్యలు వంటి అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహిం చారు . మ్యాప్ లో ఆధారంగా ఇసుక నిల్వలా ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు చట్టాల ప్రకారం సక్రమంగా చర్యలు తీసుకోవడమే కమిటీ ప్రధాన ధ్యేయమన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయా లని జిల్లా కలెక్టర్ సూచిం చారు. ప్రస్తుతం స్టాక్ యార్డ్ లలో ఉన్న ఇసుక నిల్వలను సమీక్షించి అనుమతు లతో కొనసాగుతున్న 9 ఇసుక రీచులను ఈనెల 15 వ తేదీ నుండి తిరిగి ఇసుక తవ్వకాలు పున: ప్రారంభిం చాలని ఆయన భూగర్భ గనుల శాఖ అధికారులు ఆదేశించారు. భవన నిర్మాణ రంగాలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా ఇసుకను సజావుగా సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని నిర్మాణ రంగ భవన కార్మికుల ఉపాధిని నిరంత రాయంగా కొనసాగించేలా ఇసుకను సరఫరా చేయాలని సూచిం చారు. గోదావరి నది ప్రాంతాలలో డ్రోన్ సర్వే ఆధారంగా ఇసుక నిల్వలను గుర్తించి పరిశీలన బృందాలు ఎంత స్థాయిలో ఇసుక నిలవలు ఉన్నాయో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, గనులు భూగర్భ శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షకు ఇంజనీర్ బి రాము, భూగర్భ జల శాఖ ఏడి ప్రత్యూష, ఆర్డీవో డి శ్రీనివాసరావు, డిపిఓ శాంత లక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ పర్యవే క్షక ఇంజనీర్ ఏవీఎస్ రాజన్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0కి ముఖ్య అతిథిగా హాజరయిన పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - మామిడికుదురు

మామిడికుదురు మండలం పెదపట్నంలంక గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు వివరించడం జరిగింది. ఎమ్మెల్యే విద్యార్థులని ప్రశంసించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా పి. టి. ఓ. ఒక మంచి కార్యక్రమమని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో నగరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమాళ్ళ లక్ష్మి, సివిల్ సప్లయస్ కార్పొరేషన్ డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్, మాజీ సర్పంచ్ మామిడిశెట్టి శివరామప్రసాద్, విద్యాశాఖ అధికారులు, ఎం. పి. డి. ఓ.జి. భవాని, ఎం. ఈ. ఓ. లు మరియు ఎన్. డి. ఏ. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహకారం అందిస్తా

## -రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్


ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం



విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తనవంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో రాజమండ్రి సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్, కుడుపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యారంగం అభివృద్ధికి అందిస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్తిబాబు శాలువా కప్పి అభినందన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్.ఎం, తెలుగు దేశం పార్టీ నాయకులు జక్కంపూడి అర్జున్, బొమ్మనమైన శ్రీనివాస్,శ్రీదేవి, నాగమణి, సరోజిని, సాయి లక్ష్మి, ప్రసాద్, నాని, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు ప్రణాళికలకు పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ దోహదపడుతుంది

- విద్యార్థుల బంగారు భవితకు కృషి చేస్తున్న ప్రభుత్వం
- మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో కమిషనర్ రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. వీరభద్రపురంలోని టౌన్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థులచే ప్రదర్శింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. పాఠశాల దేవాలయం వంటిదని.. ఇక్కడే చిన్నారుల ఆశలు, ఆశయాలకు పునాది పడుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించామని, వీటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎది గేందుకు కృషి చేయాలని సూచించా రు. ఎవరైతే విద్యార్థి దశలో కష్టపడతారో.. వారు ఎప్పుడు విజయాలు సాధిస్తూ, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని చెప్పారు. చిన్నారులకు మంచి భవిష్యత్ అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను ఆవిష్కరిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తుందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం.. ఇలా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని, లక్ష్యాల సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. అనంతరం అందరూ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.సూరిబాబు., విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్-టీచర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భావి భారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుంది

- కూటమి అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన.
- తమ పిల్లలు ఏమి చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలియడానికే మెగా పేరెంట్ మీటింగ్స్.
- కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ మీట్ 3.0లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని, పాఠశాలలో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన ఎమ్మెల్యే, భవిష్యత్ భారత సమాజం పాఠశాలల నుంచే రూపుదిద్దుకుంటుందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా అయ్యే సమయానికి పాఠశాల ఆవరణలో పశువులు తిరిగే స్థితి నుంచి, ఇప్పుడు అభివృద్ధి దిశగా నడిపించామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నాడు-నేడు పను లు అసంపూర్తిగా వదిలేయడం వల్ల పాఠశా లలు నష్టపోయాయని విమర్శించారు. ప్రస్తు తం ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడాన్ని ఆయన అభినందించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ప్రతిభ ఎక్కువగా ఉందని, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. విద్యార్థుల్లో అవ గాహన పెంపు కోసం మాక్ అసెంబ్లీ నిర్వహిం చగా, కొత్తపేట నియోజకవర్గం నుండి ఒక స్టూడెంట్ ఎమ్మెల్యే ఎంపికైనట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పిల్లల ముందే రాజకీయాలు మాట్లాడే పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు అలాంటివి లేవని చెప్పారు. రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల పేరుతో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. చింతలూరు ఉపాధ్యాయుడు ఉడతా వెంకటేశ్వ రరావును మంత్రి లోకేష్ ప్రశంసించడం ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవా నికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాధునిక అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన

## - రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు పరిధిలో కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.2 కోట్ల 25 లక్షలతో ఆధునాతన అగ్నిమాపక కేంద్రం నిర్మాణం చేపట్టడం జరుగుతోందని రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులతో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, దీనితో పాటు జిల్లా అగ్నిమాపక అధికారి కార్యాలయాన్ని కూడా పై అంతస్తులో ఏర్పాటు చేసే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించామని తెలియజేశారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యలను బలోపేతం చేస్తూ, అవసరమైన అగ్నిమాపక పరికరాలు, యంత్రాలను సమకూర్చుకున్నామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నది పరివాహక ప్రాంతాల్లో అప్రమత్త చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మానవ వనరుల నియామకాలను పూర్తి స్థాయిలో చేపట్టి, అగ్నిమాపక శాఖను ప్రజల రక్షణకు మరింతగా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అత్యాధునిక అగ్నిమాపక కేంద్రం పుష్కరాల నాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. రాజమహేంద్రవరం పరిధిలో 99 శాతం పూరిళ్లు లేకుండా పక్కా భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవడంతో అగ్ని ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రూరల్ పరిధిలో అగ్ని ప్రమాద ఘటనలు జరగకుండా ఈ కేంద్రం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం. మార్టిన్ లూథర్ కింగ్, ఇతర అగ్నిమాపక శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
శనివారం 06 డిసెంబర్ 2025

# ఏ సంబంధం లేకున్నా పిల్లల ఉన్నతి కోసం తపించే వారే ఉపాధ్యాయులు

**-తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు**
**-మెగా పీటీఎం కార్యక్రమంలో ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**
**-బీఎస్ఆర్ స్కూళ్లో చదివే విద్యార్థులు ఉన్నతస్థానానికి వెళ్తున్నారన్న శ్రీరామ్**
**-క్రీడల్లో కూడా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచన**

ప్రజా భూమి, ధర్మవరం




ఏ సంబంధం లేకపోయినా అనునిత్యం తల్లిదండ్రుల కంటే ఎక్కువగా మన ఉన్నతిని కోరుకునేది ఉపాధ్యాయులు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని బీఎస్ఆర్ బాలుర మరియు బాలికల పాఠశాలల్లో జరిగిన మెగా



పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీరామ్ కు రెండు పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అక్కడున్న తల్లిదండ్రులను శ్రీరామ్ పలుకరిస్తూ ముందుకెళ్లారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను శ్రీరామ్ పరిశీలించి.. మంచి ప్రతిభ చూపిన వారిని అభినందించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ బీఎస్ఆర్ పాఠశాల అంటే.. జిల్లాలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఇక్కడ చదువుకున్న వారంతా వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఇక్కడ చదువుకునే అవకాశం రావడం అదృష్టమని అభిప్రాయపడ్డారు. మన ఇంట్లో తల్లిదండ్రులైనా మన పట్ల ఏదో ఒక సందర్భంలో నిర్లక్ష్యంగా ఉంటారేమో కానీ మన గురించి అను నిత్యం ఆలోచించేది ఉపాధ్యాయులేనన్నారు. వారి పిల్లలతో సమానంగా నా విద్యార్థి కూడా రాణించాలని వారు కోరుకుంటారన్నారు. ఎవరో ఒకరు చేసిన తప్పుకు అందర్నీ వేలెత్తి నిందించే పరిస్థితి ఉంటుందని.. అలాంటి తప్పులు పక్క వారిపై కూడా ప్రభావం చూపుతాయన్నారు. తెలిసీ తెలియని వయసులో చేసే తప్పులు మన జీవితానికి శాపంగా మారుతాయన్నారు. తల్లిదండ్రులు కలలు కన్న విధంగా వాటిని సాకారం చేసేలా ముందుకెళ్లాలన్నారు. మహిళా సాధికారత



అంటే అన్ని రంగాల్లో మహిళలు రాణించగలగడం అని శ్రీరామ్ అన్నారు. విద్యార్థినిలు ఎందులోనూ తక్కువ కాదని.. క్రీడల్లో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. రేపు అవే క్రీడలు మంచి ఉద్యోగాలు కూడా తెస్తాయన్నారు. పిల్లల చదువుల గురించే కాకుండా వారి నడవడిక గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని.. తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాల్లో తప్పకుండా పాల్గొనాలని శ్రీరామ్ సూచించారు...

# వేమన సర్కిల్ లో మరమ్మత్తు పనులు

**-పరిశీలించిన వైకాపా నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆత్మజ్ఞానం పొంది మానవ జీవితాలకు సన్మార్గాన్ని చూపిన విశ్వ కవి, ఆదికవి యోగి వేమన జయంతి వేడుకలను త్వరలో హిందూపురంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైకాపా నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ సమీపంలో ఉన్న ఆటోనగర్ క్రాస్ లో ఉన్న వేమన సర్కిల్ వద్ద మరమ్మత్తు పనులను వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి సొంత నిధులతో చేపడుతున్నట్లు తెలిపారు. విగ్రహానికి చుట్టూ కాంపౌండ్, గ్రానైట్, విగ్రహానికి పై భాగాన పెద్ద గొడుగు తదితర మరమ్మత్తులను చేయించడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఈ మేరకు సంబంధిత పనులను రకాల నాయకులు పరిశీలించారు. మరమ్మత్తు పనులను సడ్లపల్లి రామచంద్రా రెడ్డి, శబరీష్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి, కొటిపి శ్రీనివాస రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడమే పిటిఎం లక్ష్యం

**– పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

ప్రజాభూమి ప్రతినిధి,
గుంతకల్లు (గుత్తి):



ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలను నెలకొల్పడమే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉద్దేశమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. విద్యార్థుల భవితవ్యం చక్కగా ఉండాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తరచూ ఈ పిటిఎం సమావేశాలను నిర్వహించేలా రూపకల్పన చేసిందన్నారు. ఈ మేరకు గుంతకల్లు నియోజకవర్గం గుత్తి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, మోడల్ స్కూళ్లల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చిన్నారుల ప్రవర్తన, విద్యా స్థాయి సామర్థ్యాలను తెలుసుకునేందుకు ప్రతి తల్లిదండ్రులు ఈ పేరెంట్స్ మీటింగ్ కు తప్పనిసరిగా హాజరు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆయన తనయుడు గుత్తి, పామిడి మండలాల టిడిపి ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**-ఘనంగా నారాయణస్వామి జన్మదిన వేడుకలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనడ వంతు కృషి చేస్తానని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు నారాయణస్వామి పేర్కొన్నారు. శుక్రవారం డిపో ఆవరణలో నారాయణస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో గౌరవాధ్యక్షులు శివశంకర్, కార్యాలయ అధికారులు షౌకత్ అలీ, సత్యనారాయణ రావు తదితరులు హాజరై నారాయణ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నారాయణస్వామి ఆర్టీసీ కార్మికులు, అధికారుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్మికులు తమ సమస్యలను దృష్టికి తీసుకువస్తే వాటిని అధికారంతో చర్చించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబయ్య, ప్రసాద్, జిలానీ, మల్లికార్జున, వెంకటేష్, శ్రీనివాసులు, వెంకటలక్ష్మి, పోతిరెడ్డి, చలపతి, దాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యా మెరుగుగా ఉంది

- ఉపాధ్యాయులు సమన్వయంతో తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి.
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిస్తేనే పాఠశాల అవుతుంది.
- ప్రతి పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణతను తప్పక సాధించాలి.
- బాల్య వివాహాలపై ఉపాధ్యాయులు విద్యార్థినిలకు పూర్తి అవగాహన కల్పించాలి.
- తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రేమతో పాటు చదువులు కూడా ప్రోత్సహించాలి.




ప్రజా భూమి, ధర్మవరం

ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యను అందిస్తోందని, ఉపాధ్యాయులు సమన్వయంతో తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ తెలిపారు. ధర్మవరంలోని కొత్తపేటలో గల పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేసీతో పాటు స్థానిక ఆర్డీవో మహేష్, మండల విద్యాశాఖ అధికారి -1 రాజేశ్వరి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల ఎదుగుదలకు ఒక వేదిక తయారైంది అని తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉపాధ్యాయులు సమన్వయంతో సమానమైన విద్యను బోధించాలి అని తెలిపారు. అప్పుడే పునాది గట్టి పడుతుందని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన చదువు



విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు. సమన్వయంతో ఉపాధ్యాయులు విద్యను అందిస్తే పాఠశాల మంచి ప్రగతి బాటలో వస్తూ మంచి గుర్తింపు పొందే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థినిలు అందరూ కూడా ఉపాధ్యాయులు తమ కుటుంబములోని పిల్లలుగా భావించి, మంచి విద్యను అందించాలని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో తల్లిదండ్రులు తమ పిల్లల యొక్క ప్రగతిని తెలుసుకొనే అవకాశం ఉందని, తద్వారా విద్యార్థినీలు మంచి అభివృద్ధి బాటలో నడుస్తారని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి వారికి నూరు రోజుల చదువు ప్రణాళిక నూరు శాతం ఉత్తీర్ణత తెస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపట్ల సహకారం అందించాలన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉంది అని వారు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు మొక్కుబడిగా కాకుండా విద్యను విద్యార్థులకు సేవతో బాధ్యతతో విధులను నిర్వర్తించాలని తెలిపారు. మరి పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత హెడ్మాస్టర్ దేనిని తెలిపారు. పాఠశాలలో జరిగే ప్రతిసారి ఆత్మీయ సమావేశంలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని తెలిపారు. పునాదిలోనే చదువు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మీద ఎన్నో రకాలుగా వివిధ పథకాలను అందించడం జరిగిందని, వాటిని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది అని వారు గుర్తు చేశారు. పాఠశాలల్లో విద్య విషయంలో సమన్వయ లోపం ఉంటే విద్య అభివృద్ధి కాదు అని తెలిపారు. ఉపాధ్యాయునికి నేటి సమాజములో ఉన్న విలువ మరెవ్వరికీ లేదు అని వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థినీల విషయంలో బాల్య వివాహముకు తావు ఇవ్వరాదని తెలిపారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి తరగతిలోని తరగతి ఉపాధ్యాయులు తప్పనిసరిగా అన్ని విషయాలలో (సబ్జెక్ట్ లలో) విద్యార్థులు ఎలా ప్రగతి సాధిస్తున్నారు అన్న విషయాలను ఎప్పటికప్పుడు ఆయా సబ్జెక్టు టీచర్లతో, హెడ్మాస్టర్ లతో తప్పక సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. అప్పుడే వెనుకబడిన విషయాలకు విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం బాల్య వివాహం చేసుకోరాదన్న విషయంపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వివాహం కాకుండా చదువు విషయం మీదే శ్రద్ధ కనిపరిస్తే మంచి ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరి దేవి, పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ సాహిన, ఇన్చార్జి ఎంఆర్ఓ ఈశ్వరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలు మారుతున్నాయి

- జగన్ రెడ్డి చదువుకునే పుస్తకాలపై కూడాతన ఫోటోలు వేసుకున్నారు
- మెగా పీటీఎం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- సిండికేట్ నగర్ జడ్పీ స్కూల్‌కు లక్షల రూపాయలవిరాళం
- పిల్లలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే సునీత








ప్రజాభూమి, ధర్మవరం

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే రీతిలో మారుతున్నాయని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో సిండికేట్ నగర్ లో ఉన్న జడ్పీ పాఠశాలలో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనను తిలకించారు. పేపరు, కార్డు బోర్డు ఉపయోగించి తయారు చేసిన వివిధ వస్తువులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. చాగంటి కోటేశ్వరరావు సందేశం ప్రకారం విలువలతో కూడిన విద్య అను పుస్తకాన్ని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నిన్నటి వరకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు ప్రైవేట్ పాఠశాలలోనే చూసే వారమని.. ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటివి నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. ఒక్క రోజు పని పోతుందన్న ఉద్దేశ్యంతో ఇలాంటి సమావేశాలకు హాజరు కాకపోతే.. ఎంతో కోల్పోతారన్నారు. ఇక్కడికి వచ్చి ప్రతి ఒక్కరూ మీ పిల్లలు ఎలా చదువుకుంటున్నారన్నది తెలుసుకోవాలన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని ప్రతి విషయంలోనూ మంత్రి నారా లోకేష్ ఆలోచిస్తున్నారన్నారు. పాఠశాల యూనిఫాం విషయంలో కూడా ఎమ్మెల్యేలు, ఎంపీల అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. కుట్టు కూలీ కూడా తల్లిదండ్రులకే ఇచ్చారన్నారు. గతంలో విద్యార్థులు ఉదయం లేచి చదువుకునేందుకు పుస్తకం తెరిస్తే జగన్ రెడ్డి ఫోటో ఉండేదని.. కానీ ఇప్పుడు వాటిని తొలగించి సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోలు, ఒక చక్కని చెట్టు ఫోటో బుక్కులపై ముద్రించారన్నారు. పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. పిల్లలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులకు, మీరు చదివిన పాఠశాలకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా పిల్లలు చిన్న చిన్న విషయాలకు తల్లిదండ్రులపైన మనస్తాపానికి గురై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అది మంచిది కాదన్నారు. ఏదైనా బాధ ఉన్నప్పుడు మీ ఉపాధ్యాయులతోనో లేదా మీ స్నేహితులతో పంచుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తోందని.. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని.. ప్రస్తుత పథకాలన్నీ స్త్రీల పేరుతోనే ప్రభుత్వం మంజూరు చేస్తోందని తెలిపారు. పాఠశాల చైర్మన్ కాంపౌండ్ వాల్, అదనపు గదులు, మరుగుదొడ్లు కావాలని కోరగా.. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. పాఠశాల అభివృద్ధికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. స్థానిక టీడీపీ నాయకులు కూడా 3లక్షల వరకు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు పంపిణీ చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు భోజనం ఎలా పెడుతున్నారు.. మెను అమలవుతోందా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ సరదాగా గడిపారు...

# ధర్మవరంలో రూ.60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో భారీ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి : సిపిఐ

ప్రజాభూమి, ధర్మవరం






ధర్మవరం పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు సిపిఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ....ధర్మవరం పట్టణంలోని బెంగళూరు వెళ్లే రోడ్డు నందు గల 650-2 సర్వే నంబర్ లో గల స్థలం రూ. 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్ల కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతా నొక్కేశారు. వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు. 1996లో ప్లంబర్ అంతా ఒక యూనియన్ గా ఏర్పాటు చేసుకొని పట్టాల కోసం ప్రభుత్వాన్ని విన్నవించుకోగా వారికి మంజూరు చేసింది. అయితే సదరు భూమి మాది అంటూ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో అప్పటినుంచి అది పెండింగ్లో పడుతూ వచ్చింది. గత వైసిపి ప్రభుత్వంలో భూమి యజమానులు ప్లంబర్స్ యూనియన్ రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని తీర్పునిచ్చింది. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ ని కూడా తొక్కి పెట్టేసి యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారు. పట్టాలు ఇచ్చినందుకు అప్పటి ఎమ్మార్వో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కూడా 21,24,66 నెంబర్ గల పట్టాలు బినామీ పేర్లతో కేటాయించి వాటి అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును సదరు తాసిల్దార్, అప్పటి కమిషనర్ కు నజరానాగా ఇచ్చినట్లు సమాచారం. 60 కోట్ల విలువైన 2 ఎకరాల భూమి కేవలం యూనియన్ లోనీ ముగ్గురు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. ఆ ముగ్గురిలో డి రాజు, డి సురేంద్రలు అన్నదమ్ములు కావడం విశేషం.మరో వ్యక్తి ఎన్.లతీఫ్‌లు ఉన్నారు. రూ. 60 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమిని యూనియన్ ముసుగులో తల్లి, తండ్రి, సోదరి, తోడల్లుడు, కూతురు, మరదలు, మేనల్లుడు, సోదరుడు, అత్త, స్నేహితుల పేర్లు పెట్టి నిండాదోచేసారాన్నారు. వీరిపై చట్టబద్ధంగా విచారించి అసలైన హర్హులకు విలువైన పట్టాలు అందేలాచర్యలు తీసుకొనీ సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలని తెలియజేశారు. ఎమ్మార్వో ఆఫీస్ లో గల ఆర్ఐ కి సిపిఐ నాయకులు వినికిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం నాయకులు, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అధిక పరీక్ష ఫీజు వసూలు చేయడం తగదు

**-విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి -పిడిఎస్ యూ నాయకుల డిమాండ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే ఎక్కువ వసూలు చేయడం తగదని పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి ఆందోళన వ్యక్తం చేశారు. అలా వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పదవ తరగతి పరీక్ష ఫీజు కోసం రూ.125 నిర్వహిస్తే పలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు రూ. 1000 దాకా వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. అధిక పరీక్ష ఫీజు వసూలు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నిస్తే యజమాన్యాలు పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. పలు విద్యాసంస్థల యాజమాన్యాలు బహిరంగంగానే విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ఫీజుల రూపంలోనే లక్షల రూపాయలు దండుకుంటూ పుస్తకాల మెటీరియల్స్ పేరుతో వేల రూపాయలు దోపిడితో పాటు పరీక్ష ఫీజు పేరుతో కూడా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా అధికారులతో ఒక కమిటీ నియమించి ప్రతి విద్యా సంస్థకు అధికారులు వెళ్లి ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థులతో విచారణ చేయాలని కోరారు. విచారణలో ఎక్కువ ఫీజు వసూలు చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. డీఈవో స్పందించి ఒక సర్క్యులర్ జారీ చేసి డిప్యూటీ డిఈఓ, ఎంఈఓలను విద్యాసంస్థలలో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు దిలీప్ కుమార్, కర్రెగౌడ, సురేష్, కిరణ్, మోమిన్, నరేష్, మాలిక్, రఘుధీర, ఇంతియాజ్, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



# జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ విజయవంతం

## -పిల్లల చదువు బాధ్యత తల్లిదండ్రులదే ప్రధానోపాధ్యాయులు జమాల్ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల పరిధిలోని రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్-టిచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పిల్లలను ప్రతిరోజూ బడికి పంపడం, వారి చదువుపై శ్రద్ధ చూపడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత" అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయించి, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల విజయం కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 6వ తేదీ నుండి సెలవు రోజులలో కూడా ఈ ప్రణాళిక కొనసాగుతుందని అన్నారు ఫిజిక్స్ ఉపాధ్యాయులు రాజారెడ్డి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అత్యవసరమని, 1999 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థి సాంబశివారెడ్డి రూ.80,000 తో ఒక భవనం అంతకు కటాంజనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విశాల భవనం, ఆటస్థలం, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని సూచించారు అంగన్వాడి సూపర్వైజర్ ఎం. సుగుణ మాట్లాడుతూ, చిన్నారులకు జన్మించిన రోజు నుండి అంగన్వాడీల ద్వారా పోషకాహారం అందిస్తున్నామని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ వెంకట్ మాట్లాడుతూ, ఆర్థిక మోసాలు పెరుగుతున్న సమయంలో బ్యాంక్ లావాదేవీలలో జాగ్రత్త అవసరమని హెచ్చరించారు ఓ విద్యార్థినీ తల్లి శాన్ బీ మాట్లాడుతూ, విద్యార్థులు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, గురువులకు గౌరవం ఇచ్చినప్పుడే చదువులో పురోగతి సాధిస్తారని సూచించారు. మరొక విద్యార్థి తండ్రి బాబు మాట్లాడుతూ, పూర్వకాలంలా డిక్టేషన్ విధానాన్ని పునరుద్ధరించి, తెలుగు అక్షరాల పట్ల పిల్లల్లో ఆసక్తి పెంచాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మార్కులు ముఖ్యం కాదు విలువలు ముఖ్యం

- విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న మంత్రి లోకేష్
- మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామం జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన విద్యా ర్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథు లుగా టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రామి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నా యి. ఈ సందర్భంగా అయినా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు . విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో తల్లిదండ్రులు చదువుకున్న పాఠశాలల్లో పిల్లలు చదువుకోవడం చాలా గొప్ప విశేషం అన్నారు. సరస్వతి మన దగ్గర ఉంటే ధనలక్ష్మి కూడా తోడుగా వస్తుందన్నారు. శనివారం నో బ్యాగ్ డేను టీచర్లు తప్పక అమలు చేయాలని ఆయన తెలిపారు. పిల్లలు శనివారం ఉల్లాసంగా గడపాలని, విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని ఆయన తెలిపారు. చదువు అనేది ఒక వర్గానికి, ఒక మతానికి చెందినది కాదని కష్టపడి ఎవరు చదివితే వారే గొప్పవారు అవుతారన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి గొప్ప నాయకులు ఇతర దేశాలలో కూడా మంచి చదువులు చదివి వారి తెలివితేటలతో ఎంతో గొప్ప వారయ్యారు అన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వెళ్ళగానే సెల్ఫోన్లు పట్టుకోవడం మానేసి బాగా చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఆడ ,మగా అని తేడా లేకుండా ఇద్దరినీ ఒకేలాగా చూస్తూ ఇద్దరిని ఒకే విధంగా చదివించాలన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తల్లిదండ్రులకు, విద్యార్థిని, విద్యార్థులకు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికిమంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకు ముందుగా ప్రధానోపాధ్యాయురాలు మేరీ వారికి పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు.

# నీతికి నిజాయితీకి ప్రతీకగా ఒంటిమిట్ట ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి

## -ఒంటిమిట్టలోనే ఎస్సైగా కొనసాగేల అధికారులు చర్యలు చేపట్టాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



పోలీస్‌స్టేషన్‌లో గత రెండు నెలలుగా పిఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి విధి నిర్వహణలో చూపిస్తున్న నిష్పక్షపాత ధోరణి, నిజాయితీ, ప్రజామైత్రి ధోరణి స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంటోంది ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ లో కొనసాగేలా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు ఏ విధమైన రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా ఉన్నది ఉన్నట్లుగా వ్యవహరిస్తూ పేద, బలహీన వర్గాల సమస్యలకు వెంటనే స్పందిస్తూ న్యాయం చేస్తుండటం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. ప్రజలతో నేరుగా మమేకమయ్యే శైలి, ప్రజా సమస్యలపై తక్షణ స్పందన, చట్టం ముందు అందరూ సమానమనే అభిప్రాయాన్ని ఆచరణలో చూపించడంతో ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి పనితీరు ప్రత్యేకంగా నిలుస్తోందని ఇలాంటి ఎస్సై ఇక్కడే కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అధికారుల మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తూ, అటు ప్రజలకుఇటు అధికార యంత్రాంగానికి సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ ఆయన విధి నిర్వహణలో నిబద్ధతను ప్రతిరోజు నిరూపిస్తున్నట్లు పేర్కొన్నారు ఒంటిమిట్టలో శాంతి భద్రతల పరిరక్షణ, వివాదాల సమర్థ పరిష్కారం, గ్రామస్థాయి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న





ఆయనకు ఉన్నతాధికారులు సహా స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. నిజాయితీ, ధైర్యం, ప్రజాసేవ పట్ల అంకితభావం కలిగిన ఇలాంటి అధికారి ఒంటిమిట్టకు ఎంతో అవసరమని స్థానికులు ఏకగళంగా అభిప్రాయపడ్డారు పిఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి యథావిధిగా ఇక్కడే కొనసాగాలని, ఆయన సేవలు ఒంటిమిట్ట అభివృద్ధికి, ప్రజల భద్రతకు పెద్ద మద్దతుగా నిలుస్తాయని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రద్ధగా చదివితే దేనినైనా సాధించవచ్చు

## చెడు వ్యసనాలకు బానిసలై విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు -మాజీ జెడ్పీటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం కు (మెగా పీటీఎం 3.0) పులివెందుల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిఆర్‌డి ఏ పిడి భాగ్యలక్ష్మి , ఎంపీడీవో శ్రీనివాసల రెడ్డి, మాజీజెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎం ఈ ఓ 1 ఖాదర్ భాషా, ఎంఈఓ 2 శారద హాజరైనారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుఏ సతీష్ ప్రభు కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి విలువలు కలిగిన విద్యనభ్యసించి సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వగలిగే స్థాయికి ఎదగాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళిక ప్రకారం శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని తెలిపారు. చదువుకు కులం లేదు మతం లేదు కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు వస్తాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జనలేని కృషి చేస్తున్నారన్నారు. కష్టపడి పిల్లలు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం డి ఆర్ డి ఏ పిడి పాఠశాల ఆవరణలోని సెంట్రల్ కిచెన్ నిర్మాణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పందుల బెడదతో బేంబేలెత్తి పోతున్న పట్టణ ప్రజలు

**పట్టణ శివారు ప్రాంతాలలో శనగ పంటలను నాశనం చేస్తున్న పందులు**

**పందుల స్వైరవిహారంతో అటు రైతులకు, ఇటు ప్రజలకు ఇక్కట్లు**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులలో పందులు స్వైరవిహారంతో అటు రైతులకు, ఇటు ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. పట్టణంలోని నగిరిగుట్ట, వాసవి కాలనీ, చిన్నన్న రూములు, ఎర్రగుడి పల్లె తదితర ప్రాంతాలలో పందుల సంచారంతో దుర్వాసనతో పాటు, దోమ లు విపరీతంగా పెరిగిపోవడంతో వ్యాధులు వ్యాపి స్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, హాస్టల్స్ వద్ద పందుల సంచారం అధికం కావడంతో విద్యార్థులకు రోగాల వ్యాప్తి తప్పడం లేదు. అలాగే పందులు రైతుల పాలిట శాపాలుగా తయారయ్యాయి. మున్సిపాలి టీ పరిధిలోని రింగ్ రోడ్డు సమీపంలో రైతులు వేసిన శనగ పంటను నాశనం చేస్తున్నాయి. మొల క ఎత్తిన శనగ పంటనే నాశనం చేస్తున్నడంతో పంట చేతికి వచ్చే సమయానికి రైతులకు శనగలు మిగిలే దాఖలాలు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. అప్పులు చేసి పంటలు వేస్తే ఆ పంటలు పందులకు ఆహారంగా మిగిలిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పంటలను కాపాడుకునేందుకు పందులకు కాపలా ఉంటున్నారు. మున్సిపల్ కమిషనర్ రాముడు ప్రజలు,రైతుల ఫిర్యాదుల మేరకు పందుల యజమానులకు పందులను పట్టణానికి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉంచాలని ఒక వారం గడువు ఇచ్చారు. గడువు ఇచ్చినప్పటికీ పందుల యజమానులు కమిషనర్ ఆదేశాలు బేకాతరు చేశారని అర్థమవుతుంది.పందుల వల్ల అటు ప్రజలకు,ఇటు రైతులకు ఇంత నష్టం జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడా ? అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారు లు స్పందించి పందులను పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంచాలని లేనిపక్షంలో రైతులకు, ప్రజలకు తుపాకులు ఇప్పించాలని కోరుతున్నారు.



# పిల్లలు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలి - ఎంపీడీవో కృష్ణమూర్తి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని ఆర్ తుమ్మల పల్లి గ్రామంలోని శ్రీ శారద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శివశంకర్, ఎస్ఎంసి చైర్మన్ చంద్రకళ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా తల్లిదండ్రులు టీచర్ల (పిటిఎం 3.0) సమావేశానికి ముఖ్యులుగా ఎంపీడీవో కృష్ణమూర్తి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు సెల్ఫోన్లకు దూరంగా ఉంటే చదువు దగ్గరవుతుందన్నారు. పిల్లలను చూసుకో వాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఎక్కువ ఉందన్నారు. చదువుకు కులం మతం లేదన్నారు. పిల్లల చదువుపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి చారించారన్నారు. చదువు మనకు సంస్కారాన్ని నేర్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హరి, ఓబుల్ రెడ్డి, మహిళా పోలీస్ నీలిమ, శైలేంద్ర కుమార్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



# నిదర మత్తు వీడి పయనించు

## కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

ప్రజాభూమి, కడప సిటీ :

గురువారం రాత్రి కడప జాతీ య రహదారిపై జాతీయ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివా రణకు కొనసాగుతోన్న ఫేస్ వా ష్ అండ్ గో రహదారులపై ప్ర మాదాలు జరగకుండా ఈ కార్యక్రమం చేపట్టారు.రోడ్డు ప్ర మాదాలు జరగకుండా ముం దస్తు చర్యలలో భాగంగా పోలీ సు అధికారులు తమ సిబ్బం దితో అర్ధరాత్రి దాటాక లారీలు ,బస్సులు,వ్యాన్లు,కార్లు, తదిత ర వాహనాలను ఆపి డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి తిరిగి మరలప్రయాణం చేయించారు. లారీలు,కార్లు,వ్యాన్లు,బస్సులు ,తదితర వాహనాలు నడిపేస మయంలో తమ కుటుంబ స భ్యుల గురించి ఆలోచించి ప్ర మాదాలు జరగకుండా చూసు కోవాలని డ్రైవర్లకు పోలీసు అ ధికారులు సూచించారు.

# అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలి

## -రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు

ప్రజాభూమి, రాజంపేట



అన్నమయ్య జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు కలిగిన రాజంపేటను ప్రకటించాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో నేడు పాత బస్టాండ్ సర్కిల్ లో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, జేఏసీ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ను ప్రకటించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన జేఏసీ సభ్యులకు, ముస్లిం సోదరులకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాశినాయన మండలం నరసాపురం లో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీట్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల బాగోగులపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏ విధంగా శ్రద్ధ చూపుతోందో అనేదానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు.విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండడంతో ఎప్పటికప్పుడు నూతన వరవడితో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు.. విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లికి వందనం, విద్యా కానుక, నాణ్యమైన భోజనం, మొదలైన సంక్షేమ అభివృద్ధి పథకాలను విద్యార్థుల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కావున ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకొని గ్రామం, మండలం, జిల్లాకే కాకుండారాష్ట్రానికే మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.విద్యార్థులు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే విదంగా కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో లో టీడీపీ నాయకులు క్రిష్ణారెడ్డి, పోలిరెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్ సమావేశంలో

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసార రెడ్డి సోదరుడు శేషారెడ్డి

ప్రజాభూమి ,వేముల



మండలంలోని కస్తూర్బా గర్ల్స్ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ పి టీఎం మీటింగ్ ముఖ్యఅతిథిగా పేర్ల శేషారెడ్డి



ఆయన మాట్లాడు తూ గత ఐదేళ్ల పాల నలో విద్యా వ్యవస్థ కుదుట పడిందని, కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా తయారవుతున్నాయని అన్నారు. పేరెంట్స్ ,ఉపాద్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో వధూవరులతో తులసి రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం చెన్నారెడ్డి కాలనీకి చెందిన త్యాగరాజు దంపతుల కుమారుడు నితీష్ రాజు వివాహము మోనీ థెరీసా తో పులివెందుల పట్టణం లోని సిఎస్ఐ టౌన్ చర్చిలో ,రిసెప్షన్ శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి , ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ,చిన్నకోట్ల నాగరాజు , నామా వినయ్ నూతన వధూవరుల ను ఆశీర్వదించారు . ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం పవిత్రమైనదని ,దీనికి పెళ్లి చట్టబద్ధత , సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
శనివారం 06 డిసెంబర్ 2025

# ఘనంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

## పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం

## తండ్రి ఆశయాలను కొనసాగిస్తాం



**ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు:** మండలం పరిధిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమా వేశం ఘనంగా నిర్వహి ంచారు. ఇందులో భాగంగా విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సూచనల మేరకు బాలుల ఉన్నత పాఠశాల,సీవీకే ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే ఉద్దేశంతో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకోవాలని.విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా ప్రవీణ్యం కనపర్చాలన్నారు.పాఠశాల అభివృద్ధి లో మా తండ్రి చెన్ను బాలకృష్ణ రెడ్డి ఎంతగానో తోడ్పాటు అందించారన్నారు.ఆయన అడుగుజాడలలోనే ముందుకు పోతామన్నారు.తదుపరి ఎంపీడీవో భవాని జన్మదిన వేడుకలను కూటమి శ్రేణులతో కలిసి జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు మధు నాయుడు,క్లస్టర్ 3ఇంచార్జి నల్లవడ్ల వెంకటరమణారెడ్డి,ఎంపీడీఓ భవానీ,ఎం.ఈ.ఓ శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శ మధు రెడ్డి,రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ,పాఠశాల చైర్మన్ చింతగుంట సుప్రజ,ఏడవ వార్డు నెంబర్ ఆసిఫా,జనసేన వీర మహిళ కస్తూరమ్మ,కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**ప్రజాభూమిప్రతినిధి – సైదాపురం:** మండలం పరిధిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు తల్లిదండ్రులు విద్యార్థుల చదువులు, ఆటలు, మధ్యాహ్నం భోజనం పథకం వంటి అంశముల గురించి మాట్లాడడం జరిగింది. తదుపరి తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు భోజనము చేసారు.

# వాకాడు గురుకులంలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు:** తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్,వాకాడు మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి,ఎంఈఓ-1, ఎంఈఓ-2లు పాల్గొన్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో మాట్లాడు తూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ అనుబంధం కావాలని, పిల్లల చదువు-క్రమశిక్షణపై ఇంట్లోనూ శ్రద్ధ వహించాలని కోరారు. ఈ గురుకులంలో 450 మంది విద్యార్థులు చదువుతున్నారని వారిని ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా చూసుకుంటున్నారని తెలిపారు.టీడీపీ నాయకుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ"చదువే జీవిత సత్యం, చదువే గౌరవ-ధనికత్వం ఇస్తుంది, గురువును దైవంతో సమానంగా గౌరవించాలి"అని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మార్వో ఎంపీడీవో అధికారులంతా విద్యార్థులకు స్వయంగా భోజనాలు పంపిణీ చేశారు.విద్యార్థులతో కలిసి అధికారులు అంతా భోజనం చేసి భోజనాలు బాగున్నాయని,ఇలాంటి భోజనాలు పిల్లలకి పెట్టడం సంతోషం అని,ప్రిన్సిపాల్ ను అభినందించడం జరిగింది.

# వారం రోజులుగా నీటి మునిగిన వరి నాట్లు

## నీటిని తీయకుండా అడ్డుకుంటున్న పక్క పొలం రైతు



**ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు :** చిట్టమూరు మండలం లోని మల్లం పంచాయతీ పరిధిలో గల కొక్కు పాలెం గ్రామానికి చెందిన మల్లాపు రాధమ్మ దళిత మహిళ గత వారం రోజుల క్రితం తమ సొంత పొలంలో వరి నాట్లు వేసుకోవడం జరిగింది అయితే అధిమొదలుకొని భారీగా కురిసిన వర్షాలకు నాటిన వరినట్లు నీటి మునిగిపోయింది ఈ నీటిని బయటికి తీసేందుకు ప్రయత్నం చేయగా పక్క పొలం రైతు కావాలనే దురుద్దేశ పూర్వకంగా తమ పొలం మీద నీళ్లు తియ్యనివ్వనని అడ్డుకొని దౌర్జన్యనికి ప్రయత్నించారని వారం రోజులుగా నీటి మునిగిన వరినట్లు నీరు బయటకు తీయకపోతే వేసిన నాట్లు పాచి పోతాదని అధికారులే నాకు న్యాయం చేయాలని రాధమ్మ అధికారులను వేడుకుంటున్నారు.

# ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలంలో ప్రారంభమైన క్రీడా సాంస్కృతిక పోటీలు

## ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని





**ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కార్పోరేషన్:** విశ్వవిద్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన యూనివర్సిటీ డీన్ చెరుకూరి శ్రీనివాస్ రావ్, అధ్యాపక బృందం. జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేసి క్రీడాకారుల నుండి గౌరవవందనం స్వీకరించిన ఎమ్మెల్యే. రాష్ట్రంలోని 19 అగ్రికల్చర్ కళాశాల నుండి వచ్చిన 642 మంది క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే. టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ఆలోచనల నుండి పుట్టిందే ఈ ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలం. రాష్ట్రంలోని అగ్రికల్చర్ కళాశాలలో ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహించడం మంచి పరిణామం. విద్యార్థులలోని మానసిక ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి. క్రీడారంగంలో రాణించిన విద్యార్థులకు క్రీడా కోటా లో కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తుంది. కూటమి ప్రభుత్వం రాష్ట్రరైతాంగానికి ఎప్పుడూ చేదోడు వాదోడుగా ఉంటుంది. వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతుంది. గత ప్రభుత్వపాలనలో అన్నీ వ్యవసాయ కళాశాలలను నిర్వీర్యం చేసింది. విశ్వ వ్యాప్తంగా సాఫ్ట్వేర్ రంగం ఎంత ముఖ్యమో ఆధునిక సాంకేతిక తో కూడిన వ్యవసాయం అంతే ముఖ్యం, అని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు సుమారు 230 దేశాలలో ఉండడం మనకు గర్వ కారణం. ఈ విశ్వ విద్యాలయంలో ఉత్పత్తి చేసే ఆహార ధాన్యాలు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోనే కాక ఇతర ప్రాంతాలలో 90 శాతం వరకు రైతులు వినియోగిస్తున్నారు. కూటమి ప్రభుత్వరాకతో రాష్ట్రంలోని అన్నీ రంగాలు అభివృద్ధి పదం పై పరుగెడుతున్నాయి అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.

# విద్యలో సమూల మార్పులకు శ్రీకారం

## క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్



**ప్రజాభూమి ప్రతినిధి – చిన్నగొట్టిగల్లు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా విధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని చిన్నగొట్టిగల్లు క్లస్టర్ ఇంచార్జి కొట్టే.శివకుమార్ అన్నారు. చిన్నగొట్టిగల్లులో శుక్రవారం తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే.శివకుమార్ మాట్లాడుతూ..విద్యా విధానంలో దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా ముందుకు వెళుతుందన్నారు. అన్ని విధానాల్లో మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. అవి అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలు, ఇతర సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని ఉపాధ్యాయులకు కూడా పని భారం తగ్గించి కేవలం బోధనకే వారిని పరిమితం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి సమావేశాల వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఏర్పడి ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు దోహద పడుతుందన్నారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానీ సూచనల మేరకు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఎం ఈ ఓ ముని సుబ్రహ్మణ్యం



**ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడుకండ్రిగ:** తిరుపతి జిల్లా బియన్ కండ్రిగ మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ, హాజరు శాతం మెరుగుదలకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య కేవలం పాఠశాలకే పరిమితం కాదని, ఇంటి వాతావరణం కూడా విద్యార్థి వికాసంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎం ఈ ఓ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాల వైపు దృఢంగా ప్రయాణించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు సమావేశంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్ :** మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ఎస్ఆర్ఎన్ కాలనీలో భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగులు దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ 1 భువనేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు అనేక రంగాలలో రాణిస్తున్నారని వారిని ప్రోత్సహించి చదివిస్తే సాధారణ పిల్లల వలె ఎదుగుతారని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి అందరూ సహకరిస్తామని ప్రభుత్వం అన్ని విధాల వారిని ఆదుకుంటుందని మండలంలో గల ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు స్కూలుకి వెళ్లడానికి అలవెన్సెస్ ట్రాన్స్పోర్ట్ ఎస్కార్ట్ అలవెన్స్ నేలకు 300 రూపాయల చొప్పున సంవత్సరానికి మూడు వేల రూపాయలు పేరెంట్స్ అకౌంట్ కి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లలను క్రమం తప్పకుండా భవిత కేంద్రానికి పంపించాలని తల్లిదండ్రులకు ఎంఈఓ భువనేశ్వరి వివరించారు. డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో గెలిచిన పిల్లలకు సర్టిఫికెట్స్ మెడల్స్ ఇవ్వడం జరిగింది అని ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందించమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుర్రప్ప, ఐఇఆర్పిలు జనార్ధన్, మజ్ను ఐ ఈ, డి ఎస్ ఎస్ వరలక్ష్మి తల్లిదండ్రులు పిల్లలు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతన తరగతి గదులు ప్రారంభోత్సవం

## కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికిన కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, దాత దశరథ రెడ్డి,

## నూతన తరగతి గదులు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని





**ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి:** నూతన తరగతి గదులను ప్రిన్సిపాల్ రాజశేఖర్, దాత దశరథ రెడ్డి, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే. దాతల సాయంతో సుమారు 14 లక్షల 75 వేల రూపాయలతో నూతన తరగతి గదులను నిర్మించడం చాలా శుభపరిణామం: ఎమ్మెల్యే. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పాలకులు విద్యారంగాన్ని సర్వనాశనం చేశారు. కూటమి ప్రభుత్వ రాకతో విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తూ..విద్యార్థులకు కావలసిన అన్నీ వసతులు కల్పిస్తుంది. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కళాశాలలో సదుపాయాలు కల్పించాలని దృఢ సంకల్పంతో పని చేస్తుంది. కళాశాలల అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలకు సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కళాశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగుల పిల్లల ప్రతిభకు మెరిసిన మెడల్స్



**ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ :** తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల పరిధిలోని స్థానిక భవిత కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల మొదట విద్యాశాఖాధికారి రవీంద్రనాథ్, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, భవిత పాఠశాల ఉపాధ్యాయులు అయ్యప్ప రెడ్డి, నయోమి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇటీవల శ్రీకాళహస్తి లో జరిగిన జిల్లా స్థాయి వికలాంగుల క్రీడల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఘన సత్కారం లభించింది. షాట్పుట్ విభాగంలో మొదటి స్థానం సాధించిన జస్వంత్, 100 మీటర్ల పరుగు విభాగంలో రెండో స్థానం పొందిన ప్రణతి, లాంగ్జంప్లో మూడో స్థానం సాధించిన జగన్లకు విద్యాశాఖాధికారుల చేతుల మీదుగా పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శనివారం 06 డిసెంబర్ 2025

# “బడి పిలుపు వికసిత్ ఆంధ్రకి మలుపు” నినాదంతోఆత్మీయ సమ్మేళనం..!

## -తల్లిదండ్రులుఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం..









ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ఎంతో ప్రతిష్టాత్మకంగా”బడి పిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు నినాదంతో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ‘‘మెగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం 3.0” కార్యక్రమం, చంద్రగిరి మండలంలోని స్థానిక శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అనేక రకాల గ్రంధాలయ పుస్తక ప్రదర్శనలు మరియు విజ్ఞాన శాస్త్ర నమూనాలను అదేవిధంగా వృత్తి విద్య విద్యార్థులు తయారు చేసినటువంటి నమూనాలను, వస్తువులను విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగినది. బాలికలు ఆత్మరక్షణ విద్యలో భాగమైన ‘‘కరాటే విన్యాసాలు” అందర్నీ ఆకట్టుకున్నాయి. పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రదర్శనలు ద్వారా” మేగా పిటీఎం 3.0’’ కార్యక్రమం సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల పాత్ర ఎంతగానో అవసరమని, పాఠశాల ఉన్నతికి సమాజంను భాగస్వామ్యం చేస్తూ ఇప్పటి ప్రభుత్వ కార్యకలాపాలు ఎన్నో జరుగుతున్నాయని తెలియజేశారు. విద్యార్థుల యొక్క ప్రగతిని ఎప్పటికప్పుడు వారి తల్లిదండ్రులకు తెలియజేస్తూ విద్యార్థుల యొక్క ఎదుగుదలకు తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశం కు హాజరైనటువంటి తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష పథక సంచాలకులు గౌరీ శంకర్ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పనలో తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలను ఈ పాఠశాలలో చదివిస్తున్నందుకు గర్వపడుతున్నామని, అలాగే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు ఎస్. లలిత కుమారి మరియు కే.భాస్కర్ బాబు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు హాజరవడం జరిగింది.

# జోరు వానలో పేద ప్రజలకు ఆహారం పంపిణి

- టీడీపీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలిల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆహారం పంపిణి
- కోటలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన షేక్.జలిల్ అహ్మద్
- శ్యామసుందరపురం, నార్త్ గిరిజన కాలనీ, కాలువ గట్టు కాలనీ, అరుంధతి వాడలో పర్యటించిన జలిల్ అహ్మద్
- ఇళ్లల్లోనీరు చేరడంతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన జలిల్ అహ్మద్
- 500 వందల కుటుంబాలకు 2 వేల బిర్యానీ ప్యాకెట్లు పంపిణి
- చేయూతనందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండే పాటి గంగా ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం.సునీల్ కుమార్
- దిత్వా తుఫాను బాధితులకు అండగా జలిల్ అహ్మద్
- కోట ప్రజలకు అన్ని వేళల అండగా ఉంటాం - జలిల్ అహ్మద్
- దిత్వా తుఫాన్ లో..డైరెక్ట్ గా రంగంలోకి జలిల్ అహ్మద్







ప్రజాభూమి ప్రతినిధి - కోట

దిత్వా తుఫాన్ లో ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని నేరుగా రంగంలోకి దిగేశారు. టీడీపీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలిల్ అహ్మద్. గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోటలోని శ్యామసుందరిపురం, కోట నార్త్ గిరిజన కాలనీ, మరియు కాలువ గట్టు గిరిజన కాలనీ, అరుంధతి వాడ ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో టీడీపీ నాయుకులుతో కలిసి జలిల్ అహ్మద్ అయా ప్రాంతాల్ని పర్యవేక్షించారు. ఇళ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు జలిల్ అహ్మద్ ఆర్థిక సాయం అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి.గంగా ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో సుమారు 500 కుటుంబాలకు 2 వేల బిర్యానీ ప్యాకట్లను కోటలోని శ్యామసుందరిపురం, కోట నార్త్ గిరిజన కాలనీ, మరియు కాలువ గట్టు గిరిజన కాలనీ, అరుంధతి వాడల్లో జోరు వర్షంలో ఇంటి ఇంటికి అందజేశారు. కోట మండలంలో కేశవరం గూడలి, చెందోడు, వెంకన్నపాలెం, తదితర గ్రామాల్లో నిరాశ్రయులైన పేద వారికి తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్ అండగా నిలిచి ఆయా గ్రామాలకు చెందిన టీడీపీ నాయుకులు ద్వారా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలిల్ అహ్మద్ మాట్లాడుతూ.. దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇటీవల కోట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ దిత్వా తుఫాన్ లో ప్రజలకు అండగా ఉండి వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి. గంగా ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో సుమారు 500 కుటుంబాలకు 2 వేల బిర్యానీ ప్యాకట్లను కోట, వెంకన్నపాళెం, గూడలి ప్రాంతాల్లో పంపిణి చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా అందుబాటులో ఉంటారని జలిల్ అహ్మద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ కొకర్ల మధు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు షంషుద్దీన్, దారా.సురేష్, మీజూరు మల్లికార్జున రావు, అక్బర్ బాషా, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మీజూరు మధుబాబు పాల్గొన్నారు...

# పార్టీ సభ్యులకు రాజకీయ సైద్యంతిక శిక్షణా తరగతులు -సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

బూర్జువా పార్టీలకు అధికారమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. బైరాగి పట్టెడ గంధమనేని.శివయ్య, కృష్ణారెడ్డి, భవన్ నందు సిహెచ్ శివకుమార్ అధ్యక్షతన శుక్రవారం వీధి వ్యాపారుల సంఘం పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ దోపిడీకి గురైన వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు రద్దు చేశారని మండిపడ్డారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కలిసి వచ్చే ప్రజాస్వామ్య వాదులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ వెళుతుందన్నారు. అసలు స్వాతంత్ర్య ఉద్యమంలోనే పాల్గొనని వారు స్వాతంత్ర్యం సాధించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, ఎస్వి యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కె.వి.రమణ మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఉద్యోగ కార్మిక కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు అవసరమన్నారు. కార్మికుల పని గంటలు తగ్గింపు కోసం అనేక పోరాటాలు చేయడానికి కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ఉపయోగపడిందన్నారు. ప్రతి పార్టీ సభ్యులు సైద్ధాంతికంగా.. రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన చైతన్యం కలిగి ఉండాలని అలాంటి చైతన్యం కావాలంటే మార్క్సిజంను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం రేణిగుంట ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆదేశించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కొత్త రకంగా గ్రీవెన్స్ కి సంబంధించి ఒక ఫామ్ రూపొందించడం జరిగిందని ఈ ఫామ్ సంబంధింత అధికారులకు వంపి 15 రోజుల్లో దానిని పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫేక్ మెసేజ్లను యాప్లను డౌన్లోడ్ చేయవద్దని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అధికారులు, టిడిపి సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు...

# గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0

## -ముఖ్య అతిథిగా హాజరైన జనసేన నాయకులు జయప్రకాష్







ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి టౌన్ నందు ఉన్నా గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల నందు పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 నిర్వహించారు. జయప్రకాష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం దూరదృష్టితో పాఠశాలల అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతోందని ఇందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖామంత్రి లోకేష్ తో పాటూ ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని కొనియాడారు. మీటింగ్ తర్వాత పేరెంట్స్, టీచర్స్, కూటమి నాయకులతో కలిసి భోజనం చేసి విద్యార్థులకు ప్రతి రోజు నాణ్యమైన భోజనం అందుతోందా లేదా అని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయప్రకాష్, తెలుగు దేశం నాయకులు ప్రతాప్, బాబు రెడ్డి, ప్రిన్సిపాల్, పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

## -సర్పంచ్ మోహనప్రియ





ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం.డి పుత్తూరు గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించబడినది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ మోహనప్రియ పాల్గొన్నారు. కార్యక్రమంలోముందుగా సరస్వతీ పూజ నిర్వహించి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు అలంకరించారు. అనంతరం పిల్లల ప్రోగ్రస్కారులు పరిశీలించి తగుసూచనలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పిల్లలు పాఠశాలకు నిలువకుండా రావాలి. ఉపాధ్యాయుల బోధనలను శ్రద్ధతో ఆలకించి క్రమశిక్షణతో విద్యను అభ్యశించాలని తెలిపారు. మన పిల్లలకు ఉపాధ్యాయులతో పాటు మనం కూడ క్రమశిక్షణ చదువుపట్ల ఆసక్తి కలిగించాలని ఇంటి దగ్గర చదివించాలని తల్లిదండ్రులను కోరారు. పాఠశాల అభివృద్ధికి మనందరం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాల్గొన్నారు...

# చెవిరెడ్డి పై చెరగని అభిమానం



ప్రజాభూమి ప్రతినిధి - చిన్నగొట్టిగల్లు

మద్యం అక్రమ కేసులో 171 రోజులుగా నిర్భంధంలో వున్న చెవిరెడ్డి పై అభిమానం చెక్కు చెదరడం లేదు. విజయవాడ ఏసీబీ కోర్టుకు తీసుకువచ్చినపుడల్లా వందలాది మంది నేతలు ఆయనను కళ్లారా చూడటానికి బస్సులు, రైళ్లు, కార్లులో పరుగెడుతున్నారు. తమ అభిమాన నాయకుని పట్ల చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను ఎండ గడుతూ తమ నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశిస్తున్నారు. అందులో భాగంగానే డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటలకే విజయవాడ ఏసీబీ కోర్టు వద్దకు పార్టీ నేతలు, కార్యకర్తలు, చెవిరెడ్డి అభిమానులు చేరుకుని కోర్టు వద్దకు వచ్చిన చెవిరెడ్డిని కలుసుకున్నారు. ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలకు అండగా నిలబడ్డారు...

# మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ 3.0 కు హాజరైన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి - రేణిగుంట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతో దూర దృష్టితో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం లక్ష్యంగా కష్టపడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అందులో భాగంగానే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో సదుపాయాలను పరిశీలించే విధంగా పేరెంట్స్ ను మోటివేట్ చేస్తున్నారని దీని ద్వారా పాఠశాల అభివృద్ధికి సలహాలు సూచనలు తీసుకుని విద్యార్థులకు మెరుగైన విద్య అందించగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ దారి ఆక్రమించి వేధిస్తున్నారు..!

## - తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు రవి..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తన పొలంలోకి వెళ్లనీయకుండా ప్రభుత్వ దారిని ఆక్రమించుకోవడంతో పాటు తనను తీవ్రంగా వేధిస్తున్నారంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ శివరామసుబ్బయ్యకు రవి ఫిర్యాదు చేశాడు. బాధితుడి వివరాల మేరకు... మండల పరిధిలోని కందులవారిపల్లి పంచాయతీ మామిడిమానుగడ్డ గ్రామానికి చెందిన రవి కి పూర్వికుల నుంచి సంక్రమించిన భీమవరం లెక్కదాఖల సర్వే నంబరు 253లో సుమారు 56 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. అదే విధంగా 251/3ఎఫ్‌లో 21 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. గత కొంత కాలంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపాడు. అయితే ఇటీవల తన పొలంలో ఇంటి నిర్మాణానికి పునాదులను వేశాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన మారుపూరి చెంగ్రామ నాయుడు, కుమార్ చౌదరిలు సర్వే నంబరు 254, 256లోని ప్రభుత్వ దారిని ఆక్రమించుకున్నాడు. 256లోని కొంత స్థలాన్ని ఆక్రమించుకుని ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు బాధితుడు ఆరోపించారు. అయితే ఈ క్రమంలో సర్వే నంబరు 254 మీదుగా తాను వెళ్తున్న దారిని అక్రమించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారి బంధుల ద్వారా అధికారాన్ని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ దారిలో వాహనాలను వెళ్లనీయకుండా, భూమిని సైతం సాగు చేయనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వ రికార్డులోనూ అది పూర్తిగా ప్రభుత్వ భూమే అని, అయితే కేవలం రాజకీయ అండ తమకు ఉందంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, తన ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామాగ్రిని సైతం పంపించకుండా వేధింపులకు గురి చేస్తున్నాడంటూ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును పరిశీలించిన తహసీల్దార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తానని తెలిపాడు.

# మెగా పేరెంట్స్ , టీచర్స్ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ 3.0 కార్యక్రమం భాగంగా, మేనకూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు అనేది పిల్లలకు ఇచ్చే అత్యంత విలువైన ఆస్తి, ఎన్ని కష్టాలు వచ్చినా విద్య ఉంటే జీవితంలో మంచి ఉన్నత స్థాయికి ఎదగగలరు అని అన్నారు. తల్లిదండ్రులు ప్రతి వారం ఒకసారి పిల్లల చదువు, ప్రగతి, క్లాసుల్లో వారి పాల్గొనడం వంటి విషయాలపై టీచర్లతో మాట్లాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. 10వ తరగతి విద్యార్థుల కోసం పరీక్షల సందర్భంగా ఉపయోగించే పెన్నులు, పెన్సిల్‌లు, ఎరేజర్‌లు వంటి స్టడీ మెటీరియల్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసి చైర్మన్ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు : ఎంఈఓ మార్కండేయ నాయుడు

## రామచంద్రంపురంలో వేడుకగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే విద్యతో ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని రామచంద్రపురం మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో అనుపల్లి, నెత్త కుప్పం, ఎన్ ఆర్ కమ్మపల్లి, కుప్పం బాదురు, పరమాల, మిట్టూరు , సొరకాయల పాల్యం, కే కే వి పురం, కమ్మపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలు చేసి అందరికీ విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ఎంపీడీవో పులిరామ్ సింగ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే పేద విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా యూనిఫార్మ్, పుస్తకాలు ప్రభుత్వం అందిస్తున్నదని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత కుమారి సునీత, సృజనకుమారి, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ నాయుడు పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ హబీబూన్, దాతలు హనుమంత నాయుడు దామోదర్ నాయుడు, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, నాయుడు ,ఎస్.ఎల్.టి.ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్, ఐ వెంకటరామయ్య. బ్రహ్మం,దిలీప్ కుమార్, శాంతి,విశ్వనాథం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కావాలి గున్నయ్య కు ఘన నివాళులర్పించిన టిడిపి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు





తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని నెల్లిపూడి పంచాయతీ,వెంకటరెడ్డి పాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు కావలి గున్నయ్య నిన్న మృతి చెందాడని సమాచారం తెలుసుకున్న మండల టిడిపి అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఈరోజు ఉదయం గున్నయ్య మృతదేహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు.టిడిపి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.మృతుడు గున్నయ్య కుమారుడు అంకయ్యకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు ఎంబేటి పోలయ్య,కుంబాల రమణయ్య,ఇంగిలాల పోలయ్య, సుబ్రహ్మణ్యం,తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తా -ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ చినబాబు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలోని కుప్పం బాదూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తానని సూక్ష్మచిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చినబాబు అన్నారు. శుక్రవారం కుప్పం బాదూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ క్రమంలోనే ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు, రోజువారి వ్యాధిగ్రస్తుల నమోదు పై వైద్యాధికారులు తేజశ్వరి, పూర్ణ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి, అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటుకు తమ దృష్టికి తీసుకొస్తే తాను శక్తి వంచన లేకుండా అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే వైద్య బృందం చిన బాబునుదుస్సాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో

### బాలిక ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం 3.0 కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - నగరి



నియోజకవర్గం బాలిక ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం 3.0 కార్యక్రమం పండుగ వాతావరణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెస్ట్ బెంగాల్ డిఐజి అనంత నాద్, చిన్న, మధ్యతరగ పరిశ్రమల డైరెక్టర్ చిన్న బాబు నగరి ఎంపీడీవో, పుత్తూరు డివైఈవో హాజరయ్యారు. ఈ సందర్భంగా వెస్ట్ బెంగాల్ డిఐజి మాట్లాడుతూ పిల్లలు తమ లక్ష్యాన్ని ముందే నిర్ధారించుకోవాలని సూచించారు. పుత్తూరు డివైఈవో మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని తెలియజేశారు. 6 నుండి 10వ తరగతి చదివే విద్యార్థినుల స్వీయ రక్షణ కొరకు కరాటే క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు పరీక్షలను పేపర్లలో కాకుండా అసెస్మెంట్ పుస్తకాలలో రాసే విధంగా మార్పు తెచ్చినట్లు తెలియజేశారు.

## ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చొరవతో గురుకుల పాఠశాల కు నిధులు విడుదల

ప్రజాభూమి ప్రతినిధి - నగరి






పుత్తూరు మండలంలోని గోపాలకృష్ణాపురం గురుకుల పాఠశాల లో వసతుల గురించి అసెంబ్లీ లో ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తీసుకెళ్ళారు.ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసింది.దీంతో గురుకుల పాఠశాలలో నిర్మాణ పనులు జోరుగా జరుగుతున్నాయి.గత అసెంబ్లీ సమావేశాల్లో పుత్తూరు మండలం గోపాలకృష్ణాపురం డాక్టర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల లో వసతుల కల్పన గురించి అసెంబ్లీలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రభుత్వం దృష్టికి తెచ్చి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి స్పందించి నిధులు విడుదలకు సంభందించి ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం పాఠశాలలో 36 లక్షలరూపాయలతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రహరీ గోడ నిర్మాణం, టాయిలెట్ ల నిర్మాణం, వాటర్ సప్లై పనులు, ఎలక్ట్రికల్ పనులు, విండో మెషెస్ తదితర పనులు జరుగుతున్నాయి.

## దర్శన క్యూలైన్లలో భక్తులకు అందించే అన్నప్రసాదాలు వృధా కాకుండా చర్యలు

### తిరుమలకు వచ్చే వాహనాలలో భక్తి పాటలు వినిపించేలా ఏర్పాట్లు

### డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో టీటీడీ ఈవో

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల




తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ డయల్ యువర్ ఈవో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మంది భక్తులు తమ సలహాలు, సూచనలు అందించారు. 23 మంది భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తిరుమల శ్రీవారిని దర్శనం కోసం భక్తులు వెళ్లే క్యూ లైన్ లో ఇచ్చే ప్రసాదాలను వృధా కాకుండా చర్యలు చేపడతామని ఆయన సందర్భంగా తెలిపారు.అంతేకాకుండా తిరుమలకు వచ్చే అన్ని వాహనాలలో శ్రీవారి భక్తి పాటలు మాత్రమే వచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. డయల్ యువర్ ఈవో లో అవకాశం రాని భక్తులు ఈ-మెయిల్, వాట్సాప్, కాల్ సెంటర్, సోషియల్ మీడియా ద్వారా కూడా తమ సలహాలు, సూచనలు అందిస్తే వాటిపై కూడా చర్యలు చేపడతామని ఈవో తెలియజేశారు.

# మొబైల్ స్క్రీనింగ్ సాధనాల వివరాలను తెలియజేయండి

- ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్, మొబైల్ స్క్రీనింగ్ సాధనాలు
- భారత ప్రభుత్వాన్ని కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- సానుకూలంగా స్పందించిన కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

ప్రజాభూమి బ్యూరో - చిత్తూరు:



ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్, మొబైల్ స్క్రీనింగ్ సాధనాల వివరాలను తెలియజేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత ప్రభుత్వాన్ని కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలియజేశారు. న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ప్రజా సంక్షేమం కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్, మొబైల్ స్క్రీనింగ్ సాధనాల వివరాలను లిఖిత పూర్వకంగా కోరగా,..కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మంత్రి తక్షణం స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు. భారతదేశం అంతటా ప్రజారోగ్య సేవలలో పరివర్తనాత్మక మార్పును నడపడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగిస్తోందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఏ ఐ ఐ ఎం ఎస్ ఢిల్లీ, పి జి ఐ ఎం ఈ ఆర్ చండీగఢ్, ఏఐ ఐ ఎం ఎస్ రిషికేష్‌లను 'ఆరోగ్యంలో ఏఐ ఆధారిత పరిష్కారాల అభివృద్ధి , వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కృత్రిమ మేధస్సు కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా నియమించిందని ఆ శాఖ తెలియపరిచినట్లు వెల్లడించారు. ఇది కృత్రిమ మేధస్సును ఉపయోగించి, రెటీనల్ ఫండస్ చిత్రాలను విశ్లేషించడం ద్వారా డిఆర్ గుర్తింపును ఆటోమేట్ చేస్తుంది, స్టాండర్డైజ్డ్, యాక్సెసిబుల్, సమర్థవంతమైన ట్రైజ్‌ను అందిస్తుంది. ఇది స్టాండర్డ్ గ్రేడ్‌లలో డిఆర్ ని వర్గీకరిస్తుందనీ, అత్యవసర కేసులను స్పెషలిస్ట్ రిఫరల్‌కు ప్రాధాన్యతనించడం ద్వారా ఆప్టిమైజ్డ్ రిసోర్స్ కేటాయింపును అనుమతిస్తుందనీ కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ పరిష్కారం 11 రాష్ట్రాల్లో 38 సౌకర్యాలలో అమలు చేయబడిందనీ, 14,000 కంటే ఎక్కువ రెటీనల్ చిత్రాల స్క్రీనింగ్ సమయంలో ఏఐ సహాయాన్ని అందించింది, 7100 మంది రోగులకు ప్రయోజనం చేకూర్చినట్లు పేర్కొన్నారు. 'క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్' (సి డి ఎస్ ఎస్) ఏఐ పరిష్కారం రోగి ఫిర్యాదుల ఎంట్రీని క్రమబద్ధీకరించడం, ఏఐ-ఆధారిత డిఫరెన్షియల్ డయాగ్నోసిస్ రిఫరల్‌లను అందించడం ద్వారా సంప్రదింపుల నాణ్యతను మెరుగుపరచడానికి జాతీయ టెలిమెడిసిన్ ప్లాట్‌ఫారమ్, ఈసంజీవినిలో విలీనం చేయబడిందన్నారు. ఏప్రిల్ 2023లో సి డిఎస్ఎస్ ఇంటిగ్రేషన్ నుండి నవంబర్ 2025 వరకు,282 మిలియన్ ఈసంజీవిని సంప్రదింపులు స్టాండర్డైజ్డ్ డేటా క్యాప్చర్ నుండి ప్రయోజనం పొందాయనీ, ఆరోగ్యం, సంక్షేమ కేంద్రాలలో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వకంగా అందించిన వివరాలను మీడియాకు వివరించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# గూడూరు జిల్లా సాధనకు మీడియా అండ

## గూడూరు జిల్లా సాధనకు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



తిరుపతి జిల్లాలో గూడూరు ఉపవిభాగాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలన్న డిమాండ్‌తో జరుగుతున్న గూడూరు జిల్లా సాధన ఉద్యమానికి గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటించింది. గూడూరు పట్టణంలో జరిగిన సమావేశంలో స్థానిక పత్రికా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రజల ఆకాంక్షలకు సంఘీభావం తెలియజేశారు. ఈ సమావేశంలో మాట్లాడిన అసోసియేషన్ నాయకులు గూడూరు మరియు పరిసర మండలాలు అభివృద్ధి పరంగా వెనుకబడిన నేపథ్యంలో పరిపాలన సౌలభ్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాల కల్పన కోసం గూడూరును ప్రత్యేక జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో శాంతియుతంగా కొనసాగుతున్న జిల్లా సాధన కార్యక్రమాలకు తమ వంతు సహకారంగా విస్తృత ప్రచారం కల్పిస్తామని ప్రజల స్వరాన్ని ప్రభుత్వ దృష్టికి బలంగా చేర్చే బాధ్యతను మీడియా సమర్థంగా నిర్వర్తిస్తుందని వారు హామీ ఇచ్చారు. గూడూరు జిల్లా సాధన సమితి పిలుపు మేరకు రాబోయే రోజుల్లో చేపట్టనున్న బైక్ ర్యాలీలు, దీక్షలు, అవగాహన సభలకు గూడూరు పట్టణంతో పాటు గ్రామాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపాలని సమావేశం వేదికగా నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను నిష్పాక్షికంగా ప్రతిబింబిస్తూ..ఏ రాజకీయ ప్రయోజనాలకీ లోబడకుండా నిజాలను వెలుగులోకి తేవడం మీడియా ధర్మమని, ఆ బాధ్యతను గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సమిష్టిగా నిర్వర్తిస్తుందని వారు స్పష్టం చేశారు...



# మెరుగైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 మీటింగ్‌లలో ఎమ్మెల్యే ఆదిమూలం
- నెట్ బాల్ లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సత్కారం
- సత్యవేడు నారాయణవనం, పిచ్చాటూరు పాఠశాలల్లో ఎమ్మెల్యే హాజరు

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమంలో భాగంగా నారాయణవనం తమిళ మెయిన్ హైస్కూల్, పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్, సత్యవేడులోని జ్యోతి రావ్ పూలే గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్కగా చదువుకుని ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని, తద్వారా మీ కుటుంబాలు అభివృద్ధి చెందడంతో పాటు అసమానతలు లేని సమ సమాజం ఏర్పడుతుందన్నారు. అలాగే ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి అభ్యున్నతికి తోడ్పడాలని ఎమ్మెల్యే కోరారు. జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సత్కారం. పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ లో చదివే ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్ బాల్ లో ఛాంపియన్ గా నిలిచి, జాతీయ స్థాయికి ఎంపికైన సంగతి తెలిసిందే. శుక్రవారం పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే కు విచ్చేసిన ఎమ్మెల్యే జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభివందించడంతో పాటు వారికి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలిచి పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ కు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నారాయణవనం, పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ లలో ఎమ్మెల్యే సైన్స్ ల్యాబ్ లను ప్రారంభించారు. సత్యవేడు జ్యోతి రావ్ పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమెంటో అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి - ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోండి.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు- ఎస్సై భక్తవత్సలం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం





ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి.... ప్రమాదాలలో ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై భక్తవత్సలం కోరారు. శుక్రవారం రామచంద్రపురం ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ తనికెళ్లలో పట్టుబడితే భారీ జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాల రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని విజ్ఞప్తి చేశారు. చైన్స్ స్నాచింగ్, దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే ఆర్ సి పురం ఎస్సై 9440796731 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాలలో నాటు సారా, కోడి పందాలు, బెల్టు షాపుల నిర్వహణ చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, ధనంజయులు, ఓబుల్ రెడ్డి, సి రాజశేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శనివారం 06 డిసెంబర్ 2025


# వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు

## ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తా - ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ

ప్రజాభూమిప్రతినిధి - నగరి



వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. నగరి నియోజకవర్గంలోని పుత్తూరు రూరల్ మండలంలో ఉన్న వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ అంశం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి దానిని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తానని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చినట్టు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు తెలిపారు. ఇదే విషయమై శుక్రవారం విజయవాడలో మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలేరు నగరి ప్రాజెక్టుతో సంబంధం లేకుండా పుత్తూరు రూరల్ మండలంలో ఉన్న వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే ఆ ప్రాజెక్టులోకి చేరే సుమారు 70శాతం పైగా వర్షం నీటిని పుత్తూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకునకు అక్కడ నుంచి వేపగుంట, అడవి కొత్తూరు రిజర్వాయర్లకు తర్వాత నగరి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకునకు నీటిని మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల నగరి నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు పుత్తూరు, నగరి మున్సిపాలిటీలోని ప్రజలకు తాగునీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. వేణుగోపాల్ సాగర్ నుంచి కెనాల్స్ ఉన్నందున ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే అక్కడ నుంచి నీటిని పంపిణీ చేయడం సులభమని తెలిపారు. అందువల్ల తాను పెండింగ్ లో వున్న వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఇరిగేషన్ మంత్రిని కోరినట్టు తెలిపారు. తన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# శ్రీకాళహస్తి ట్రైబల్ బాలికల కళాశాలలో ఆత్మీయ సమావేశం 3.0

## ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ రవికుమార్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరిత

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో శ్రీకాళహస్తి ట్రైబల్ బాలికల సంక్షేమ పాఠశాల కళాశాల నందు ప్రిన్సిపల్ లలిత ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశం 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ రవికుమార్, శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరిత పాల్గొన్నారు. ముందుగా ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ప్రత్యేక ఆహ్వానితులను పుష్పగుచ్చాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థుల తల్లిదండ్రులకి, ఉపాధ్యాయులకి ఆత్మీయ సంబంధం కొనసాగించాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రిన్సిపల్ తల్లిదండ్రులకు హామీ ఇస్తూ 100% ఉత్తీర్ణత కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రత్యేక ఆహ్వానితులు హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న కలలను వమ్ము చేయకూడదని, చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఒక పేద కుటుంబాన్ని పేదరికం నుంచి బయట పడేయాలంటే చదువు ఒక్కటే మార్గమని, తల వంచి ప్రేమతో చదువు..అదే నిన్ను సమాజంలో తలెత్తుకునేలా చేస్తుందని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మాటలు మాట్లాడారు. శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హరిత మాట్లాడుతూ..మహిళలు సమాజంలో రాణించాలంటే చదువు చాలా అవసరమని, తల్లితండ్రుల రెక్కల కష్టాలను కలలో కూడ మర్చిపోవద్దని విద్యార్తినులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుమలత మరియు విద్యార్థినిల తల్లితండ్రులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు...

# కొండేపాటి గంగాప్రసాద్ సహకారంతో సరుకులు పంపిణి

- పాశం సునీల్ కుమార్ నేతృత్వంలో తుఫాన్ బాధితులకు అండ
- చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

దిత్వా తుఫాన్ ప్రభావంతో చిట్టమూరు మండల గిరిజన కాలనీలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ సహకారంతో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనలతో మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడుఆధ్వర్యంలో ,కొగిలి పంచాయతీ రాఘవేంద్రపురం గిరిజన కాలనీ, ఎల్లూరు పంచాయతీ, గొల్లలానట్టు, సన్నారెడ్డి కండ్రిగలు,గిరిజన ప్రజలకు అవసర సరుకులు పంపిణీ చేశారు.పూట గడవని పేదల బాధను తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకున్న టిడిపి నాయకులు మండలంలో పేదల ప్రజాసేవలో కూటమి ప్రభుత్వ ధ్యేయం. కిషోర్ నాయుడు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో గిరిజనుల , ఇళ్లు కూలిపోయి కష్టాలు పెరిగాయి. నిరు పేదలకు ఆహారం, దినవసరాలు . కొండేపాటి గంగాప్రసాద్ ఉదారత్వం చిట్టమూరు ప్రజల్లో స్ఫూర్తి రేఖించింది. సహాయ కార్యక్రమం రాజకీయుల సమన్వయంతో ప్రజల సంక్షేమానికి మార్గదర్శకం. గిరిజన కాలనీల్లో ఉల్లాసం, కృతజ్ఞతలు వర్షించాయి. తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాసేవ ప్రోగ్రామ్ మండలంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆపదలో పేదలను మరచని నాయకులు అభినందనీయులు. ఈ కార్యక్రమం చిట్టమూరు మండల ప్రజల బాగోగులకు ఆదర్శంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగుతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి, చిన్నరావు, కాస్తురయ్య,రాజేష్ రెడ్డి, సునీల్ రెడ్డి,చిట్టమూరు ఎస్సై చిన్న బాలరామయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు రషీద్, రైతు అధ్యక్షులు సుధాకర్ రెడ్డి నాయకులు అబ్దుల్ రెహమాన్, ముజ్జిమిర్, చెంగయ్య పాల్గొన్నారు.

# ఆరూరు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ డే ఘనోత్సవం

## -విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభివృద్ధికి ముందుకు రావాలి

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమం కనుల పండుగగా జరిగింది.ఆరూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జేవీఎస్ లక్ష్మి పిల్లలకు ఐఎపి ప్యానల్స్ లో ప్రభుత్వం తెలియజేసిన మంచి నడవడిక , గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మరియు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం పిల్లలకు అవగాహన కల్పించారు.పిల్లలకు అవసరమైన జాగ్రత్తల గురించి సూత్రాలు స్పష్టంగా చెప్పారు.లిఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రుల సమన్వయంతో మెగా పేరెంట్స్ డే 3.0 అద్భుతంగా సాగింది.మాథ్స్ టీచర్ పిల్లలకు డిసిప్లిన్ పాటించాలని, రోజూ స్కూల్ రావాలని, తల్లిదండ్రులు మీకోసం మే కష్టపడుతున్నారని, వాళ్లకి మంచి పేరు ఉపాధ్యాయులకు స్కూలుకి, మంచి పేరు తెచ్చి పెట్టాలని గట్టిగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో చిట్టమూరు మండలం ఫస్ట్ వచ్చిన స్కూల్ విద్యార్థికి ఐదు వేలురూ, బహుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. హిందీ ఉపాధ్యాయులు జడ





చలపతి విద్యార్థులకు తల్లిదండ్రుల కష్టాన్ని అర్థంలి చేసుకోవాలని, స్కూల్ కు క్రమం తప్పకుండా పాఠాలు శ్రద్ధగా విని పరీక్షల్లో మంచి ఫలితాలు మండల స్థాయిలో తీసుకురావాలని తన సొంత నిధుల నుంచి ఫస్ట్ వచ్చిన విద్యార్థికి ఐదువేలు రూ.బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు.పిల్లలు డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాల్సిన అవసరం తప్పనిసరి, ఉపాధ్యాయులు పునరుత్సహించారుసత్ప్రవర్తనతో నడుస్తేనే మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు అని లివిశదీకరించారు.పిల్లల కవిత్వం, గీత రచనలు, వ్యాస రచనలు పోటీలను కూడా నిర్వహించారు.తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధికి పూర్తిగా సహకరించాలని ఆదర్శంగా తెలిపారు.పిల్లలు తమ చదువుతో సమాజానికి , పాఠశాలకు గౌరవం తెచ్చేలా కృషి చేయాలని కోరారు.ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య బంధం మరింత గట్టిపడిన సందర్భంగా సమాజం గొప్ప ఆకర్షణ పొందింది.ప్రతి విద్యార్థి భవిష్యత్తు మంచి దిశలో వెలుగొచ్చేందుకు మద్దతు అవసరమని ఎత్తిచెప్పారు.పాఠశాల ఉపాధ్యాయులు చలపతి, పెంచల ప్రసాద్, మైధిలి, రాజ్యలక్ష్మి, మీరయ్య, అశోక్, అన్నపూర్ణ, ఎస్ఎంసి సభ్యులు తల్లిదండ్రులు, గ్రామస్తులు, కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం పిల్లలలో ఆత్మవిశ్వాసం, జాగ్రత్తలు పాటించే అలవాట్లు పెంచడంలో కీలకం అయింది.ఆరూర్ హై స్కూల్ విద్యార్థులు మెరుగైన ప్రదర్శనతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంయుక్త ప్రయత్నం చేయాలని అంగీకరించారు.ప్రభుత్వం చేపట్టిన ముందు చూపు కార్యక్రమం అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంది. లిఅందరూ కలిసి పాఠశాల పట్ల అభిమానంతో మరింత శ్రద్ధ చూపించాలని కార్యక్రమం ముగింపులో ఆకాంక్షించారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్.సుబ్రహ్మణ్యం

## రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందు ఎంపిక ఎస్. గౌతమి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు ఎస్.గౌతమి పొదలకూరులో జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా, భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొనడం జరుగుతుంది. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్.సుబ్రహ్మణ్యం కృష్ణా జిల్లా, గన్నవరం జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర జట్టుకు అండర్/ 14 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా, భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొనడం జరుగుతుంది. ఈ మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బందెల.కుమార్ ను ప్రధాన ఉపాధ్యాయులు ఏ.ఎం.టి జయసుధ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ శ్యాంబాబు గ్రామస్తులు అభినందించారు...




# శ్రీ చైతన్యలో స్టార్ కిడ్స్ రైజింగ్ రైన్బో వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం నందు శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగం నందు వినూత్నంగా 'రైజింగ్ రైన్బో' ఈవెంట్ లో భాగంగా ఈరోజు 'రెడ్ కలర్ డే' ని ఘనంగా నిర్వహించారు. వుయ్ ఆర్ రెడీ విత్ రెడ్ అన్నట్లుగా విద్యార్థులందరూ ఎరుపు రంగు దుస్తులలో వచ్చి అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ..శ్రీచైతన్య ప్రతి సంవత్సరం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఈ 'రైజింగ్ రైన్బో' ఈవెంట్ వలన విద్యార్థులు ఇంద్రధనస్సులో ఉన్నటువంటి ఏడు రంగుల గురించి తెలుసుకుంటారు. రంగుల పట్ల అవగాహన, రంగుల మధ్య తేడా తెలుసుకుంటారని అన్నారు. రంగులు ప్రపంచాన్ని అందంగా చూపిస్తాయని అందులో ఎరుపు రంగుకు చాలా ప్రాముఖ్యత ఉందిని ఎరుపు రంగు మనలో ధైర్యాన్ని, ప్రేమని, ఉత్సాహాన్ని పెంచుతుందని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. పాఠశాల ఎ.జి.యం సురేష్ మాట్లాడుతూ ఈ 'రైజింగ్ రైన్బో'లో భాగంగా నిర్వహించినటువంటి రెడ్ కలర్ డే లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఆసక్తితో పాల్గొన్నారు అని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జులు వాసంతి, కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# దక్షిణ పాలెం ఎస్టీ కాలనీ నందు 200 మంది గిరిజనులకు ఆహార పట్లలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మరియు ప్రముక పారిశ్రామిక వేత కొండేటి.గంగా ప్రసాద్ సహాయ సహకారాలతో..గూడాలి పంచాయతీ టీడీపీ పార్టీ యూనిట్ ఇంచార్జ్ పల్లె మాల వెంకటకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన గూడలి పంచాయితీ దక్షిణ పాలెం ఎస్టీ కాలనీ నందు 200 మంది గిరిజనులకు భోజనాలు అందించటం జరిగింది. ఈ సహాయ సహకారాలు అందించినందుకు గాను దక్షిణ పాలెం గిరిజనులు ఎమ్మెల్యేకి మరియు గంగా ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.. ఈ కార్యక్రమంలో గూడాలి పంచాయతీ టీడీపీ పార్టీ యూనిట్ ఇంచార్జ్ పల్లె మాల వెంకటకృష్ణా రెడ్డి, బందీల రఘురాం, ఆములూరు.నాగార్జున తదితరులు పాల్గొన్నారు...

# ఆంధ్ర ప్రజల తెలివిని తక్కువ అంచనా వేయవద్దు!

## వరదయ్యపాలెం మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



గత పాలనలో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా రైతులను దగా చేసి ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చుని వైఎస్సార్సీపీ నాయకులు చేస్తున్న అబద్ధపు ఆరోపణలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. మీరు ముద్రించే ప్రతి అక్షరం, మీరు చెప్పే ప్రతి పచ్చి అబద్ధం ఇక్కడి ప్రజలు నమ్మడం లేదు. ఐదేళ్ల పాటు మీరు రాష్ట్రానికి చేసిన అన్యాయం కళ్ల ముందు ఉండగా..నేడు నీతులు చెప్పడానికి మీకు హక్కు లేదు. ధాన్యం కొనుగోళ్లలో మీరు చూపిన వైఫల్యం, డబ్బులు ఆలస్యం, పంట నష్టపోతే పరిహారం ఇవ్వకపోవడం. ఇవన్నీ ప్రజలు మర్చిపోలేదు. నేడు రైతు పక్షాన నిలబడినట్లు మాట్లాడే అర్హత మీకు లేదు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి పారదర్శకంగా ఎరువుల పంపిణీ, పంట కొనుగోళ్లు చేపట్టింది. ప్రభుత్వం పై బురద చల్లడం సరికాదు అని యుగంధర్ రెడ్డి హెచ్చరించారు...

# నాయుడుపేట జెడ్పి హైస్కూల్ మేగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 3.0 కార్యక్రమం

## - పాల్గొన్న మాజి ఎంపి, మాజి ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్



నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 3.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంపీ, మాజి ఎమ్మెల్యే, మాజి టిటిడి బోర్డు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని ప్రతి విద్యార్థి వాటిని సద్వినియోగపరచుకొని బాగా చదువుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నేత మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, కూటమి నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఎంపీడీవో కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కస్తూరి

ప్రజాభూమి ప్రతినిధి-రాపూరు:



మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి భవాని శుక్రవారం పుట్టినరోజు వేడుకలు జరుపుకొంటున్న సందర్భంగా జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు,ఏఎంసి డైరెక్టర్ కొండాపురం కస్తూరి,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండాపురం వెంకటేశ్వర్లు తో కలిసి ఎంపీడీఓ ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# నారుమడులను పరిశీలించిన ఏవో

ప్రజాభూమి ప్రతినిధి - సైదాపురం:



మండలం పరిధిలోని ఊటుకూరు, గిద్దలూరు, కలిచేడు గ్రామాలలో దిత్వా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న నారుమడులను మండల వ్యవసాయ అధికారిణి హైమావతి రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారుమడి ప్రస్తుతం నీటి లో ఉన్నందున.రైతులందరు నారుమడిలో నీటి ని తొలగించినట్లయితే పూర్వపు స్థితి కి నారుమడి వస్తుందన్నారు.కుళ్ళిపోయిన నారుమడి ఉంటే గనుక రాయితీ ద్వారా విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె రైతులకు తెలియజేశారు.

# కారాకొల్లు గ్రామ వాసుల ఆందోళనలకు స్పందించిన ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి

ప్రజా ప్రతినిధి - తొట్టంబేడు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామాన్ని చిన్నపాటి వర్షమే తీవ్రంగా దెబ్బతీస్తోంది. గుండ్లమడుగు వాగు ఉప్పొంగితే ఏరు నిండి గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. దీంతో విద్య, వైద్యం, అత్యవసర సేవలు అంతరాయం చెంది గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే వాగు కారణంగా గతంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు గ్రామస్తుల్లో ఇంకా భయాందోళనలు రేపుతున్నాయి. ఈ దశాబ్దాల సమస్యపై వెంటనే స్పందించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుదీర్ రెడ్డి సంబంధిత మంత్రితో వీడియో కాల్ ద్వారా పరిస్థితులను వివరించారు. వర్షం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రత్యక్షంగా చూపిస్తూ కారాకొల్లు గ్రామానికి శాశ్వత పరిష్కారం కోసం వంతెన నిర్మాణం అత్యవసరమని కోరారు. గ్రామ పరిస్థితిని లైవ్ లో చూసిన మంత్రి సానుభూతి వ్యక్తం చేస్తూ..కారాకొల్లు గ్రామంలో వంతెన నిర్మాణానికి అవసరమైన వనరులను త్వరితగతిన మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డికి హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు వెంటనే చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతూ.. సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వంతెన నిర్మాణం త్వరలోనే కార్యరూపం దాల్చుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు...

# రహదారి భద్రతతోనే స్వర్ణాంధ్ర కల సాకారం

**గతేడాది కంటే ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గింది**
**ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు**
**ఎన్ హెచ్ 65 లో ప్రమాదాలు, మరణాలు అధికం**
**రహదారులపై వేగ పరిమితులు తెలిపే సైన్ బోర్డులు ఏర్పాటు చేయండి**
**ఓవర్ లోడింగ్ వాహనాలపై చర్యలు చేపట్టండి**
**జిల్లా రహదారి భద్రత కమిటీ (డి ఆర్ ఎస్ సి) సమావేశంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**
**2026 లో రోడ్డు ప్రమాద మరణాలను బాగా తగ్గించాలి**
**కొన్ని ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి**
**ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలోనే అధిక రోడ్డు ప్రమాదాలు**
**మద్యం తాగి వాహనం నడిపిన కేసులలో శిక్షలు పడేలా చూడాలి**
**పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: 2024 తో పోలిస్తే 2025లో ఎన్టీఆర్ జిల్లాలో




రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటీ (డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ) సమావేశంలో విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... 2024లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1343 ఉండగా, ఈ సంవత్సరంలో 918 కి తగ్గిందని చెప్పారు. మరణాలలోనూ తగ్గుదల కనిపించిందని, 432 నుంచి 317 కి తగ్గాయని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో కలిసి చేపట్టిన చర్యల వల్ల ఈ పురోగతి సాధ్యమైందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మూడొవంతు ప్రమాదాలు, మరణాలు ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయని చెప్పారు. జాతీయ రహదారిలో ఎన్ హెచ్ 65 లో 58 శాతం ప్రమాదాలు, 41 శాతం మరణాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రహదా రులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్ లోడ్ తో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలలో బాధితులను రక్షించిన వారిపై (గుడ్ సమారిటన్) ఎలాంటి సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయరని, పోలీసు విచారణ పేరిట ఇబ్బందులు ఉండవని చెప్పారు. అలాం టి ప్రాణదాతలను సత్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రహదారి ప్రమా దాల నివారణలో ఎన్జీవోలు భాగస్వా ములు కావాలని కోరారు.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... భవానిపురం, ఇబ్రహీంపట్నం, పటమట, కంచికచర్ల, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలో అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. బస్టాండ్, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు మొదలైన ప్రాంతాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పౌరు లకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడా నికి కొత్త యాప్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బైపాస్ అందుబాటులోకి వస్తే నగరం లో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారిలో ద్విచక్ర వాహనదారులు 202 మంది ఉండగా, పాదచారులు 102 మంది ఉన్నారని చెప్పారు. గతేడాదితో పోలిస్తే ప్రమాదాలు, మరణాలు తగ్గాయని రానున్న సంవత్సరంలో మరణాలను బాగా తగ్గించాలన్న లక్ష్యంతో పనిచేయాలని చెప్పారు.మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులలో శిక్షల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, డి ఆర్ ఎస్ సి సభ్య కార్యదర్శి, ఆర్ & బి ఎస్ఈ జీవి భాస్కరరావు, డిపిఓ లావణ్య, డీఈవో సుబ్బారావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్,VHEEDU ఎన్జీవో డైరెక్టర్ ఎం వాసు, పోలీస్, రవాణా శాఖల అధికారులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో నవశకానికి నాంది..
# 'పేరెంట్ టీచర్స్ మీటింగ్'



**- జనసేన పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షుడు చిరంజీవి**

ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు (చిప్పగిరి):
విద్యారంగంలో నవ శకానికి నాందిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిలుస్తుందని జనసేన పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షుడు కె. చిరంజీవి పేర్కొన్నారు. ఈ మేరకు చిప్పగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో శుక్రవారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నేరుగా ముచ్చటించడం తనకు గొప్ప అనుభూతిని ఇస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యత అనన్య సామాన్యమైనదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన స్మార్ట్ క్లాసులు విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందిస్తున్నాయన్నారు. విద్యార్థినులతో మాట్లాడినప్పుడు వారు కొత్త టెక్నాలజీతో నేర్చుకుంటున్న విధానం ఎంత అద్భుతంగా ఉందో తెలిసిందన్నారు. అలాగే పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో మెరుగైన ఆహారంతో పాటు విద్యార్థులకు పోషక విలువలు అందేలా ప్రభుత్వం చేసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. పిల్లల అమాయకత్వం వారి లక్ష్యాలు, సందేహాలు తనను ఆకట్టుకున్నాయన్నారు. వారు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్పడం, వారి ఉజ్వల భవిష్యత్తు గురించి మాట్లాడటం మరిచిపోలేని క్షణాలన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారే కాదు పిల్లల జీవితాలకు మార్గదర్శకులు అన్నారు. వారి నిబద్ధత, కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాల్యవివాహాలు లేని సమాజం కోసం పాఠశాల ఆవరణలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లల భవిష్యత్తుకు విద్య ఎంత ముఖ్యమో.. బాల్యవివాహాలు వారికి ఎంత నష్టమో కూడా తెలియజేశారు. అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అల్లా బకాష్, డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజు, ఎంఈఓ-1 సావిత్రమ్మ, ఎస్ఐ సతీష్, కేజీబీవీ ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అరటి, చీనీ, ఉద్యాన, వాణిజ్య పంట రైతులకు గిట్టు భాటు ధర ఇచ్చి ప్రభుత్వమే కోనుగోలు చేయాలి



**జిల్లా రైతు సంఘము అద్యక్షులు డి. చిన్నప్పయాదవ్**

ప్రజాభూమి, పుట్లూరు
ఏపిరైతుసంఘముఅద్వర్యములో యల్లనూరు మండలతహాశీల్దార్రాము కు ఏపిరైతుసంఘముఅద్యక్షులుడి.చిన్నప్పయాదవ్,కౌలురైతుసంఘము అద్యక్షులు విటీ రామాంజినేయులు అద్వర్యములో వినతిపత్రముఇవ్వడముజరిగింది.ఈ సంధర్భంగా రైతుసంఘముజిల్లాఅద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,యల్లనూరుమండలముతోపాటు జిల్లావ్యాప్తంగా దాదాపుగా3.14 లక్షలఎకరాలలోఉద్యానపంటలు సాగుచేశారు, వాటిలో అరటి, బొప్పాయి, చినీ, దానిమ్మ, నిమ్మరేగు, జామ, సపోటా, కరివేపాకు, బంతిపూలు, అనేకమైనపంటలుఉద్యానరైతులు సాగుచేసి గిట్టుభాటుధరలేకఅష్టకష్టాలు పడుచున్నారు, అరటిరైతులు లక్షలాదిరూపాయలు పెట్టుబడిపెట్టి సంవత్సరముపాటు సాగుచేస్తే దళారులు, వ్యాపారస్థులు కుమ్మకై అరటి టన్ను 5వేలకు పడిపోయింది. అరటికనీసము 15వేలు టన్నుతో ఉద్యానశాఖఅదికారులు కోనుగోలుచేసిఅధుకోవాలి,ప్రతిరైతుసేవాకేంద్రములో కోల్డ్ స్టోరేజీలు ఎర్పాటుచేయాలి,ప్రతిఉద్యానరైతుకు90శాతముతో నాణ్యమైనవిత్తనాలు, మల్చింగ్ పేపర్ ,ప్రభుత్వనర్సరీలుద్వారా,మంచినారులు,అందించి అనంతపురముజిల్లానుహార్టీకల్చరల్ హబ్ గా చేసిఅన్నివిధాలుగా ఉద్యానరైతులను అధుకోవాలి,చీనిపంటకూడ గిట్టుబాటులేక,ఇనామ్,డబుల్ సూటుతో నష్టపోతున్నారుకావునచీనీపంటకూడ గిట్టుభాటుధరఅందించాలి,వేరుశనగ,పత్తి,మొక్కజోన్న,కందిపంటలకుకూడ గిట్టుబాటుధర అందించాలని,జిల్లావ్యాప్తంగాకౌలురైతులకుగుర్తింపుకార్డులు ఇచ్చి,అన్నదాతసుఖీభవ,పంటనష్టపరిహారము,పంటలభీమా,బ్యాంకుఋణాలువర్తింపచేయాలని,పంటగిట్టుబాటుధరరాకఅప్పులు ఎక్కువై రోజురైతులు,కౌలురైతులుఆత్మహత్యలు చేసుకుంటున్నారుకావున రైతులుతీసుకున్నఋణాలుఅన్నిఓకేధపా మాఫీచేసితిరిగి క్రోత్తఋణాలుఇచ్చిఋణవిముక్తి చేసిఆత్మహత్యలునుండికాపాడాలని,రైతులనుకౌలురైతులనుఅన్నివిధాలుగాఆధుకోవాలనికేంద్రరాష్ట్రప్రభుత్వాలను, అంద్రప్రధేశ్ రైతు,కౌలుసంఘముద్వారాడిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమములో రైతుసంఘమునాయకులు బి.రామచంద్రారెడ్డి,చంద్రశేఖర్,వై కుళ్ళాయప్ప,S.కుళ్ళా యప్ప, చిన్నికృష్ణుడు,తదితరులుపాల్గొనడమైనది.

# సూపర్డెంట్ సుభాష్ కు ఫస్ట్ గ్రేట్ ఏవో గా ప్రమోషన్



ప్రజాభూమి, చక్రాయపేట
గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సూపర్డెంట్ గా పని చేస్తూ ఉన్న కడప సుభాష్ కు ఫస్ట్ గ్రేడ్ ఈవోగా ప్రమోషన్ రావడంతో శుక్రవారం గండి దేవస్థానంలోని ఆలయ సిబ్బంది ఈవో వెంకట సుబ్బయ్య, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజారమేష్ స్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరు వెంకట స్వామి కడప సుభాష్ కు శాలువ కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవిచంద్రా రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, లక్ష్మయ్య, భారతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా మెగా పేరెంట్స్ డే సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి,బ్రహ్మంగారి మఠం: జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, కందిమల్లాయపల్లెలో ఘనంగా నిర్వహించబడిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, మరియు విద్యాసంస్థ ప్రతినిధులు మైత్రీ భావంతో ఒక్కటయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా వై. విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయురాలు స్వాగత ప్రసంగం చేశారు.ప్రధానోపాధ్యాయురాలు వై. విజయలక్ష్మి , "బాలల స్ఫూర్తిదాయక ప్రగతికి పేరెంట్స్ భాగస్వామ్యం చాలా ముఖ్యం. పిల్లల ప్రతీ ఆవశ్యకతను తల్లితండ్రులు గమనించి, ఉపాధ్యాయులతో కలిసి వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఈ మీటింగులు అల్లకల్లోలంగా కాకుండా, అందరికీ ఓ పుంజమైన ఉత్సాహం, చైతన్యం ఇస్తాయి," అని అన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన వీరనారాయణరెడ్డి (ఎం. పి. పి.) మాట్లాడుతూ, "సంక్షేమ కార్యక్రమాల్లో తల్లితండ్రులు విన్యాసం చెందితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుంది. పాఠశాలల్లో విద్యార్థుల అవగాహనకి తల్లితండ్రుల



సహకారం ఎంత మహత్యమో ఈ సమావేశం ద్వారా స్పష్టమైంది" అని అభిప్రాయపడ్డారు.డి పుల్లయ్య ఎంఈఓ తండ్రులుగా పేరెంట్స్ శ్రద్ధ పెట్టాలి, పిల్లల చదువును గమనించడం మాత్రమే కాదు, వారి ఆలోచనలను, అభిరుచులను కూడా తెలుసుకోవాలని, ఇంట్లో సాన్నిహిత్యం పెరగాలని సూచించారు. "పిల్లల విద్యలో తల్లితండ్రుల ప్రతి చిన్న సహకారం, సాన్నిహిత్యం వారి విజయం కొరకు పునాది కట్టడమంటూ నిర్ణయించండి" అని చెప్పారు.టిడిపి మండలాధ్యక్షులు సి. సుబ్బారెడ్డి పేరెంట్స్ కోసం ఇది ఒక గొప్ప వేదిక అని పేర్కొన్నారు, "పిల్లలు ఇంటి వాతావరణంతో పాటు పాఠశాల దగ్గర మంచి మద్దతు పొందినపుడు వారు విశేష ప్రతిభ చూస్తారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు కలిసి వారు ముగిసే వరకు ఇదే శ్రద్ధ విరాళమిచ్చాలి" అన్నారు. మండల ఉపాధ్యక్షులు ఎస్. నరసింహ గౌడ్ , "ఈ తరహా కార్యక్రమాలు తల్లితండ్రులలో విద్యాపట్ల ప్రేమను పెంచుతాయి.



పిల్లలకు అవసరమైన మార్గదర్శకత్వానికి పేరెంట్మీలు ఒక మంచి వేదిక" అని అభివృద్ధి కామెంట్లు చేశారు.సొసైటీ చైర్మన్ వై. సాంబశివరెడ్డి , "పిల్లలకు భవిష్యత్తు ఉపాధ్యాయుల, పేరెంట్స్, సంఘాల మూడు వైపుల సమగ్ర సహకారమే కావాలి. ఇలాంటి సమావేశాలు మానసిక అనుసంధానానికి మంచివి" అన్నారు.టిడిపి నాయకులు పూజ శివ యాదవ్ , తల్లితండ్రుల బాధ్యతలపై స్పష్టత ఇస్తూ, ప్రతి పేరెంట్ గా పిల్లల చదువులో, సాంఘిక ప్రవర్తనలో మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఉపాధ్యా యుల బృందం, ఎలిజిబెత్ రాణి, సుమతి, సంధ్యారాణి, చెన్నమ్మ, శివప్రసాద్ రెడ్డి, కళాభారతి, నాగ చంద్రిక, పరిమళ కమల్ బి, పుష్పలత, నారాయణమ్మ కూడా పాల్గొని పాఠశాల, పిల్లలపై తల్లితండ్రుల మద్దతు అవసరాన్ని కచ్చితంగా గుర్తు చేసి, పిల్లల మానసిక, భావోద్వేగ వికాసం పై పేరెంట్స్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

వారు ముఖ్యంగా పలికిన అంశాలు:
- ఇంటి పర్యవేక్షణతోపాటు పిల్లల ఉద్రిక్తతలు, ఆత్మవిశ్వాసంపైనే దృష్టి పెట్టాలి
- సాంకేతికతను తగిన విధంగా విద్యలో ఉపయోగించే అవకాశాలు పేరెంట్స్ కలిసి సమీక్షించాలి
- పిల్లల ప్రగతి పత్రాలను పాఠశాల, పేరెంట్స్ కలిసి సమీక్షించి, వార్షిక ప్రణాళిక రూపొందించాలి - విద్యార్థుల సామాజిక నైపుణ్యాల అభివృద్ధి కోసం పేరెంట్స్ మరియు ఉపాధ్యాయులు చైతన్యం కలిగి వ్యవహరించాలి ఈ మెగా పేరెంట్స్ డే విజయవంతంగా పూర్తైంది. పిల్లల, పేరెంట్స్, టీచర్స్ మధ్య ఉన్న సంబంధాలను మరింత బలపరచడమే ఈ సమావేశం లక్ష్యం. పాఠశాల అధికారి, జిల్లా పరిషత్ అధికారులు, సొసైటీ సభ్యులు అందరూ కార్యక్రమ యజమానులుగా విద్యార్థుల హితానికి కృషి చేస్తున్నారని ప్రత్యేక అభినందించబడ్డారు.



# రైల్వే బాయ్స్ స్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



ప్రజాభూమి ధర్మవరం
ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల శ్రీ పిన్ను చంద్రాయిడప్ప శెట్టి మున్సిపల్ హై స్కూల్ ( రైల్వే బాయ్స్ స్కూల్) నందు శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ( పి టి ఎమ్ ) కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 36 వ వార్డు జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయి. తరగతి గదిలో, బడిలో వారి నడవడిక ఎలా ఉంది. ఇంట్లో ఎలా ఉంటున్నారు. మిడ్ డే మీల్స్ ఎలా ఉందని కూడా అడిగి తెలుసుకున్నారు. వారి బంగారు భవిష్యత్తుకు ఏం చేస్తే, ఎలా చేస్తే బాగుంటుందో చర్చించేందుకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి టి ఎమ్ ) సరైన వేదిక అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు నిర్వహించిన పీటీఎంలు విజయవంతం అయ్యాయి. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబా బు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు తల్లిదం డ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (మెగా పీటీఎం) నిర్వహించనున్నారు. నేను కూడా ఇదే రైల్వే స్కూల్లో చదువుకున్నాను అన్నారు. రైల్వే స్కూల్లో ఎస్ ఎస్ సి పరీక్ష సెంటర్ బెంచీలు లేకపోవడంతో పదవ తరగతి ఎగ్జామ్స్ సెంటర్ ను గత సంవత్సరం తొలగిం చారు.



ముఖ్యంగా రైల్వే స్కూల్ పాఠశాలకు నాతోపాటు నా మిత్రులు సరితాల దస్తగిరి, గుర్రం శ్రీనివాసులు, డిష్ రాజు, బుట్ర వెంకటప్ప, 30 బెంచీలను ఇవ్వడానికి ముందుకు వచ్చారు.దాంతోపాటుగా రైల్వే స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 1991- 92 పదవ తరగతి బ్యాచ్ మరో 35 బెంచీలను కూడా పాఠశాలకు అందజేస్తారన్నారు. ఈ బెంచీలు మొత్తం పాఠశాల హెడ్మాస్టర్ కు త్వరలోనే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్కూల్ పూర్వ విద్యార్థులు రంగం బాలాంజనేయులు. పల్లా లక్ష్మీనారాయణ, జక్కా రామకృష్ణ, దేవర సూరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు

# మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు దోహదం

- దెందులూరు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్లస్ లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి మెగా పిటిఎం -3.0 లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ లో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిన మెగా పిటిఎం - 3. కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ప్రతీ తల్లితండ్రులు తెలుసుకుని వాటిని మెరుగుపరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. గత జులై, 10వ తేదీన జిలాల్లోని అన్ని ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటిఎం -2. కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉజ్వల భవితను సాధించాలన్నారు. . ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత స్థాయిని సాదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. ఏ సబ్జెక్టులలో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడో తెలుసుకుని, వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు తాను అందిస్తానని, అందుకు ప్రతిగా చక్కగా చదువుకుని మంచి ఫలితాలు సాదించాలన్నారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో తల్లికి వందనం కార్యక్రమానికి అత్యధిక నిధులు కేటాయించడం , విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో చర్చించేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు మంచి వేదికని, ఇటువంటి కార్యక్రమానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ విద్యార్థి తల్లితండ్రులు మెగా పిటిఎం కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంగా రైజింగ్ స్టార్ సాధించిన విద్యార్థి, ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థు లు, మాక్ అసెంబ్లీ కి ఎంపికైన విద్యార్థులకు మెమెంటోలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలు, ప్రహరీ గోడ, టాయిలెట్లు, క్రీడా స్థలం అభివృద్ధి, సైకిల్ స్టాండ్ తదితర సౌకర్యాలను కల్పించాల్సిం దిగా విద్యార్థులు కోరగా, మంజూరు చేస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను నిర్మూలిస్తా మని సభకు హాజరైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహ సీల్దార్ సుమతి, ఎంఈఓ ఏ .వి. ఎన్ .వి. ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయ్ కుమార్, యాదవ కార్పొరేష న్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొత్సా కిషోర్, సర్పంచ్ తోట ఏసమ్మ ప్రభృతులు పాల్గొన్నా రు. అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థు లు, తల్లితండ్రులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లు భోజనం స్వయంగా వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## ఎల్ఎన్ డి పేటలో ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

మండలంలోని ఎల్ఎన్ డి పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ సీతారాం బాబు ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ సీతారాం బాబు మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. తమ పిల్లలు అభ్యాసన సామర్థ్యాన్ని తల్లిదండ్రులు తెలుసుకొని వాటిని మెరుగుపరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులు ఉజ్వల భవితను సాధించాలన్నారు. విద్యార్థులకు నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి



చేయాలని, అందుకు వందరోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సీతారాం బాబు, వైస్ చైర్మన్ కళావతి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, జనసేన నాయకులు కొల్లూరు శ్రీను, తేలి నరసింహమూర్తి, టిడిపి నాయకులు గుబ్బా రాంబాబు,ఇళ్ళా సత్యనారాయణ, రామబ్రహ్మం, మాత సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

- కలలు కనండి.. వాటి సాకారానికి ఇష్టపడి చదవండి
- దెందులూరులో జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో ప్రతీ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతిని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి-జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

సమాజంలో విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతీ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించి మరింత మెరుగైన బోధన చేయాలనీ ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చిన్నతనం నుండి ఇష్టపడి విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు మన సొంతం అవుతుందని, ప్రతీ విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి కలలను సాకారం చేసుకుని ఉన్నతస్థానాలు పొందాలన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేయూతను ఇస్తున్నదని, తల్లికి వందనం పథకం కింద తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తున్నదని, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, ఉచితంగా అందించడంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి తీసుకున్న పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతశిఖరాలు సాధించాలన్నారు. తల్లులు తమ పిల్లలకోసం చేస్తున్న త్యాగాలను గుర్తించి విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదువుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్ కల్పించుకోవాలన్నారు. తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తున్నారు,వారి ప్రవర్తన ఎలా ఉంది,సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటున్నారా లేదా ఇలా అనేక అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం కల్పించడమే మెగా పిటియం లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను,సూచనలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ ప్రీ స్కూల్ లో కలెక్టర్ వెట్రిసెల్వి పిల్లలతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్య చక్రవేణి, తహసీల్దార్ సుమతి, ఎంఈఓ ఏ .వి. ఎన్ .వి. ప్రసాద్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్, సర్పంచ్ తోట ఏసమ్మ ప్రభృతులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు.

-ట్రై కార్ మేనేజింగ్ డైరెక్టర్ సి ఏ. మణికుమార్.



ప్రజాభూమి ప్రతినిధిబుట్టాయగూడెం.

అర్హులైన ప్రతి ఒక్కరికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులను మంజూరు చేయనున్నట్లు ట్రైకార్ మేనేజింగ్ డైరెక్టర్ సిఏ. మణికుమార్ తెలిపారు. మండలంలోని కామయ్యగుంట పంచాయతీ పందుగూడెంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైకార్ ఎండి మణికుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి వేతనదారునికి జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాల వయసు నిన్న యువతీ యువకులను జాబ్ కార్డులను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వివాహం అయిన పిల్లలను తల్లిదండ్రుల జాబ్ కార్డుల నుండి తొలగించి, వారికి కొత్త జాబ్ కార్డులను ఇవ్వడం ద్వారా అదనంగా ఆ కుటుంబానికి మరొక 100 రోజుల ఉపాధి పొందే అవకాశం అందుతుందని చెప్పారు. తమ పూర్వీకుల పేరుపై ఉన్న సాగు భూములను వారసుల పేరు మీదకు మార్పించవలసిందిగా గ్రామస్తులు మేనేజింగ్ డైరెక్టర్ మణికుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ అధికారి ఎన్. కిరణ్ కుమార్, ఐటిడిఏ మేనేజర్ ప్రకాష్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ ఆలీ, సాంకేతిక సహాయకులు, జేఈలు, ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రామా కేర్ సౌకర్యాలు విస్తరించాలి

-ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఆసుపత్రి సహా రాష్ట్రంలో 14 ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర ట్రామా చికిత్స కేంద్రాలు నడుస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా సహాయ మంత్రి ప్రతాప్ జాదవ్ వెల్లడించారు. ఆసుపత్రుల్లో ట్రామా కేర్ సౌకర్యాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో ప్రతాప్ జాదవ్ సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాల సంఖ్యను తగ్గించటం కోసం, ముఖ్యంగా జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ట్రామా కేర్ నెట్వర్క్ ను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్న కేంద్ర మంత్రి, 11వ మరియు 12వ పంచవర్ష ప్రణాళికల కాలంలోనే కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం నిధులు కేటాయించిందన్నారు. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 196 చోట్ల ట్రామా కేర్ ఫెసిలిటీస్ (టిసిఎఫ్) మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 92 కోట్లతో 14 ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చామని, ఇందులో ఏలూరు జిల్లా ఆసుపత్రి కూడా ఉందన్నారు. ఈ సెంటర్లలో చికిత్స అంతా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయితే, కొత్త ట్రామా కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం కేంద్రం వద్ద పరిశీలనలో లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో

## విద్యార్థుల తల్లిదండ్రులదే కీలక పాత్ర

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్




ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులదే కీలక పాత్ర కావాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి చంద్రమోహన్ అన్నారు. స్థానిక శ్రీకరాటం కృష్ణమూర్తి పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో సహా ఏ ప్రభుత్వ కార్యక్రమమైన విజయవంతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, మంచి సంకల్పంతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించి, దేశ సేవ చేయాలని హితవు పలికారు. పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతగా నిలవాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల విద్యా ప్రగతిని, పాఠశాల మౌలిక వసతులు అభివృద్ధి, విద్యార్థులు సాధిస్తున్న విజయాలపై నివేదికను అందించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్టార్ రేటింగ్ లో ఉన్నత స్థానం పొందడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రాఫ్ట్, గ్రంథాలయం, ఇతర ప్రదర్శనశాలల్లో అంశాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి. వెంకాయమ్మ, తహసిల్దార్ టి వి. చలపతిరావు, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు వెలగల శ్రీనివాసరావు, కైకాల సూరిబాబు, మడి నాగు, తదితరులు హాజరయ్యారు.

## విలువలతో కూడిన నాణ్యమైన విద్య అవసరం

- డీఎస్సీ ద్వారా రెండు లక్షల మంది టీచర్లను నియమించిన ఘనత చంద్రబాబుదే.
- జిన్నూరులో జరిగిన మెగా పేరెంట్, టీచర్స్ కమిటీ సమావేశంలో మంత్రి రామానాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సమాజంలో నేడు విలువలతో కూడిన నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థులు మంచి పౌరులుగా మెలగడంతోపాటు విచక్షణజ్ఞాం పెంపొందుతుందని అటువంటి విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పేరెంట్స్, టీచర్లతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కువైట్ లో ఉన్న కొందరు విద్యార్థుల తల్లిదండ్రులతో వాట్సాప్ లో మాట్లాడారు. పాఠశాల ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోశారు. మంత్రి రామానాయుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్య ద్వారానే మంచి, చెడు, ఏది అవసరమో ఏది అవసరం కాదో తెలుస్తుందన్నారు. ప్రధానంగా విద్యను ఏ ఒక్కరు దొంగలించేది కాదని, దీనికి ఎంత ఖర్చు పెడితే అంతా ఎక్కువ పెరుగుతుంది అన్నారు. అటువంటి విద్యను అందరికీ అందించాలనే మంచి ఉద్దేశంతో విద్యా వ్యవస్థలో చంద్రబాబు,లోకేష్ లు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. విద్యార్థులకు మంచి చదువు చెప్పాలంటే బోధన ఉపాధ్యాయులు అవసరమని గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోయినా నేడు మొదటి సంవత్సరంలోనే డీఎస్సీ ద్వారా 16, 350 టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా డీఎస్సీ ద్వారా రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత ముఖ్యమంత్రిగా చంద్రబాబుకి దక్కుతుంది అన్నారు. ఇప్పుడున్న ఉపాధ్యాయుల 80 శాతం మంది చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు డీఎస్సీ ద్వారా ఎంపికైన వారేనని మంత్రి తెలిపారు. చంద్రబాబు అంటే డిఎస్సీ, డీఎస్సీ అంటే చంద్రబాబు అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో నిర్వహించిన డీఎస్సీకి పాలకొల్లు నియోజకవర్గం నుంచి నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నా తండ్రి పేరిట గల ధర్మారావు ఫౌండేషన్ ద్వారా కోటి 50 లక్షల కు పైగా వెచ్చించి నాలుగు నెలలకు పైగా డీఎస్సీ ఉచిత కోచింగ్ నిర్వహించామన్నారు. ఈ శిక్షణలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పాటు ఉచితంగా భోజనం, టిఫిన్, పౌష్టికాహారం వంటివి అందించామని చెప్పారు.నేడు కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే, అంతమందికి తల్లికి వందనం ద్వారా 15వేలు అందజేస్తున్నామన్నారు. నాణ్యమైన సన్న బియ్యంతో పిల్లలకు డొక్కా సీతమ్మ పథకం ద్వారా మధ్యాహ్న భోజనం పెడుతున్నామని తెలిపారు.మొదటి తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సర్వేపల్లి రాధాకృష్ణ పేరున ఉచిత స్టడీ మెటీరియల్ ఇస్తున్నామన్నారు. నాడు ఇంజనీరింగ్ చదువుకోవాలంటే చెన్నై, పూణే, బెంగళూరు వెళ్ళవలసి వచ్చే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రంలో 300 కు పైగా కళాశాలలు ఏర్పాటు ద్వారా ఇంజనీరింగ్ విద్య అందుబాటులోకి వచ్చింది అన్నారు. మరి ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగాన్ని అభివృద్ధి చేసి హైదరాబాదును సైబరాబాద్ గా లక్షలాదిమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నం రాజు, కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ది, యర్రంశెట్టి పద్మారావు, దేవళ్ల ప్రసాద్, దేవళ్ల కోటి, పెనుమత్స కాశి రాజు, గిరిగి గోపాలకృష్ణ, సత్యనారాయణ, వల్లూరి ధనుంజయ, జడ్డు సూర్యారావు, చొప్పల శ్రీనివాస్, దొమ్మేటి పార్వతి, ఎంఈఓ విజయ్ కుమార్ పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నరేంద్ర, ప్రధానోపాధ్యాయురాలు శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 6, డిసెంబర్ 2025


## అక్రమంగా కలపను తరలిస్తున్న 2 లారీలు సీజ్



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా కలపను తరలిస్తున్న 2లారీలను పోలీసులు సీజ్ చేశారు జంగారెడ్డిగూడెంలో నైట్ రౌండ్స్లో భాగంగా 2 లారీలను సీజ్ చేసినట్లు ఎస్సై ఎన్.వి. ప్రసాద్ తెలిపారు నూజివీడు నుంచి కొయ్యలగూడెం మండలం సీతంపేటకు ఈ కలప రవాణా అవుతుందన్నారు పొగాకు క్యూరింగ్ చేసేందుకు బేరన్లకు ఈ కలపను వాడతారు కేసును పరిశీలన కోసం అటవీ అధికారులకు అప్ప చెప్పినట్లు వెల్లడించారు కలప రవాణా చేసే ప్రతి ఒక్కరు దానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని ప్రతి ఈ సందర్భంగా తెలిపారు

ప్రజా ప్రతినిధులు ఎవరైనా

## పరిపాలనే మా లక్ష్యం అంటున్న తెలుగు తమ్ముళ్లు.

**అధికారంలో ఉన్నప్పుడు నిధులు లేవు...**

**ఒకరి గొప్పతనం ఇంకొకరికి పొగడ్తలు..**

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని వెంకటాయపాలెం పంచాయతీ వెంకటాయపాలెం లో కూటమి ప్రభుత్వం ఎంపీటీసీ నిధులు 3 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది ఆ నిధుల నుండి సి సి రోడ్డు నిర్మించుటకు వైసిపి నాయకులు రావడం జరిగింది. వైఎస్ఆర్ సిపి అధికారం ఉన్నన్ని రోజులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి పార్టీ పోటీ చేయ లేదు టిడిపి ఎంపీటీసీలు జెడ్ పి టీసీలు లేకపోయినా ఎంపీటీసీ జెడ్ పి టిసి నిధులు విడుదల చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో నిధులు సర్పంచులు జడ్ పి టీసీలు ఎంపీటీసీలు ఏ పార్టీ వారు ఉన్నాగాని గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది రాష్ట్రం బాగుంటేనే దేశం బాగుంటుంది అని కూటమి ప్రభుత్వం నిధులను విడుదల చేస్తోంది అది ప్రభుత్వం గొప్పతనం వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ఎంపీటీసీ నిధులు గాని సర్పంచ్ నిధులు జెడ్ పి టి సి నిధులు గాని ఏనాడు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు ఎటు వంటి నిధులు రాలేదు కానీ వైయస్ ఆర్ సిపి నాయకులు మేము ఇచ్చామని అనుకుంటున్నారు. ఇది చంద్రబాబు నాయుడు గొప్పదనం అని మడకం వెంకటేశ్వర్లు(చిన్న) టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ తెలియజేశారు.

## ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు రాష్ట్రమంతా ప్రతి గ్రామంలో ఉన్న పాఠశాలలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థుల వారి అభివృద్ధి తెలుసుకునే విధంగా కూటమి ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం అలాగే పాఠశాలలో ఉన్న సమస్యలు వాటి నివారణ ఉపాధ్యాయుల పనితీరు గురించి ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలి విద్యాబోధన కఠోర శ్రమతో క్రమశిక్షణతో అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అందుకునే లక్ష్యంగా ఉండాలి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించడమే కాకుండా నిర్దిష్ట ప్రణాళికను విద్యార్థులు చదువులో అలవ ర్చుకోవాలి. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి పిల్లలు నడవడిక విద్యాభ్యాసం ప్రతిరోజు గమనిస్తూ వారికి తోడుగా ఉండి మన పాఠశాల నుండి ప్రతి ఒక్క విద్యార్థి 100% మార్కులతో క్రమశిక్షణతో మెలగాలని రాష్ట్రంలో అగ్రస్థామిగా మన విద్యార్థులు పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నాను తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు హై స్కూల్ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధి

- పెదపాడు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు.
- పండగ వాతావరణంలో మెగా పిటిఎమ్.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

విద్యార్థుల పురోగతికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పెదపాడు హై స్కూల్ హెచ్ ఎం పి వెంకటేశ్వరరావు అన్నారు. పెదపాడు శ్రీ కాకరాల చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశం పండగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని నిర్ణయించిందన్నారు. దీనికి సమాజ భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. మెగా పిటిఎం లాంటి సమావేశాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఒక కీలక వేదికగా పనిచేస్తాయన్నారు. పిల్లలు బాగా చదవడానికి, వారి పురోగతి, ప్రవర్తన, సామాజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి పిటిఎంలు సహాయపడతాయన్నారు. ఇదే సమయంలో ఉపాధ్యాయులు పిల్లల ప్రయోజనాల కోసం తల్లిదండ్రుల సహకారాన్ని కోరడానికి ఇలాంటి సమావేశాలు వీలు కల్పిస్తాయి అన్నారు. పెదపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు బొప్పిడి కాశి బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకేరోజు మెగా పిటిఎం లు వేడుకగా నిర్వహించాలన్న ప్రభుత్వం నిర్ణయం అభినందనీయమన్నారు. మెగాపిటీఎంలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు వారధి లాంటివి అన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గుత్తా .అనిల్ మాట్లాడుతూవిద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి టీచర్లు తల్లిదండ్రులు కలిసి పనిచేయడానికి ఇలాంటి సమావేశాలు వలన వీలు కలుగుతుందన్నారు. అందరు కలిసి సమిష్టిగా విద్యార్థుల పురోభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ,గ్రామ పెద్దలు సహపంక్తి భోజనాలు చేశారు. మెగాపిటీఎం సందర్భంగా పాఠశాల ఆవరణ ను, తరగతి గదులను సౌందర్య వంతంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వడ్డాది సుబ్రహ్మణ్యం, ఇన్చార్జి ఎంపిడిఓ పి ఇందిరాగాంధీ, ఎంఈఓ సబ్బితి. నరసింహమూర్తి, గ్రామ పెద్దలు బొప్పన బాబ్జి, పెదపాడు ఏ ఎస్ ఐ ఎన్. గజపతిరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- పోస్టర్ని ఆవిష్కరించిన సి ఎన్ టి యు సి
- జనవరి 4 ఛలో విశాఖ పిలుపు
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా విశాఖపట్నంలో జరిగే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికను మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు విశాఖపట్నం కేంద్రంగా సిఐటియు జాతీయ మహాసభలు జరగనున్నాయని, ఈ 18వ మహాసభ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నో ప్లాస్టిక్ నినాదంతో నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇందులో భాగంగానే పర్యావరణ అనుకూల క్లాత్ బ్యానర్లు మాత్రమే ఉపయోగిస్తున్నామని తెలియజేశారు. ఈ మహాసభలలో ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, అసంఘటితరంగా కార్మికుల సామాజిక భద్రత, స్కీం వర్కర్ల సమస్యలపై, కనీస వేతనం 26వేలు సాధించేందుకు, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, ప్రజల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, మహిళల పని భద్రత అంశాలపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, ప్రజలను, కార్మికులను, రైతులను సమీకరించి దేశవ్యాప్త ఐక్య పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 21 వేల కార్మిక కుటుంబాలను నేరుగా కలిసి ఈ మహాసభల ప్రాముఖ్యతను వివరించి పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలిపారు. 2026 జనవరి 4వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ లో భారీ బహిరంగ సభకు కాకినాడ జిల్లా నుండి యావత్ కార్మిక వర్గం తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియ్ వర్కింగ్ కమిటీ సభ్యులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, శ్రీనివాస్, శేఖర్, భారతీ ప్రియ, మనఊరు మన భాధ్యత మేడిశెట్టి రాంబాబు, అంగన్వాడి సంఘం నాయకులు జ్యోతి, రమణమ్మ, జిల్లా కోశాధికారి వెంకటలక్ష్మి, రాణి, జిజిహెచ్ తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించండి

**-ఎంపీ హరీష్ బాలయోగి**

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీ లోని గడ్కరీ కార్యాలయంలో కలసి జిల్లాలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. రావులపాలెం నుంచి అమలాపురం వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన జాతీయ రహదారి రూపకల్పన పనులను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే యానాం - సుకరపాలెం వద్ద జాతీయ రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించాలని కోరారన్నారు. 216 ఏ. జాతీయ రహదారిలో జొన్నాడ మరియు ఇతర ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని మంత్రి గడ్కరీని కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

అక్రమార్కుల అండ చూసుకుని

## ప్రభుత్వ, ప్రజల భూములు ఎవరైనా ఆక్రమణలు చేస్తామంటే చూస్తూ ఉపేక్షించం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హెచ్చరిక



ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి

గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు పచ్చదనానికి సైతం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకే గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా నిర్వహిస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం పెదవేగి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం ఉదయం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక కూటమి నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన భూమిని కొందరు అన్యాక్రాంతం చేస్తూ ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు అనే అంశాన్ని స్థానికులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పెదవేగి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క భూమిని అన్యాక్రాంతం చేసి ఆక్రమించాలనే దురుద్దేశంతో ఎవరు ప్రయత్నించినా వాటిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని , దాతలు ఎంతో గొప్ప మనసుతో ప్రజలకు మేలు చేయాలని ఇచ్చి ఉన్నటువంటి స్థలాలను ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు చేపడతామని, అదే విధంగా దాతల కుటుంబ సభ్యులు ఎవరైనా తమ దాతల విగ్రహాల ఏర్పాటు శిలాఫలకాల ఏర్పాటుకు ముందుకు వస్తే ప్రభుత్వంతో మాట్లాడి అనుమతి మంజూరు చేయిస్తామని, ప్రతి ఏటా వారి జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించేలా కూడా చర్యలు చేపడతామని, అంతేతప్ప దాతలు ఎంతో గొప్ప మనసుతో ప్రజల కోసం ఇచ్చినటువంటి భూములను అక్రమార్కుల అండ చూసుకుని ఆక్రమణలకు పాల్పడతామంటే మాత్రం వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

అదే విధంగా గ్రామాల్లో ఉన్నటువంటి భూముల సమస్యల పరిష్కారానికి 22ఏ సమస్యల పరిష్కారానికి త్వరలోనే ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సత్సంబంధాలతో మెలగాలి

**మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ**



ప్రజాభూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బి హెచ్ ఆర్ ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా రంగ సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా మెగా పేటీఎం సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. . శుక్రవారం పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కాలేజ్ లో ఏర్పాటుచేసిన మెగాపిటియం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఫలాల జాతర మెగా పిటీఎం కార్యక్రమ స్ఫూర్తికి అనుగుణంగా విజయ వంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలతో నేర్చుకున్న పాటల పట్ల ఈ మేరకు అవగా హన కలిగి ఉన్నది ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సత్సం బంధాలు తో మెలగాలని సూచించారు. ప్రోగ్రెస్ రిపోర్టులపై ముఖా ముఖి చర్చలు అత్యంత ఫలప్రదంగా నిర్వహించారన్నారు. జూనియర్ కళాశాలలో మెగా పి టీ ఎం 3.0 నిర్వహించినట్లు తెలి పారు. మెగా పీటీఎం స్ఫూర్తికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అకడమిక్ గా విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులుపై ముఖాముఖి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో ఈ ఏడాది కొత్తగా మెగా పిటిఎం ప్రవేశ పెట్టారని, ఇందులో పిల్లలు పరీక్షలు ఎలా రాశారు వారు సాధించిన పురోగతి, పొందిన ఫలితాలు ఇవన్నీ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా మార్కులు తెలుసుకోవడమే కాకుండా పిల్లల విద్యాభి వృద్ధి, శారీరక ఆరోగ్యం, సామా జిక నైపుణ్యా లు, భావోద్వేగ నమతుల్యత, మేధో సామ ర్థ్యాలు, సైన్స్ ప్రయోగ సామర్థ్యాలు వంటివన్నీ నమోదుపై చర్చించార న్నారు. చిన్నారుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచ డంలో తల్లిదండ్రులు ఎలాంటి నహాయ నహకారాలు అం దించాలనే విషయాల పైన కూడా సుదీర్ఘంగా చర్చించారన్నారు. విద్యార్థుల ప్రగతి కార్డులు అందజేత విద్యార్థుల విషయ ప్రగతి సమగ్రాభివృద్ధి, పురోగతి విద్యా ర్థుల ప్రగతే లక్ష్యంగా ఆద్యంతం సమావే శాలు నిర్వహించారన్నారు. పిల్లల విద్యా విషయక ప్రగతి, వారి పురోభివృద్ధిపై మెగా పీటీఎం-3.0లో చర్చించామన్నారు. కొత్తగా ప్రవేశ పెట్టిన హెూలిస్టిక్ కార్డుల్లో పొందుప రిచిన పిల్లల విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగా లు, సైన్స్ ప్రయో గాల పరిస్థితి, క్రీడల్లో ప్రతిభ, మేధో సామర్థ్యాలు తదితర అంశా ల్లో సమగ్ర వికాసంపై సమా వేశంలో చర్చించనున్నారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంటింగ్, భాష, సైన్స్, గణిత సామర్థ్యాలపై చర్చలు నిర్వహించార న్నారు. మధ్యాహ్న బడి భోజనం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సమాజ అనుసంధానాన్ని మరింత బలపరిచేలా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమా ణాలను మెరుగుపరచడం, విద్యా ర్థుల వ్యక్తిగత వికాసం, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా నిర్వహించారన్నారు. విద్యార్థుల వ్యక్తిగత వికాసం, పాఠశాలల అభి వృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యాలను సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాలు, బోధన నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఉత్తమ వేదికగా ఉపయోగ పడిందన్నారు పేర్కొన్నారు. ప్రసంగిస్తూ మెగా పేరెంట్- టీచర్ మీట్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశా లల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్య కమిటీ చైర్మన్ సూర్య శ్రీమతి సూర్య భవాని. వైస్ చైర్మన్ కుమారి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఏ హువా తదితరు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. టిడిపి నాయకులు కొండేపూడి సూర్య ప్రకాష్ పాతగయ క్షేత్రం మాజీ చైర్మన్ టౌన్ ప్రెసిడెంట్ బొజ్జ సతీష్ కౌన్సిలర్. అల్లవరపు నగేష్ రాయుడు శ్రీనుబాబు సెక్రటరీ కురుపులు శ్రీను మాజీ వైస్ చైర్మన్ పిల్లి చిన్న ఏలేరు నీటి సంఘం అధ్యక్షులు సోం సత్తిబాబు స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ వరద సత్తిబాబు అద్దూరి శ్రీనునాలం స్వామి అప్పారావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం విద్యారంగంలో

## వినూత్నమైన సంస్కరణ అమలు చేస్తుంది

**తల్లికి వందనం పథకం అమలు చేయడమే కాకుండా విద్యార్థుల కోసం మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలను అందిస్తుంది...**

**పేరెంట్స్ మెగా మీటింగ్ ల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల మధ్య సత్సంబంధం ఏర్పడుతుంది....**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

ప్రజాభూమి ప్రతినిధి-ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన పేరెంట్స్ మెగా మీట్ కార్యక్రమానికి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్నమైన సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థికి ప్రభుత్వం 15 వేల రూపాయలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం, బ్యాగులు, పుస్తకాలు, యూనిఫామ్లు, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పేరెంట్స్ మెగా మీటింగ్ల ద్వారా ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి, పిల్లల విద్య ప్రగతిపై మరింత స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పిల్లల విద్యార్జన స్థాయి గురించి తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ప్రోగ్రెస్ కార్డులు అసెస్మెంట్ బుక్లెట్లు అందజేయడం ద్వారా విద్యార్థుల పురోగతిని తల్లిదండ్రులు సులభంగా తెలుసుకునేలా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే వారితో కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థి రామ్ సాకేత్.

**-విజేతకు పలువురు ప్రశంసలు.**

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

వైజాగ్ లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు ఫోర్త్ క్లాస్ చదువుతున్న పంపన రామసాయి సాకేత్ అనే విద్యార్థి అండర్ - 11 కేటగిరీలో కాటా, కుమిటే విభాగాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన సభలో రామ్ సాకేత్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, ప్రైమరీ స్కూల్ స్టాఫ్ అభినందించారు. రామ్ సాకేత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రావు, రమాదేవి ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## పెద్దనాపల్లిలో పలు శంకుస్థాపనలు

**ప్రారంభోత్సవములలో పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిదిగా శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దనాపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, కూటమి పార్టీ శ్రేణులకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెద్దనాపల్లి గ్రామము నుండి చిన్నింపేట జాతీయ రహదారి వరకూ రూ 1.35 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్ పనులకు. ఎమ్మెల్యే సత్యప్రభ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయుల గ్రామపంచాతీ నిధులతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యప్రభ, స్థానిక నాయకులు సమక్షంలో శంకుస్థాపన చేశారు. గ్రామంలో యం జి, ఎన్. ఆర్.



ఇ.జి. ఈ.ఎస్ 15 లక్షల రూపాయల నిధులతో నూతనముగా నిర్మించిన సి సి రోడ్ ను ప్రారంభించారు. స్థానిక ఆదియాధ్ర కాలనీలో రూ 75 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూటమి శ్రేణులు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృదే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు. ఎంపీటీసీ బుద్ధ సత్యవతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, సూతి భూరయ్య, పెంటకోట మోహన్, చిక్కాల లక్ష్మణరావు. పసల సూరిబాబు, అవసరాల సూర్య ప్రకాష్, రావు, దనేకుల భద్రరావు, అదృష్టదీపుడు, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, నూకతాటి ఈశ్వరుడు, ఎంపీడీవో రవికుమార్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, ఎమ్మార్వో.కే కుసరాజు, పలువురు అధికారులు కూటమి శ్రేణులు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వం విద్యారంగంలో వినూత్నమైన సంస్కరణ తెచ్చింది

- విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది....
- విద్యార్థులు తమ చదువుల పట్ల శ్రద్ధ వహించాలి..
- పెద్దనాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మెగాపేరెంట్స్ డేకి హాజరైన ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ 3.0 కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా శుక్రవారం పాల్గొన్నారు. ఆమె తో పాటు జనసేన నాయకులు మేడిశెట్టి బాబి, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కే. శ్రీనివాస రావు లు పాల్గొన్నారు. పెద్దనాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే సత్యప్రభను స్కౌట్, మార్చ్ తో ఘన స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీట్ లోఎమ్మెల్యే సత్యప్రభ స్థానిక నాయకులతోకలిసి పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటతోకార్యక్రమం ప్రారంభిచారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే పలు విషయాలు పట్ల అవగాహన ప్రదర్శన చేపట్టారు. గొల్లపల్లి బుజ్జి పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన క్రీడా దుస్తులను ఎమ్మెల్యే సత్యప్రభ విద్యార్థులకు అందజేశారు. ఐ సి డి ఎస్, సి డి పి ఓ పద్మావతి ఆధ్వర్యంలో చేపట్టిన చైల్డ్ మ్యారేజ్ పై అవగాహన కల్పిస్తూ ప్రమాణము చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని





కొనియాడారు. ప్రభుత పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. విద్యార్థులు తమ చదువుపై శ్రద్ధ వహిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం లో పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ తో పాటు కూటమి శ్రేణులు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ రవికుమార్ వర్మ, తాసిల్దార్ కే.కుసరాజు, డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, సిడిపిఓ పద్మావతి, సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు, ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సూతి భూరయ్య, లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, కొప్పుల బాబ్జి, శెట్టి చిన్న, సంకర సత్యనారాయణ, పలువురు కూటమ పార్టీ శ్రేణులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

భీమనపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశం. శ్రీ శిరంగు రంగనాయకమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భీమనపల్లి నందు ప్రధానోపాధ్యాయులు నూకల సత్యనారాయణ ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న ఆధ్వర్యంలో ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన ఆటోమేటిక్ లైట్ అలారం డస్ట్ బిన్ ప్రాజెక్ట్ స్పోర్ట్స్మెటీరియల్, విద్యార్థులు ప్రదర్శించిన సెల్ఫ్ డిఫెన్స్ కోర్స్ స్కిల్స్ ఆకట్టుకున్నాయి, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు సందర్శించి వీక్షించినారు సలాది సాయిరాం గ్రామ పెద్దలు మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాత్తులైన ఉపాధ్యా యులు ఉంటారని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మంచి ఉన్నస్థితికి వెళతారని ఆయన ఆకాంక్షించారు , ఎంపీటీసీ దేశం శెట్టి నాగరత్న కుమారి మాట్లాడుతూ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న సలాది వలీ బాబా,సాయిరాం లను అభినందించారు,ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన సలాది సాయిరాం ను కడి చెన్న బూనేశ్వరరావు తల్లిదండ్రులను రాయపరెడ్డి నాగులను ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు సత్కరించారు ,ఈ కార్యక్రమంలో శిరంగు సత్తిరాజు (బాబు) కంకటాల రామం, కోలపల్లి గోపి,ఆకేటి పెద్ద, మంచిమ్ బాబి, జంపన్ సుమనవర్మ, గొలకోటి తాతాజీ,అద్దంకి అమరే శ్వరరావు,గుర్లింక వెంకన్న బాబు, మంచెం బుజ్జి, యాళ్ల సత్తిబాబు,జంపన వెంకటరాజు, ఉపాధ్యా యులు నడింపల్లి పద్మనాభన్, కే నాగభాగ్యలక్ష్మి, కామన మధు, వేటూరి, ప్రసాద్, అనురాధ, రాజేశ్వరి, అనుపమ, జయలక్ష్మి, శ్రావణి, అనంతలక్ష్మి, బ్రెయిలీ, మూర్తి, ధర్మారావులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో జరుగుతున్న శ్రీ భక్తానేయ స్వామి ఊత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన కార్యక్రమం లో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరై స్వామి దర్శనం చేసుకుని పూజకార్యక్రమాల్లో పాల్గోన్నారు. ఈ సందర్భం లో ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ స్వాగతం పలికగా, అనంతరం అర్చకులు పెద్దింటి భార్గవ, శ్యామ్ శాలువా కప్పి వేద ఆశీర్వచనం తో సత్కరించారు. ఆలయ కమిటీ సొలస గాంధీ, విశ్వనాథన్, యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, స్థానిక డాక్టర్ దత్తాత్రేయులు, కూచిపూడి గణపతి, తాళ్లపూడి ఆర్.ఆర్.హాస్పిటల్ డాక్టర్ రవి కుమార్ రెడ్డి , నాయుడు హనుమంతరావు, కందుల నాగు, మాజీ ఎంపీపీ కొప్పాక కోటీనిస్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి స్కూల్లో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి/ సమనస నందు మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశం 3.0 ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ఎస్ఎంసి చైర్మన్ ఎలిపే ముత్యా లబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ప్రధానో పాధ్యాయుల వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా నియమితు లైన ఉప విద్యాశాఖాధి కారి గుబ్బల సూర్య ప్రకాశం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సమనస సర్పంచ్ పరమట శ్యామ్ వన్నె చింతలపూడి సర్పంచ్ నక్కా రాజారత్న నాగ వాణికృష్ణ , సమనస ఎంపీటీసీ ఉడుం రామ కృష్ణ, వన్నె చింతలపూడి ఎంపీటీసీ పరమట నాగమణి విష్ణు ప్రసాద్,మాజీ సర్పంచ్ పాలాటి బాలయోగి, సమనస ఉప సర్పంచ్ మామిళ్ళ పల్లి దొరబాబు కో ఆప్టేడ్ మెంబర్ స్పర్జన్ రాజు, ఎస్ఎంసి వైస్ చైర్ పర్సన్ వింజారపు పావని రూపా చూడా మణి,పరమట భీమామహేష్ నడింపల్లి ఉదయబాబు కుంచే వెంకటేశ్వరరావు కరెళ్ల జగదాంబ రమేష్ పరమట సురేష్,పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తు లు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమాన్ని అమలా పురం ఉప విద్యాశాఖాధికారి గుబ్బల సూర్య ప్రకాశం దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విలువలు విద్య గురించి విద్యా ర్థులు గుణవర్ధన్, లీలా లావణ్య, శశివదన చక్కగా ప్రసంగించి ఆహుతులను ఆకట్టు కున్నారు. ప్రభుత్వం వారు 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి అడబాల శ్రీనివాసరావు తల్లిదండ్రు లకు వివరించారు. మామిడిశెట్టి శ్రీనివాసరావు బాల్య వివాహాలకువ్యతిరేకంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలందరూ విద్యా ర్థులు శ్రద్ధగా చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. పాలాటి బాలయోగి పాఠశాలలో విద్యార్థులు అందరూ కూర్చోవడానికి వీలుగా 300 కుర్చీలు వితరణ చేస్తున్నట్లుగా సభాము ఖంగా ప్రకటించారు. పాఠశాలలో విద్యా ర్థులు, ఉపాధ్యా యులు కలిపి రూపొందించిన వివిధ ప్రాజెక్టులు ఆహుతులను ఆకట్టు కున్నాయి. ఇటీవల జరిగిన యస్ ఏ1 పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం చేశారు. పాఠశాల వ్యాయామోపాధ్యాయులు పి. విఘ్నేశ్వరుడు వారి సొంత డబ్బుతో అందరికీ మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.ఎన్ వి. సుబ్రహ్మ ణ్యం,బడుగు సత్యనారాయణ, రాజేశ్వరి, సీతారత్నం, విజయలక్ష్మి, శారద అడబాల శ్రీనివాస్, సూర్యచంద్రరావు, ఆకుల శ్రీను, ఓంకార్, కుమార్, మామిడిశెట్టి శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం దిగ్విజయంగా ముగిసి నందుకు ప్రధానోపాధ్యా యులు వారు సంతోషం వ్యక్తంచేశారు,

### ఆత్రేయపురం మండలంలో

## ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మెగా మీటింగ్ 3.0

ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట



ఆత్రేయపురం - మండలంలో 'మెగా పేరేంట్స్- టీచర్స్ సమావేశాలు అన్ని ప్రభుత్వ పాఠశాల ల్లో ఘనంగా జరిగాయని మండల విద్యాశాఖాధికారులు 1,2 పి.వరప్రసాద్, ఏ. సత్యనారాయణ తెలిపారు. మండలంలో 42 మండల పరిషత్ ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాలతో కలిపి 53 పాఠశాలల్లో నిర్వహించిన మెగా పి.టి.ఎం నకు తల్లిదండ్రులు ఉత్సాహకరంగా పాల్గొన్నారన్నారు. విద్యార్థి ప్రగతిపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పరస్పర చర్చ, పాఠశాలల్లో నిర్వహించబడుతున్న కార్య క్రమాలు, టి.ఎల్.ఎమ్ (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్), లైబ్రరీ పుస్తక ప్రదర్శన, జాదు ఫితార్ మెటీరియల్, ఐఎఫ్ పి ఎస్, ప్రదర్శన, వ్యాయామ విద్య, కరాటే మొదలైన అన్ని కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహించామన్నారు. ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలపై సంసిద్ధత, 100 రోజుల ప్రణాళిక, పాఠశాల ప్రగతి, ఇతర అనేక అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు నివేదించారన్నారు. తదుపరి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో తల్లిదండ్రుల మధ్యాహ్న భోజన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగానే అంకంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తా బత్తుల రాజు, గ్రామ పెద్దలు కుదప కృష్ణమూర్తి, డిప్యూటి తహసిల్దార్ రామ చంద్ర మూర్తి, డిప్యూటీ ఎం.పి.డి.వో. పి.వి.ఆర్.కె. రాజు, ఏ.వో. స్వరూప్, వ్యవసాయ శాఖాధికారి పట్టాభిరామయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ, ప్రమీల కుమారి, సూరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సి.ర్.ఎం.టీ.లు తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మాణం

- మంత్రి కందుల దుర్గేష్
- పెరవలి మండలం ముక్కామల గ్రామంలోని ఎస్.ఎన్.పి. జెడ్పీ హైస్కూల్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 3.0)లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులతో మంత్రి దుర్గేష్ ముఖాముఖి
- మెగా పీటీఎం సమావేశాలు నిర్వహించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన అద్భుతమని ప్రశంస
- విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన సమాజం సృష్టించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన సమాజం సృష్టించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని ముక్కామల గ్రామంలో ఉన్న ఎస్.ఎన్.పి. జెడ్పీ హైస్కూల్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం 3.0)లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వయంగా మంత్రి దుర్గేష్ మధ్యాహ్న భోజనం వడ్డించారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించి అభినందించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికనుగుణంగా ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రోగ్రెస్ కార్డులను చూసి విద్యార్థుల అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమవ్వాలో తెలుసుకొని సంబంధిత మార్గదర్శకత్వం అందించారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు రూపొందించిన చార్ట్ లను, ప్రయోగాలను పరిశీలించి ప్రశంసించారు. అనంతరం చిన్నారులతో కలిసి మంత్రి దుర్గేష్ సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. మెగా పేటీఎం 3.0లో భాగంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**విద్యావ్యవస్థలో వినూత్న ఆలోచనలు..విప్లవాత్మక సంస్కరణలకు నాంది:మంత్రి కందుల దుర్గేష్**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖకు పెద్దపీట వేశామన్నారు. పిల్లల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందింపజేసి తద్వారా వారిలో మానసిక వికాసంతో పాటు విద్యార్థుల అభిరుచులకనుగుణంగా వారికి తోడ్పాటు అందించే ఉద్దేశంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మధ్య అనుసంధానం కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచన నుండి పుట్టిన కార్యక్రమమే ఈ మెగా పీటీఎం 3.0 అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా పీటీఎం సమావేశాలు అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు నిర్వహించిన పీటీఎంలు విజయవంతం అయ్యాయన్నారు. అన్ని సబ్జెక్టుల్లో బేసిక్ పట్టు సాధించేలా బలమైన పునాది వేసే కార్యక్రమమిది అని తెలిపారు. పిల్లల చదువులు ఎలా సాగుతున్నాయి. తరగతి గదిలో, బడిలో వారి నడవడిక ఎలా ఉంది. ఇంట్లో ఎలా ఉంటున్నారు. వారి బంగారు భవిష్యత్తుకు ఏం చేస్తే, ఎలా చేస్తే బాగుంటుందో చర్చించేందుకు ఇది సరైన వేదిక అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. విద్యార్థులకు చదువుతో పాటే నైతిక విలువలు బోధించడం శుభ పరిణామమన్నారు. మొదటి తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు సైతం యూనిఫాంలు ఇచ్చామన్నారు. తద్వారా ఐకమత్యం, సారుప్యత, అందరూ సమానమేనన్న భావన పెరుగుతుందన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ ప్రవేశపెట్టామని వివరించారు. కుటుంబంలో అందరికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద రూ.15000 నగదు జమ చేస్తుందని తెలిపారు. తద్వారా ప్రభుత్వ బడుల్లో డ్రాపౌట్స్ సంఖ్య తగ్గి చేరికల శాతం పెరుగుతోందన్నారు. దీన్ని మొక్కుబడి కార్యక్రమంగా తీసుకోవద్దని అన్నారు. అందరూ కలిసి ఈ కార్యక్రమంలో నిమగ్నమై పనిచేస్తేనే కార్యక్రమ లక్ష్యం సాధించగలుగుతామన్నారు. కార్యక్రమాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకొని పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ప్రయత్నం పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.



**మాక్ అసెంబ్లీలో సత్తా చాటిన పమ్మి దీపికకు మంత్రి కందుల దుర్గేష్ అభినందన**

మెగా పేటీఎం కార్యక్రమంలో భాగంగా అతిథులకు స్వాగతం అంటూ నృత్యం చేసిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి కందుల దుర్గేష్ వారికి కళల్లో మరింత తోడ్పాటు అందించేందుకు సాంస్కృతిక శాఖ తరపున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామన్నారు.

అమరావతిలో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గం ఖండవల్లి జెడ్పీ హెచ్ ఎస్ లో చదువుతున్న పమ్మి దీపిక కు మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. మాక్ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా తనదైన శైలిలో సత్తా చాటినందుకు ప్రశంసించారు. సమాజంలో మార్పు కోసం భవిష్యత్ లో ప్రజాప్రతినిధిగా అవ్వాలనుకుంటే తమ ఆశీస్సులు ఉంటాయని దీవించారు.

**పెరవలి మండలం ముక్కామల గ్రామం అభివృద్ధికి సహకరిస్తాం:మంత్రి కందుల దుర్గేష్**

విద్యార్థులకు ఉపయోగపడేలా పెరవలి నుండి ముత్యాలవారిపాలెం వరకు రోడ్డు నిర్మించాలని పలువురు కోరారని, సంబంధిత రహదారిని ఇప్పటికే మంజూరుచేయించానని, టెండర్ల ప్రక్రియ సైతం పూర్తయిందని మంత్రి దుర్గేష్ వివరించారు. ముక్కామల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ లు నిర్మించాలన్న కోరికను త్వరలోనే నెరవేరుస్తానన్నారు. గ్రామ, మండల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన కలెక్టర్

- సమస్యలు తెలుసుకుంటూ రెండున్నర గంటల పాటు విద్యార్థులతో మమేకమైన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి.
- అన్నదేవరపేట హైస్కూల్ పేరెంట్ మీట్ కి, వేగేశ్వరపురం హైస్కూల్ భోజనానికి సంతృప్తి



**ప్రజా భూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మెగా పేరెంట్ మీట్ కు వచ్చిన కలెక్టర్ విద్యార్థులకు మంచి స్ఫూర్తి నింపారు. తాళ్లపూడి మండలం లోని మూడు స్కూల్స్ ను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మెగా పేరెంట్ మీట్ సందర్భన్గా సందర్శించారు. అన్నదేవరపేట హైస్కూల్ కి వచ్చిన కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ చదువు బాగా చెబుతున్నారా? అర్థమవుతుందా ? భోజనం బాగుంటుందా? ఏమైనా నాకు చెప్పాలని అనుకుంటున్నారా? అంటూ తాళ్లపూడి మండలానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులతో మమేకమై ఒక్క అన్నదేవరపేట అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ స్కూల్ నందు సుమారు రెండున్నర గంటల సేపు స్కూల్ మొత్తం పర్యవేక్షించారు. ఈ సందర్భంలో నవ్వుతు పలకరించిన జిల్లా కలెక్టర్‌తో విద్యార్థులు తో పాటు తండ్రులు సైతం ఎటువంటి బెరుకు లేకుండా సమస్యలను ఏకరువు పెట్టారు. టాయిలెట్స్ సమీపం లోనే మిడ్డేమీల్స్ పెట్టడం వల్ల వాసన వస్తోందని, ఎవరైనా అతిధులు వస్తేనే బ్లీచింగ్ జల్లుతారని, వాటర్ ట్యాంక్ కడగక పోవటం వల్ల గతం లో ఒక సారి ఇబ్బంది కలిగిందని, అటల్ తింకరింగ్ లాబ్ కి ప్రత్యేక పిరియాడ్ కేటాయించాలని వంటి సమస్యలు తెలపగా, మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయి, గేమ్స్ ఆడుకునే స్థలం లేదని, హిందీ టీచర్ లేక ఆ సబ్జక్ట్ లో డల్ గా వున్నదని, స్కూల్ నుండి బయట కు వెళ్లే సమయం లో ఆడపిల్లలు ను ఏడిపిస్తున్నారని తమ సమస్యల ను ఏకరువు పెట్టారు. కాగా పిల్లల తల్లి తండ్రులు మాట్లాడుతూ మొబైల్ లో హెూమ్ వర్క్ ఇవ్వటం వల్ల పిల్లలు చదవటం లేదని, గేమ్స్ చాటింగ్, చేస్తున్నారని తెలియ చేశారు. హైస్కూల్ మొత్తం తిరిగి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం బి.సి.కాలనీ లో స్కూల్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నదేవర పేట వచ్చిన జిల్లా కలెక్టర్ వచ్చే సమయానికి తల్లి తండ్రులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ఆ తరువాత వారి సంఖ్య పెరిగింది. తాళ్లపూడి మండలానికి వచ్చిన కలెక్టర్ ముందుగా, వేగేశ్వరపురం హైస్కూల్ కి వచ్చిన సంధర్భం లో పేరెంట్స్ మీటింగ్ కి తల్లి తండ్రులు హాజరు తక్కువగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేసి అన్నదేవరపేట వెళ్లి మరో సారి వచ్చి మిడ్డే మీల్స్ పంపిణీ పరిశీలించారు. పిల్లల తల్లి తండ్రులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో ఎస్. ఎస్.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి, ఎమ్ఇఓ 2 నెహ్రూ, ప్రధానోపాధ్యాయులు రాధిక, ఎం.ఈ.ఓ బాలమణి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు అల్లూరి విక్రమాదిత్య ముళ్ళపూడి శ్రీరామ చంద్ర మూర్తి, కూచిపూడి గణపతి, మానవతా అధ్యకులు శ్రీనివాస్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు రెడ్డి బాబును పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ, అమలాపు రంలోని కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఉప్పల గుప్తం మండలం సీనియర్ పాత్రికేయులు ఏ బి జె రెడ్డి బాబుని మరియు బ్రెయిన్ స్ట్రోక్ తో కిమ్స్ లో మాకే విజయ్ మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాత్రు చిన్న విజయ్ ను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ .అనురాధ వెంట కామనగరువు సర్పంచ్ నక్క చంద్రశేఖర్ , మోటూరి సత్యం కాపు అంబికా శ్రీను తదితరులున్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**



విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వధ్యేయంగా ఏపీ ప్రభుత్వం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 3.0ను (పి టి ఎం 3.0) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయత సమావేశం మెగా పిటిఎం 3.0. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రగతిని వారి తల్లిదండ్రుల సమక్షంలో తెలియపరిచారు, ప్రభుత్వం ఫిబ్రవరిలో జరగబోవు పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సంకల్పం ద్వారా విద్యార్థులకు ప్రణాళికను ఏర్పాటు చేసి ఆ ప్రణాళికను అనుసారం విద్యార్థులను పరీక్షలకు సిద్ధంగా తయారు చేస్తామనీ, స్కిల్ డెవలప్మెంట్ మాదకద్రవ్యాలు నివారణ గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్క తల్లి తండ్రి కూడా పిల్లలను ఇంటి వద్ద చదివించాలని, వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలని చెప్పారు. అనంతరం ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులకు వారి బంగారు భవిష్యత్తు గురించి ఉన్నతమైన సూచనలు ఇచ్చి నేటి బాలలే రేపటి పౌరులు పిల్లల జీవితాలను ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దడానికి ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయత సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం దని వారికి తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం హెచ్ ఈ సి విద్యార్థిని వి అమృత ఉపన్యాసానికి చెల్లించి ఆమె 20 కిలోమీటర్ల నుండి నడిచి వస్తున్న విషయం తెలుసుకున్న జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బొర్రా నరేష్ , జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆ విద్యార్థిని కి సైకిల్ బహుకరిస్తానని సభ ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షు లు బొర్రా నరేష్, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, ఎంపీపీ కారం లక్ష్మి , సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సుందరయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, పంకు సత్తిబాబు, జి లక్ష్మణ్, కమ్మచిచు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఎం చిన్నబాబు, తెలుగు అధ్యాపకులు శివప్రసాద్, అతిధి అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యం

- విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి.
- విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చిన మంత్రి నారా లోకేష్
- మెగా పేరెంట్స్ సమావేశంలో ఆర్డీవో అఖిల, మంత్రి తండ్రి సత్యం.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, మంత్రి తండ్రి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్లోనూ శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఇరువురు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో నిబంధనలు కఠినతరం చేసి విద్యార్థుల ప్రవర్తన పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి. వీర్రాఘవరెడ్డి, ఐ సి డి ఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మేడిశెట్టి శేషారావు, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య రంగాన్ని మరింత ప్రతిష్ట చేయడంతో పాటు

- విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది...
- విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి మెగా పేరెంట్స్ డే...
- పాఠశాల పరిసరాలను ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలి...
- కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



**ప్రజా భూమి ప్రతినిధి -కాకినాడ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పీటీఎం సమావేశాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం, కాకినాడ పట్టణం లోని శ్రీనగర్ బాలికల మున్సిపల్ పాఠశాలలో జరుగుతున్న మెగా పీటీఎం - 3.0 సమావేశాలకు అకస్మత్తుగా హాజరై సమావేశాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఉదయం నుంచి ప్రారంభమైన తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సమావేశాలు ఏ విధంగా నిర్వహించారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో తమ పిల్లల గురించి చర్చించిన వివరాలు, పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యత తదితర విషయాలను జిల్లా కలెక్టర్ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వరుసగా మూడోసారి ఈ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మెగా పీటీఎం సమావేశాలు సక్రమంగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా మంచి వాతావరణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈ మెగా తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగుతున్నాయన్నారు. కాకినాడ శ్రీనగర్ బాలికల పాఠశాలకు సంబంధించి తల్లిదండ్రుల నుంచి మంచి అభిప్రాయం వచ్చిందన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరి తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరై విద్యార్థుల యొక్క హెూలిస్టిక్ కార్డులు తీసుకుని ఆయా ఉపాధ్యాయులతో తమ పిల్లల కోసం చర్చించడం జరిగిందన్నారు. ఈరోజు ఉన్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనానం సిద్ధం చేశారన్నారు. పిల్లల ఇంటి వాతావరణం, పాఠశాల జీవితాన్ని మిళితం చేసే కీలకమైన సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త సంప్రదాయానికి నాంది పలికిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వం, అభిరుచులు, అలవాట్లు ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు మంచి అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్యార్థి దశ చాలా కీలకమైనదని, తల్లిదండ్రు లు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోకుండా కొంత మంది విద్యార్థులు చెడు సహవాసాలు, ముత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారన్నారు. ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం, పట్టుదలతో చదువుకున్న వారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా విద్యార్థుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర పాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఏ.ఐజాక్, శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యలక్ష్మి, పెరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఏ.గోవిందరావు, ఇతర సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు పొలంబడి ద్వారా ఖర్చులు ఆదా..

**-తర్లంపూడి పొలంబడిలో ఏఓ అశోక్.**



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

గ్రామల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులుచే నిర్వహిస్తున్న పొలంబడి క్షేత్ర దినోత్సవలో ప్రతీ రైతూ అధికారులు సూచించినట్లు నిబంధనలు పాటిస్తే ఖర్చులు తగ్గి సొమ్మును ఆదా చేసుకోవచ్చునని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో రైతులతో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. 14 వారాలు పాటు ప్రతి గురువారం నిర్వహించిన మేలైన యాజమాన్య పద్ధతులు పొలంబడి కార్యక్రమం ముగింపులో భాగంగా మండల వ్యవసాయ అధికారి అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ స్పందన తెలియజేస్తూ పొలంబడి ద్వారా ఎరువులు మరియు పురుగుమందులు ఖర్చులు సుమారు ఎకరాకు 5000 నుండి 6000 రూపాయల వరకు పెట్టుబడి ఆదా అయిందని, అలాగే పొలంబడి యొక్క విశిష్టతను మరియు ముఖ్య ఉద్దేశాన్ని రైతులే స్వయంగా వివరించారు. ఇటువంటి విస్తరణ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు మారుతున్న ఆహారపు అలవాట్లు అనుసరించి రైతులు కూడా వ్యవసాయంలో ఎరువులు మరియు పురుగు మందుల వాడకం తగ్గించి వ్యవసాయం చేయాలని వ్యవసాయ అధికారి వి. అశోక్ సూచించారు. ఈ కార్యక్రమంలో టి.మామిడాడ ఎంపీటీసి గొల్లపల్లి సింహాద్రి,ఏ ఈ ఓ లు ప్రశాంత్, శ్రీనివాస్ వర్మ, రైతులు వీరబోయిన వెంకట్రావు, పెంకే అప్పారావు, కొండమూరి భద్ర రావు, కొండమూరి నరేష్ వ్యవసాయ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లకు సెల్ఫ్ డిఫెన్స్ అవసరం

**- యువనాయకులు విక్రమాదిత్య**



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

స్కూల్స్ లో చదువుకునే ఆడపిల్లలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా సెల్ఫ్ డిఫెన్స్ అలవాటు చేసుకోవాలని, స్కూల్ లో కూడా వీటి శిక్షన ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మెగా పేరెంట్ మీట్ కొరకు మండలం లోని అన్నదేవరపేట అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ హైస్కూల్ కి విచ్చేసిన సందర్భం లో పాఠశాల ల్లో చదువుకునే విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు కలెక్టర్ కు సమస్యలు చెబుతూన్న నేపథ్యం లో అల్లరి మూకలు గురించి పిల్లలు మొబైల్ వినియోగం గురించి, చర్చ వచ్చింది. సమావేశం లొ పాల్గొన్న అల్లూరి మాట్లాడుతూ స్కూల్ నుంచి ఇంటికి, ఇంటి నుండి స్కూల్ కి వచ్చేటప్పుడు ఇబ్బందులు తొలగించుకొనేందుకు కరాటే వంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షన్ కల్గివుండాలని, మొబైల్ వల్ల పిల్లతో ఇబ్బందులు గురించి ప్రస్తావించిన నేపథ్యం లో ఉపద్యాయులతో పాటు తల్లి తండ్రులు పర్యవేక్షణ ఉండాలని అల్లూరి తన అభిప్రాయాన్ని, సూచనను వెల్లడించారు.

## కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంనీ ప్రారంభించా రు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని, కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రేఖపల్లి గ్రామపంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు అన్నారు. ఈసందర్భంగా మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేయాలని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, ప్రస్తుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ సంతకాల కార్యక్రమం చేయడం జరుగుతుందని, వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఆర్టి. ఐ. విభాగం జిల్లా అధ్యక్షులు బోడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, మండల నాయకులు కాపారపు ఉమామహేశ్వరరావు, చీమల కాంతారావు, మోడెమ్ నరేష్, ముత్యాల జయరాజు, సోడి చిరంజీవి, రేవు పోసి, రేఖపల్లి అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు మాచర్ల రిషి, పెరుమల వేణు, మేడిపల్లి ముత్యాలరావు, పలివెల నాగేశ్వరరావు, మాచర్ల వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## పితానివారి పాలెం ప్రాథమిక పాఠశాల తల్లిదండ్రుల సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**విద్యా ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**
**మహేష్ కుమార్ రావిరాల**
**ప్రజాభూమిప్రతినిధి,అమలాపురం**

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పితాని వారిపాలెం నందు జరిగిన తల్లితండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం 3.0 నకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సత్యప్రియ ఉపాధ్యాయురాలు అయితా బత్తుల రోజా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై విద్యార్థుల హోలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి విద్యార్థుల వ్యక్తిగత ప్రగతిని విశ్లేషించారు. ప్రభుత్వం నూతనంగా సమాధాన పత్రాల స్థానంలో రూపొందించిన అసెస్మెంట్ బుక్లెట్లు పరిశీలించి విద్యార్థులలో సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## పదవుల్లో ఉన్న నాయకులు కాకినాడ జిల్లా కోసం రాజీనామా చేయాలి.

**అఖిల పక్ష జేఏసీ డిమాండ్.**
**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**



రామచంద్రపురం నియోజకవర్గం లో కే. గంగవరం ,రామచంద్రపురం మండలాలను కాకినాడ జిల్లాలో కలిపేందుకు పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు తక్షణం రాజీనామా చేయాలని అఖిల పక్ష జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారంరామచంద్రపురం స్థానిక చెలికాని రామారావు స్మారక భవనంలో రామచంద్రపురం నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ, రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్‌రావు, సీపీఐ టౌన్ కార్యదర్శి పి. రాము, శారద, సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా ప్రజాభిమానంతో పిల్లి సుభాష్ చంద్రబోస్ రాజ్యసభ సభ్యత్వం పొంది, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మంత్రి పదవి సంపాదించి, తోట త్రిమూర్తులు ఎమ్మెల్సీ పదవి పొంది, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఈ ప్రజాభిమానంతోనే వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్యే అయి అనంతరం మంత్రి అయి చరిత్ర సృష్టించారన్నారు . అయితే వీరంతా నియోజకవర్గ ప్రజల ఆశలపై నీళ్లు చల్లి, కాకినాడ జిల్లాను దూరం చేశారని అఖిలపక్ష జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది. ఐదు నెలలుగా కాకినాడ జిల్లా కోసం ప్రజల పక్షాన జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నప్పటికీ ఈరోజు వరకు పదవుల్లో ఉన్న ఒక్క నాయకుడు కూడా నోరు మెదపకపోవడం విచారకరమని దుయ్యబట్టారు .ఈ నలుగురు నాయకులు ప్రజల అభిమానం కూడగట్టుకుని వివిధ పదవులతో ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఈ సందర్భంగా జేఏసీ గుర్తు చేసింది. కానీ అందుకు విరుద్ధంగా వీరు ప్రజల మేలును మర్చిపోయి మౌన వ్రతం పట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. కాకినాడ జిల్లాను అందకుండా ప్రజలకు దూరం చేశారని,ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని జేఏసీ నేతలు ధ్వజమెత్తారు.ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని, ప్రభుత్వం ఈ నెల 30 వరకు అభ్యంతరాలు తెలియజేయాలని గడువు ఇచ్చిందని, కాబట్టి ఈనాయకులు వారి పదవులకు రాజీనామా చేసి కాకినాడ జిల్లా సాధన కోసం ప్రజల్లోకి రావాలని జేఏసీ సభ్యులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే స్థానిక ఎన్నికల్లోను, ఆపై వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోను చిరునామా లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఈ విషయాన్ని గుర్తించుకోవాలని జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు కాలేజీలో మెగా పేరెంట్స్ మీట్

**విద్యార్థులకు పలు సూచనలు సలహాలు.**
**కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి**



ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాజులూరులో ప్రభుత్వ సూచనలు మేరకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఒక ఉత్సవంలా కొనసాగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, మాజీ ఎపిపి యాళ్ళ కృష్ణారావు, కాజులూరు సొసైటీ అధ్యక్షులు కేరళ వెంకటరమణ,బి. జె. పి. నాయకులు దూడల శంకర నారాయణ, జనసేన పోడిశెట్టి శ్రీను, టి.డి.పి నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అధ్యాపకులు విద్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం వేలాది కోట్ల రూపాయలు పలు పథకాలు ద్వారా ఖర్చుపెడుతుందని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రోత్సాహించాలని అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలను కళాశాలకు సక్రమంగా పంపిస్తామని ప్రతిజ్ఞ చేసారు.

## మునిపల్లి స్కూల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి**

ఉప్పలగుప్తం మండలంలో మునిపల్లి కోటగట్టు ప్రైమరీ స్కూల్లో పేరెంట్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్రం శెట్టి రామచంద్ర రావు, మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు పిల్లలకు చక్కని బోధన అందిస్తున్నారని తెలిపారు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పంద రాజేష్, పి ఎం సి కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీ దుర్గ ఎంపీటీసీ సాదే శ్రీను వానరావు, వార్డ్ మెంబర్ ధోనిపాటి మీరా సాహెబ్ హెడ్మాస్టర్ నూకల గురు ప్రసాద్ టీచర్ శిరీషా తదితరులు పాల్గొన్నారు ,

## విద్యార్థులు చదువులో సక్తిని పెంచుకోవాలి

**ప్రజాభూమి, వి.ఆర్.పురం.**



విద్యార్థులు చదువులో ఆసక్తిని పెంచుకోవాలని, నూతన ప్రయోగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, వడ్డిగూడెం పాఠశాల చైర్మన్ సురేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎం.పి యు.పి.ఎస్ లో మెగా పీటీఎం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేసి, అనంతరం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆహ్వానించడానికి స్వయంగా ఆహ్వాన పత్రికలు తయారు చేయడం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం స్కూల్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ సమాజం మనకు ఎంతో ఉన్నతమైన స్థానాన్ని విద్యా దశ నుంచే కల్పిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ మంచి నడవడిక నేర్చుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలను ఏర్పాటు చేస్తుందని, ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు, మంచి అవగాహన ఏర్పడుతుందని అన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లల చదువు పట్ల శ్రద్ధ తీసుకొని వారిని ఉన్నత స్థానాలకు చేరుకునేలా ఇంటి దగ్గర శిక్షణ ఇవ్వాలని, అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల స్నేహభావంతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం వెంకటరమణ, అనూష, ఉమాదేవి, రవి, కామేష్, బాలు, వెంకట్ రాజ్, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల లో ఘనంగా జరిగిన తల్లి తండ్రుల ఆత్మీయ సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి ఎటపాక**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లిపాక నందు తల్లితండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.కళాశాల పురోగతి, విద్యార్థుల విద్యా అభివృద్ధి ప్రమాణాలు. తల్లితండ్రుల బాధ్యత తదితర అంశాలను కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగుల్ మీరా మరియు కళాశాల సివిక్స్ అధ్యాపకులు తుర్రం జనార్ధన్ తెలియ జేశారు..కళాశాల విద్యార్థులు తల్లితండ్రులు మాట్లాడుతూ ఈ కళాశాలలో అధ్యాపకులు చక్కటి బోధనా పద్ధతులు కలిగి అన్ని పాఠాలు చక్కగా చెప్తున్నారని, స్టడీ హావర్స్ లో బాగా చదివిస్తున్నారని, కావున అందరూ సమిష్టి కృషి తో మంచి ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగులమీరా , సిబ్బంది , తల్లితండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పేది రక్తదానం.

**రక్తదాతలకు అభినందనలు**
**బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు.**
**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి .**



కులం మతం అనే తారతమ్యం లేకుండా ఒకే రంగులో ఉండి మనుషులు అంతా ఒక్క టేనని రక్తం చెబుతుందని, నువ్వు దానం చేసే కొద్దిపాటి రక్తం ఇంకొకరికి ప్రాణ దాన మవుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి పేర్కొన్నారు.ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణం ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు లో రామచంద్రపురం, కొమరపాలెం,హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సిబ్బంది 12 మంది రక్త దానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన తొగరుమూర్తి మాట్లాడుతూ ఇంతటి గొప్ప పుణ్య కార్యక్రమాన్ని చేస్తున్న బ్యాంకు సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని, బాధితుల బాధలు, ఇబ్బందులను చూసి స్పందించి రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు.కీర్తి కోసం కానీ డబ్బు కోసం కానీ వీసమంతైన ఆశ లేని వ్యక్తికి మాత్రమే రక్తదానం సాధ్యమవుతుందని మూర్తి తెలిపారు.గత ఆదివారం ఆర్టోస్ ఫ్యాక్టరీ కార్మికులు పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కేతా రామలక్ష్మి,చప్పిడి సత్యవతి,నీల సుజాతలకు రక్తదానం చేసి ఆదుకున్నారని తెలిపారు.రామచంద్రపురం నియోజవర్గ యువతీ యువకులు వీరందరినీ స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని తొగరు మూర్తి పిలుపునిచ్చారు.అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు,షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ గవర శ్రీనివాస్, అనిల్, గుత్తుల ధర్మ, పులిశెట్టి భాను,నాని ఏరియా హాస్పిటల్ చంటి పిల్లల డాక్టర్ చక్రధర్, టెక్నీషియన్స్ వాసు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0



**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

రావులపాలెం - రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశాలతో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుండి 11 ఐటమ్స్ లో ఆర్డర్ ప్రకారం మా తెలుగు తల్లికి వందన గేయంతో ప్రారంభమై వందన సమర్పణతో ముగిసినది. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి చేయడం ద్వారా కార్యక్రమం ముగిసినదని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు సతీష్ రాజు పాల్గొని గురువుల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కొరకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ మధ్యాహ్నం భోజన పథకం ఉచిత పాఠ్యపుస్తకాలు, రికార్డులు ఉచితంగా అందజేస్తున్నారని, కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా కష్టపడి చదివి కాలేజీకి, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవడానికి కృషి చేయాలని దానితోపాటు మీరు కూడా ఉన్నతి స్థితిలో ఉండి మీ కుటుంబాలు పైకి ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కళాశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ యొక్క వినియోగం మంచి అంశాలు కన్నా చెడు అంశాలు మీద ఎక్కువ ప్రభావం చూపుతుందని తెలిపారు. దాని తక్కువగా వాడాలని పేరెంట్స్ కు తెలియజేయడం జరిగింది. అనంతరం కళాశాలలో మార్కులు అధికం గా వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అబ్జర్వర్స్ రావులపాలెం డిప్యూటీ తహశీల్దార్ నందుల శ్రీనివాస్, కాలేజీ సి డి సి మెంబర్స్ కొవ్వూరి వెంకటరెడ్డి, పెట్చేటి చిన్నారావు, దుల్ల వెంకటేశ్వర్లు,డిగ్రీ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సారెడ్డి, టీడీపీనాయకులు గుత్తుల పట్టాభి రామారావు, వెలగల శ్రీనివాసరెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, ప దాల బుల్లి కొండారెడ్డి, సాధనాల శ్రీనివాస్, తదితరులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పిటిఎం కార్యక్రమం

**విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో మెగా బీటీఎంలో ఏర్పాటు చేయడం జరిగింది..**
**కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్**
**ప్రజాభూమి కిర్లంపూడి**



మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడుతుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా మెగా పిటిఎం 3.%వా% సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణి కుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ గుడాల శ్రీ లత రాంబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కలసి తమ విద్యార్థుల ప్రగతి,ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,జగ్గంపేట జనసేన పార్టీ



ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్,ఎంపీపీ తోట రవి,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు విచ్చేసారు.వారికి ముందుగా ఎన్సిసి విద్యార్థులు స్వాగతం పలికారు.అనంతరం సభలో పాల్గొన్నారు.విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలు,ఆర్ట్ గ్యాలరీ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నయోజకవర్గంలోనే కిర్లంపూడి హైస్కూల్ ప్రత్యేకమైనదన్నారు.కిర్లంపూడిలో చాలా ప్రైవేటు స్కూల్స్ ఉన్నప్పటికీ ఈ హైస్కూల్లో సుమారుగా 700 మంది విద్యార్థులు చదవడం గొప్ప శుభ పరిణామని వారన్నారు.విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెగా పీటీఎం 3.0 కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య,ఆరోగ్యం ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవోలు టి జోసెఫ్,చిన్నారావు,స్కూల్ చైర్మన్ ఆళ్ల వీర వెంకట సత్యనారాయణ (బాబులు),కిర్లంపూడి,వీరవరం సొసైటీ అధ్యక్షులు కుర్ల చిన్నబాబు,తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు,భూపాలపట్నం ప్రసాద్, సీనియర్ నాయకులు తూము కుమార్,కాళ్ళ వెంకటేష్,గౌతు చిన్నా,యల్లపుదొరబాబు,శరకణం రాజబాబు,గంధం ప్రభాకర్,దాడి చిన్నబుజ్జి,రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ఎస్‌రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ నాచురల్ థ్రిల్లర్ ‘శంబాల’.



**- అందరినీ ఆకట్టుకునే కంటెంట్ ఇది**
**- 25న రిలీజ్ కాబోతున్న ‘శంబాల’**
**- పాత్రికేయ సమావేశంలో కథానాయకుడు ఆది సాయికుమార్, కథానాయిక అర్చన అయ్యర్**
**ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

శంబాల సినిమా డిఫరెంట్ కథతో తెరకెక్కిందని హీరో ఆది సాయికుమార్ పేర్కొన్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా శుక్రవారం స్థానిక ఎఫ్ కేఫ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆది సాయికుమార్ మాట్లాడుతూ సైన్స్, మూఢనమ్మకాల నేపథ్యంలో శంబాల సినిమా రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కేరెక్టర్ ప్రత్యేకంగా ఉంటుందని, అంతా చాలా కష్టపడి పనిచేసినట్లు వివరించారు. శంబాల అనే రహస్యమైన ప్రాంతంలో ఏమి జరిగిందన్న కథను దర్శకుడు యుగంధర్ మునీ చాలా ఆసక్తికరంగా తెరకెక్కించారని చెప్పారు. సినిమా చూసిన ప్రతిఒక్క ప్రేక్షకుడు డిఫరెంట్ మూవీని చూశామన్న సంతృప్తిని వ్యక్తం చేస్తారన్నారు. ఈనెల 25 ప్రేక్షకుల ముందుకు వస్తున్నామని, తమను ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరారు. తెలుగుతో పాటు తమిళం, హిందీలో కూడా పెద్దఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. హీరోయిన అర్చన అయ్యర్ మాట్లాడుతూ శంబాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. ఇప్పటికే ట్రైలర్‌కు మంచి ఆదరణ లభించిందన్నారు. శంబాల ఉత్కంఠతో పాటు, ప్రేక్షకులను కొద్దిగా భయపెడుతుందన్నారు. శివ, ఇంద్రనీల్‌లు మాట్లాడుతూ ఇందులో ప్రతి ఒక్క కేరెక్టర్‌కు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆది సాయికుమార్‌కు ఇది ఒక బిగ్ హిట్ అవుతుందన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చి సినిమా వీక్షించాలని కోరారు. ఎవ్వరినీ ఈ సినిమా నిరాశపరచకూడదని హీరో ఆది సాయికుమార్ నమ్మకంగా చెప్పారు. ఆయన కథానాయకుడిగా నటించిన సూపర్ నాచురల్ థ్రిల్లర్ ‘శంబాల’. ‘ఎ మిస్టికల్ వరల్డ్’ ఉపశీర్షిక. ఈ చిత్రాన్ని రాజశేఖర్ అన్నాభిమోజు, మహిందర్ రెడ్డిలు నిర్మించగా శ్రీచరణ్ సంగీతాన్ని అందించాన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకే మెగా పేరెంట్స్ డే...

**టిడిపి యువ నాయకుడు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ.**
**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో యువనాయకులు బోధిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి సూచనలు మేరకు 18వ వార్డు పరిధిలో గల అంబేద్కర్నగర్ ఎం పి పి పాఠశాల 20వ వార్డు చైతన్యకాలనీ గల ఎం పి పి పాఠశాల నందు శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ సమావేశనికి హాజరైయ్యారు.అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ ఉన్నత పాఠశాల లల్లో కూడా వీరు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా బోదిరెడ్డి గోపాల కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితి చేరెందుకు అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయలు విద్యార్థుల తల్లి దండ్రులు కలసి విద్యార్థుల ప్రగతి కి అవసమైన సలహాలు సూచన లు తీసుకొని భవిష్యత్తు ప్రామాణికలు రూపొందించేదుకు ఎంతో ప్రయోజనం కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పిల్లలు తల్లితండ్రులు అధికారులు ప్రజా ప్రతినిధులుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సెలర్ యండగుండి నాగబాబు ఒకటవ వ వార్డు కౌన్సెలర్ రాయుడు చిన్న , గెద్ద అప్పన్న, శశి స్వామి, గెద్దాడ రాంబాబు, శ్రీను రాజుబాబు, గుడతా రాజు, నాగేశ్వరావు, కాశీ తదితరులు కూటమి నాయకులు పాలుగునడం జరిగింది.

## పిల్లలు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



స్కూల్ లో చదువుతున్న పిల్లల చదువు పట్ల ఉపాధ్యాయులు తో పాటు తల్లి తండ్రులు కూడా భాధ్యత వహించాలని టీడీపీ నాయకులు మాజీ ఎంపిటిసి రేకపల్లి ముత్యాలరావు పేర్కొన్నారు. స్కూల్ లో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భన్గా మాట్లాడుతూ, విద్య సంస్థల్లో పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాల్లో భాగంగా రావూరుపాడు , పాఠశాల నుండి వచ్చిన తరువాత పిల్లల ను స్కూల్లో చెప్పిన చదువు కోసం ఆరా తీయాలని అన్నారు. ఈ సందర్భన్గా కేకు కట్ చేయించారు. పాఠశాల ఉపాధ్యాయులు యు.రామకృష్ణ, వి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## పొడగట్లపల్లిలో ఘనంగా మెగా పేటియం కార్యక్రమం

**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**



రావులపాలెం - రావులపాలెం మండలం పొడగట్లపల్లి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్ అధ్యక్షతన, ప్రత్యేక అధికారి హౌసింగ్ ఏఈ ఎస్. జేజిబాబు పర్యవేక్షణలో, ఎస్ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు %-%ఉపాధ్యాయుల సమన్వయం అయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాతలని తెలిపారు.పిల్లల విద్య, ప్రవర్తన, ప్రగతిపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైతే ఉత్తమ ఫలితాలు సాధించ గలరన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.సత్రం చైర్మన్ గోపిశెట్టి సత్తిపండు, ఎంపిటిసి సఖినాల నాగజ్యోతి గణపతి, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ది

## నార్కెడిమిల్లిలో పచ్చళ్ళ తయారీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.**

ఆత్రేయపురం - మండలంలోని డ్వాక్రా సంఘ మహిళలు నిర్వహిస్తున్న ప్రజాప్రియ పచ్చళ్ళ తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పరిశీలించారు. నార్కేడిమిల్లి గ్రామంలో జరిగిన ఈ సందర్శనలో ఆయన మాట్లాడుతూ, మహిళలకు నాణ్యమైన ముడి పదార్థాలు ఉపయోగించి పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ పచ్చళ్ళు తయారు చేయాలని సూచించారు. సీజన్‌లో లభించే మామిడికాయలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం, సరఫరాదారులతో స్థిరమైన లావాదేవీలు నిర్వహించడం, ప్యాకేజింగ్ %-% లేబెలింగ్‌లో తయారీ తేదీ, గడువు, పదార్థాలు, పోషక విలువలు చట్ట ప్రకారం పొందుపరచాలని సూచించారు. బిల్లులు, ఖాతాలు, రికార్డులు పక్కాగా నిర్వహించి బ్యాంకు రుణాలు, సబ్సిడీలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రైతు బజార్లు వంటి ప్రాంతాల్లో విక్రయాలు విస్తరించాలన్నారు. గ్రామీణ మహిళలకు స్వయం సమృద్ధి, స్థిరమైన ఆదాయానికి ఈ పరిశ్రమ దోహదం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి. శ్రీకర్, ఏపీఎం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమందోమల నివారణకు చర్యలు.



**ప్రతి శుక్రవారం నీళ్లు పారబోసి శుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన**
**మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు**
**ప్రజా భూమి ఒంటిమిట్ట**

అట్లూరు మండలం క్రాస్‌రోడ్డు ప్రాంతంలో 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని మండల వైద్యాధికారిణి డాక్టర్ హమీదా బేగం ఆధ్వర్యంలో, సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు సమక్షంలో నిర్వహించారు. దోమల కారణంగా వస్తున్న జ్వరాల నివారణకు శుభ్రత అత్యంత ముఖ్యమని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ, "ప్రతి శుక్రవారం ప్రతి ఇంటిలో 'ఫ్రైడే డ్రైడే'ను కచ్చితంగా పాటిస్తే దోమల పెరుగుదల పూర్తిగా నియంత్రించవచ్చు. తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి ప్రమాదకర జ్వరాల నుండి మన కుటుంబాలను కాపాడుకోవచ్చు" అని తెలిపారు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడటం దోమల నివారణలో అత్యంత కీలకమని ఆయన వివరించారు. దీనిలో భాగంగా తొట్లు, డ్రములు, వాటర్ ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిని ప్రతి శుక్రవారం పూర్తిగా పారబోసి కొద్దిసేపు ఆరనివ్వాలని సూచించారు. అలా చేయడం ద్వారా దోమలు గుడ్లు పెట్టే అవకాశం లేకుండా, లార్వా ఉత్పత్తి నివారించవచ్చని చెప్పారు అలాగే పూలకుండీలు, వాటర్ కూలర్లు, కొబ్బరి బొండాలు, పనికిరాని టైర్లు ఇలా నీరు నిల్వ ఉండే ప్రతి వస్తువులో నీరు నిల్వ లేకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. నీటి నిల్వల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను నియంత్రించడానికి ప్రజల సహకారం కీలకమని సూచించారు వ్యక్తిగత మరియు శారీరక శుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, శుభ్రతే ఆరోగ్యానికి పునాది అని ఇండ్ల సుబ్బరాయుడు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పద్మావతి, ఏఎన్ఎం చెన్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వైద్య విభాగం సూచించింది.

## ఘనంగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం

**ప్రజాభూమి, పులివెందుల టౌన్**



పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామం లోని జడ్పీహెచ్ఎస్,ఎంపీపీ ఎస్ పాఠశాలలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యా యులు వెంకట నాయుడు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి ల పర్యవేక్షణ లొ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం నకు అచ్చవెల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి రమీజ ఎస్ ఎమ్ సి చైర్మన్లు షరీఫ్, మంజుల,పంచాయతీ సెక్రటరీ శ్రీమతి జ్యోతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు సూర్యుడు నాయక్, శ్రీనివాసులు, బాలయ్య, నాగరాజు నాయక్, విజయలక్ష్మి,జార్జ్ విద్యార్థులు, పాల్గొన్నారు.ముందుగా తల్లిదండ్రులను విద్యార్థు లు పూలను చల్లుకుంటూ పాఠశాలలోనికి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు వెంకట నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాలలు బలమైన పునాదులు వేస్తున్నాయని,విద్యార్థుల పురోగతి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో కృషి చేయాలని సూచిం చారు.10 వ తరగతి పిల్లలకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పిల్లలను ప్రతిరోజూ ఉదయం 8గంటలకు పాఠశాలకు పంపాలని సాయంత్రం 5వరకు క్లాసులు ఉంటాయని, అలాగే తల్లిదండ్రులు గా మీరు భాద్యత తీసుకొని వారిని ఇంటిదగ్గర చదివించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులు చక్కటి రంగవల్లులు వేసి వాటిని వివిధ రకాల పూలతో అలంకరించారు.?ఉపాధ్యా యులు రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర లు మాట్లాడుతూప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత పెరుగుతుం దని, ఈ విషయంలో తల్లిదండ్రులు,పిల్లలను జాగ్ర త్తగా గమనించాలని హితవు పలికారు. కార్యక్ర మంలో చివరిగా విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు అందరూ సహపంక్తి గా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం ని తినడం జరిగింది.


## ప్రముఖ పారిశ్రామికవేత్త వైయస్ ప్రకాష్ రెడ్డి భవన నిర్మాణం కోసం 50,000 రూ. విరాళం



**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త వైయస్ ప్రకాష్ రెడ్డి రాజును పిలిపించి 50వేల రూపాయలు విరాళం మొత్తాన్ని ఆయన నివాసం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు, అలాగే అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం), విద్య, వైద్య, పర్యావరణ సంరక్షణ రంగాలలోనూ విశిష్ట సేవలకు,స్నేహిత అమృత హస్తం సేవ విస్తృతికి భవన సముదా యం అవసరం ఎంతైనా ఉందని అందుకు నా వంతు బాధ్యత గా ప్రస్తుతం ఈ విరాళం అందజేస్తు న్నాను అని, భవిష్యత్ లో ఈ సంస్థ కి మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం లో భాగస్వాములు వైయస్ ప్రకాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్స్ కి అనుసంధానంగా స్మార్ట్ ఫామ్స్




**ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్**
**ప్రజా భూమి తొండూరు**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రలైజ్ స్మార్ట్ కిచెన్స్ కి నాణ్యమైన రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను ఆకుకూరలను నిత్యం సరఫరా చేయడానికి గల సాధ్యాసాధ్యాలను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు శుక్రవారం ఆయన తొండూరు మండలం లోని తొండూరు, బూచుపల్లి, బోడివారి పల్లె ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన న్యూట్రిషన్ తో కూడిన ఆహారాన్ని అందించడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులను సెంట్రలైజ్ స్మార్ట్ కిచెన్స్ కి అందిస్తామని రైతులకు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి భరత్, ఎన్ఎఫ్ఏ సిబ్బంది రైతు శాస్త్రవేత్తలు, ఐ సి ఆర్ పి లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## గాంధీ నగర్ హై స్కూల్ లో ఘనముగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**ప్రజాభూమి,కడప సిటీ**



గురువారం నాడు కడప నగ రంలోని గాంధీనగర్ హై స్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ప్రభుత్వ వి ప్,కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ మే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. పిల్లల ఆటపాటలు ఆకట్టుకున్నాయి అన్నారు.వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేసి,వారి ని అభినందించారు. విద్యార్థు లను ప్రోత్సహించడంలో తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల పా త్ర కీలకమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ, స్కూల్ హెడ్మాస్టర్,స్కూల్ చై ర్మన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర టిడిపి అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉస్మాన్, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు లోమడ చంద్రమోహన్ రెడ్డి, విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులకు శంకుస్థాపనన చేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

**రాజోలు, ప్రజాభూమి ప్రతినిధి.**



1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ మంచినీటి సరఫరాలో భాగంగా రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ రాజోలు మరియు గుడిమెల్లంక గ్రామాలలో పలు వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేశారు. రాజోలు గ్రామం నందు మట్టపర్తి కాలవగట్టు వినాయకుని గుడి వంతెన వద్ద 40 వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేశారు.తదుపరి అదే గ్రామం నందు ఓల్డ్ బస్టాండ్ పెద్దింట్లమ్మ టెంపుల్ వద్ద 40 వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేశారు.అనంతరం గుడిమెల్లంక గ్రామం శాంతినగర్ నందు 30 వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేశారు. తదుపరి అదే గ్రామంలో మర్రిపేట కాలనీ నందు 30 వాటర్ ట్యాంకునకు, మూలపోడు ప్రాథమిక పాఠశాల వద్ద 20 వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రతి రోజు స్వచ్ఛమైన నీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తీరప్రాంత గ్రామాల్లో నేటికి కూడా మంచి నీటి కష్టాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని అన్నారు. ఆ సమస్యలు అన్ని ఒక్కొక్కటిగా తొలగించి ప్రతి ఇంటికి కుళాయి మంచినీరు అందించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు.1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ మంచినీటి సరఫరాలో భాగంగా రాజోలు నియోజకవర్గంలో అనేక వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వాటన్నిటిని త్వరలోనే ప్రారంభించుకొని సమృద్ధిగా ప్రతి ఇంటికి నీరు అందిస్తాం అని అన్నారు.మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అసమర్థత వల్లే రైతుల ఆత్మహత్యలు



**సినిమా టికెట్లకిచ్చే మద్దతు ధర.. రైతు పండించిన పంటకు ఇవ్వలేరా?**
**అరటి రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలో అన్నదాతల దుస్థితికి నిదర్శనం .**
**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**
**వెల్లుట్లలతో రైతు నాగలింగం అంత్యక్రియల్లో అనంత, శైలజానాథ్**
**కుటుంబ సభ్యులకు ఓదార్పు.. అండగా ఉంటామని భరోసా**
**రైతు నాగలింగం ఆత్మహత్యను వక్రీకరిస్తారా? : శైలజానాథ్**
**కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**
**ప్రజాభూమి, పుట్లూరు**

ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇచ్చే ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయాన్నే మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఎల్లుట్ల గ్రామానికి వెళ్లి రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతాంగం అష్టకష్టాలు పడుతోందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక నష్టాలపాలై.. అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 నుంచి 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో జిల్లాలో రైతుల వలసలు, ఆత్మహత్యలు అధికంగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ అలాంటి పరిస్థితి వస్తోందని తాము హెచ్చరిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశామని, అయినా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదన్నారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను కూడా ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరా? అని ప్రశ్నించారు. "మీ నిర్లక్ష్యం, మీ అసమర్థత, దద్దమ్మ ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు" అని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చావు పరిష్కార మార్గం కాదని, కుటుంబాలను అనాథలు చేసి వెళ్లిపోవద్దని కోరారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.

**రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి**

ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. రూ.25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధరల్లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరు అని అన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలన్నారు.

## అభిమానుల మధ్యలో ఘనంగా మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమి పోరుమామిళ్ళ**



పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అభిమానుల మధ్యలో వైసిపి ఏపీ స్టేట్ డాక్టర్స్ సెక్రెటరీ, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముకులు మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ ప్రసాద్ వారసత్వాన్ని పుచ్చుకొని తన దైన శైలిలో అటు వైద్య రంగం లో, రాజకీయరంగంలోను రానిస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవా చేయాలనే ఉద్దేశంతో తన తండ్రి మరణాంతరం ఇక్కడే స్థిర పడ్డానని చెప్పారు.ఇప్పుడు నేను ఈ పొదిషన్ లో ఉండడానికి కారణం ఈ చుట్టూ వున్న ప్రజలే కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అభిమానుల మధ్యలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆయన సతీమణి డాక్టర్ మృదుల కేక్ కట్ చేసి అభిమానులకు విందు ఏర్పాటు చేయడం జరిగింది. అభిమానులు ఆయనను ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి.బాషా, చెన్ను రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, గిరి ప్రణీత రెడ్డి, టేకురుపేట సర్పంచ్ రమణరెడ్డి, రాయల సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, డాక్టర్ బాల కృష్ణారెడ్డి, డాక్టర్ రమణరెడ్డి, డాక్టర్ జయరాములు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్సవంలా ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్



**దురలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి.**
**పెనుమళ్ళ సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు.**
**మెగా పేరెంట్స్ సమావేశంలో పలుచోట్ల విద్యార్థులకు హితవు.**
**రామచంద్రపురం/ కాజులూరు ప్రజాభూమి ప్రతినిధి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతి విద్యాలయంలో చేపట్టిన పేరెంట్స్ మీట్ ఆయాచోట్ల ఒక ఉత్సవంలా కొనసాగింది. దీంతో విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో రావడంతో ఆయాచోట్ల జరిగిన సమావేశాల్లో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ముఖ్యంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ,పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలియపరచడంతోపాటు విద్యార్థులకు వారు చేసిన పలు సూచనలు సలహాలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగించింది. అలాగే సమావేశాలకు హాజరైన ప్రజాప్రతినిధులు మాట్లాడాఊ కాజులూరు మండలం ఐతపుడి జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన పేరెంట్స్ మీట్ పెనుమల సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని, వీటిని అరికట్టే క్రమంలో ఇంటి వద్ద తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిన తర్వాత ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ఒక కన్నేసి ఉంచాలని సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే తల్లిదండ్రులు కూడా విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీవీ సీరియల్ దూరంగా ఉండి ఆయా సమయంలో టీవీలను ఆఫ్ చేసి విద్యార్థులు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు.అలాగే విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. తదితరులు పాల్గొన్నారు. ఐతపూడి హైస్కూల్లో విద్యా కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సత్యనారాయణ, హెచ్ఎం పద్మావతి, పిడి జగదీష్, మాజీ ఎంపిటిసి పెద్దిరెడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాయపరెడ్డి రామకృష్ణ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సౌదాల వీరన్న, శ్రీనుబాబు, గంగాధర్, సత్తిరాజు, వీరభద్రరావు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్**
**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి**

పార్టీ అప్పగించిన కార్యక్రమాన్ని సంపూర్ణంగా నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అమలాపురం నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ డా,, పినిపే శ్రీకాంత్ అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని ఉప్పలగుత్తం మండలం కూనవరం గ్రామం నుంచి,తీసుకున్న సంతకాల పేపర్ల బాధ్యతను పూర్తి చేసి డా పినిపే శ్రీకాంత్ కి అప్పగించగా శ్రీకాంత్ వారిని అభినందిం చారు ,వైసీపీ నాయకులు ఆకల సూరిబాబు. నీతిపూడి గణపతి రావు. బుడుగు రమేష్. పరమట జాన్. బల్లా రాంబాబు. కోడేపూడి నాగార్జున. బుడుగు రమేష్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు దేవ వరప్రసాద్



**రాజోలు, ప్రజాభూమి ప్రతినిధి.**

రాజోలు బాయ్స్ హై స్కూల్ నందు జరుగు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 లో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ రాజోలు బాయ్స్ హైస్కూల్ కు 109 సంవత్సరాల చరిత్ర కలిగిన స్కూల్ అని ఎంతో మంది ఇక్కడ చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. విద్యార్థులు యొక్క పురోగతిలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యమైనదని అన్నారు. పిల్లల నడవడిక బాధ్యత తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా విద్యార్థి యొక్క బాధ్యతను తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వహించి వారిని ఉన్నత స్థానంలో నిలిపే విధంగా ప్రణాళిక రూపొందించుకుని పనిచేయాలని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లల యొక్క ప్రవర్తన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిని సక్రమమైన మార్గంలో నడపాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా దృష్టి సారించే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఏ విధమైన చెడు వ్యసనాలకు బానిస కాకుండా పిల్లలను చూసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు కూడా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల భక్తిశ్రద్ధలు కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, హై స్కూల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

**పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి**
**ప్రజాభూమి,పులివెందుల**



విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి పేర్కొన్నా రు. శుక్రవారం స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా తయార వుతున్నాయని అన్నారు.?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోందన్నారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పాఠశాలలను నేడు అన్ని వసతులతో తీర్చిదిద్దు తున్నాం అని ఆయన తెలిపారు. నాడు నిధులు లేక, వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారని, కానీ నేడు ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక పాఠశాలలకు మహర్దశ పట్టింది అని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్




**ప్రజా దర్బార్ కు అర్జీలతో అధిక సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం.. పరిటాల శ్రీరామ్**

ప్రజాభూమి, ధర్మవరం

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు అర్జీలు ఇవ్వడానికి తరలివచ్చారు. అత్యధికంగా ఇంటి స్థలం, ఇల్లు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు కావాలని మహిళలు అర్జీలను పరిటాల శ్రీరామ్ కు అందజేశారు. మరి కొంతమంది కరెంటు సమ స్యలను, అదేవిధంగా టిడ్కో ఇళ్లపై అర్జీలను సమర్పించారు. సమస్యలన్నింటిని విన్న పరిటాల శ్రీరామ్ సమస్యలన్నింటికీ అధికారుల ద్వారా పరిష్కారం చూపుతామని అర్జీదారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో అత్యధికంగా చెత్త తరలింపు మురికి కాలువలలోని సిల్ట్ ఎత్తివేయడంలో సమస్య లు ఎదురవుతున్నాయని తక్షణమే మున్సిప ల్ అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో చెత్త తరలింపు సమస్య, మురికి కాలువల సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడుతానని శ్రీరామ్ అన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల శ్రీరామ్ దృష్టికి వార్డుల్లోని సమస్యలను తెలియజేశారు అత్యధికంగా వార్డులలో మురికి కాలువలపై స్లాబ్స్ పాడైపోయాయని వాటి స్థానంలో కొత్త స్లాబ్స్ వేయాలని తెదేపా నాయకులు కోరారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ తక్షణమే సంబంధిత మున్సిపల్ డి ఈ వీరేష్ గారితో మాట్లాడి పాడైపోయిన స్లాబ్స్ స్థానంలో కొత్త స్లాబ్స్ ను వేయాలని అధికారులను కోరారు. పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు.

## విద్యార్థుల సమగ్ర వికాసమే మెగా పిటీఎం లక్ష్యం

-విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

-తల్లిదండ్రుల సమావేశంలో బాలయ్య పిఏ వీరయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వర్గాంధ్ర లక్ష్యాలు, విద్యా రంగ సంస్కరణలకు అనుగుణంగా విద్యార్థుల సమగ్ర వికాసమే ల క్ష్యంగా మెగా పిటీఎం కార్య క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా మెగా పిటీఎం సమావేశాలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందన్నారు. శుక్రవారం పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాల, కళాశాలల్లో మెగా పిటీఎం 3.0 నిర్వహించారు. ఇందులో భాగంగా కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అజీజియా ఉన్నత పాఠశాల, కేజీబీవి, బాలికల ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మీలతో కలిసి బాలయ్య పీఏ వీరయ్య పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఎంజీఎం, పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు ఓరియంటల్ ఉన్నత పాఠశాలతో పాటు ఇతర పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో చైర్మన్ తో పాటు పట్టణ సిఐ రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రగతి కార్డులు అందజేత, విద్యార్థుల విషయ ప్రగతి సమగ్రాభివృద్ధి. పురోగతి విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించారన్నారు. పిల్లల విద్యా విషయక ప్రగతి వారి పురోభివృద్ధిపై మెగా పీటీఎం-3.0లో చర్చించామన్నారు. కొత్తగా ప్రవేశ పెట్టిన హోలిస్టిక్ కార్డుల్లో పొందుపరిచిన పిల్లల విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగాలు, సైన్స్ ప్రయోగాల పరిస్థితి, క్రీడల్లో ప్రతిభ, మేధో సామర్థ్యాల వివరాల అంశాల్లో సమగ్ర వికాసంపై సమావేశంలో చర్చించామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలను మెరుగు పరచడం, విద్యార్థుల వ్యక్తిగత వికాసం, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా నిర్వహించారన్నారు. విద్యార్థుల వ్యక్తిగత వికాసం, పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యాలను సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాలు, బోధన నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఉత్తమ వేదికగా ఉపయోగ పడిందన్నారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మానసిక ఒత్తిడిని జయించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధంగా కావాలన్నారు. తగినంత నిద్రపోయి మంచి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్య పైనే దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు. అనంతరం బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి వీరయ్య, ఎంఈఓలతో పాటు ఎంపిడిఓ దామోదరమ్మలు మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో హెచ్ఎం లు రంగనాయకులు, పెన్నోబలం, శోభారాణి, సౌమ్యజ్యం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, నాగమణి, ఎంటీఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్దగిరి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బియస్. విద్యాసాగర్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, జనసేన నాయకులు నిమ్మకాయల రాము పాల్గొన్నారు. దీనికి తోడు ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర కుమార్, సచివాలయ అడ్మిన్ కార్యదర్శి పి.జీవన్ కుమార్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ వీరనారాయణ, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ఆర్. రాము. ఫిజికల్ డైరెక్టర్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆయా పాఠశాల, కళాశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అభ్యంతరాలు తెలుపకపోతే టిడిఆర్ బాండ్లు జారీ చేస్తాం

-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణకు సంబంధించి భూములు, భవనాలు కోల్పోతున్న వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లు మంజూరు చేస్తున్నామని, దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో అభ్యంతరాలు తెలపాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. శుక్రవారం ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో భాగంగా రైల్వే ఫీడర్ రోడ్డు సంబంధించిన సుమారు 0.90 కిలోమీటర్ల పొడవు కలిగిన రోడ్డు అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా మాస్టర్ ప్లాన్ రోడ్డులో ప్రభావిత మయ్యే ప్రైవేట్ భూములను స్వాధీనం చేసుకొని సంబంధిత భూస్వాములకు ప్రభుత్వ నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లు ఇవ్వడం కోసం ఇప్పటికే మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు ఎవరెవరి భవనాలు, భూములు కోల్పోతున్న వారి వివరాలు పత్రికా ప్రకటన ద్వారా విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రభావిత ఆస్తుల యజమానుల వివరాల జాబితా సంబంధిత సచివాలయాల్లో, మున్సిపల్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై యజమానుల గురించి ప్రత్యేకమైన అభ్యంతరాలు, సూచనలు 15 రోజుల గడువు లోపు రాతపూర్వకంగా సమర్పించకపోతే ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి ఆస్తి యజమానులకు టిడిఆర్ బాండ్లు జారీ చేయడాన్ని కొనసాగిస్తామన్నారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు పౌష్టికాహారం అందజేత

మాతృమూర్తులకు జీవితకాలం సేవలందిస్తా

వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్



ప్రజాభూమి, లేపాక్షి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజే శారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట చిరంజీవి గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వ హిం చారు. అనంతరం వారికి పలు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఆలయ ధర్మక ర్తల మండలి చైర్మన్ రమా నందం అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఆధ్వ ర్యంలో గర్భవతులకు పౌష్టి కాహారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, లేపాక్షి వీరభ ద్రలయ చైర్మన్గా ఆల య అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్నారన్నారు. గత రెండేళ్లలో పర్యాట కుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అదేవిధంగా శివరాత్రి, దసరా ఉత్సవాలను కూడా అ త్యంత వైభవంగా నిర్వ హించడం జరిగిందని పేర్కొన్నారు. తన జీవితకాలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి వైద్య పర్యటన నిమిత్తం వచ్చే పౌష్టికాహారం అందజేస్తామని పేర్కొన్నారు. ఎంపీహెచ్ ఈవో సుబ్ర హ్మణ్యం సుబ్రహ్మణ్యం, పిహెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, ఆశాకార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తొలగించిన స్పీడ్ బ్రేకర్లు వెంటనే వేయాలి

-సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ప్రధాన కూడలి ప్రాంతాల్లో ఉన్న స్పీడ్ బ్రేకర్ల ను అధికారులు గణేష్ నిమజ్జనం సందర్భంగా తొలగించి స్పీడ్ బ్రేకర్లను తొలగించడం జరిగిందన్నారు. అయితే తిరిగి స్పీడ్ బ్రేకర్లు వేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్, ఆర్.అండ్. బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు వేయించాలని డిమాండ్ చేశారు. స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన హిందూపురం పట్టణ కేంద్రంలో ప్రమాదాలు అధికమవుతున్నాయని, దీనివల్ల చాలామంది గాయపడుతూ ఆసుపత్రి పాలవుతున్నారని వాపోయారు. గత రెండు రోజుల క్రితం డిబి కాలనీ వద్ద శంకరప్ప అనే ఆటో కార్మికుడు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదం జరిగి మరణించడం జరిగిందని తెలిపారు. హిందూపురం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన 15 రోజుల క్రితం మున్సిపల్ కార్మికురాలు సంజీవమ్మ అనే కార్మికురాలు డ్యూటీలో ఉండగా ప్రమాదానికి గురికావాల్సి వచ్చిందన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ మొత్తం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఏ డిమాండ్ చేశారు.

## ధర్మవరం మండలం మోటుమర్ల కేజీబీవీలో ఘనంగా మెగా పి టి ఎమ్ పాఠశాల




**-తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుంది**

**– హరీష్ బాబుఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది**

**– హరీష్ బాబు**

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలోని మోట్లమర్రి కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి టి ఎమ్) కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల జీవిత నిర్మాణంలో మొద టి గురువులు తల్లిదండ్రులే. పిల్లలు సక్రమ మైన మార్గంలో పయనించడానికి కుటుంబ వాతావరణం, తల్లిదండ్రుల శ్రద్ధ, ఉపాధ్యా యుల మార్గదర్శకత అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా రంగాన్ని అత్యున్న త ప్రాధాన్యంగా తీసుకుని, ప్రభుత్వ పాఠశాలలను రూపాంతరం చేయడానికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యా పురోగతిని పరిశీలించడానికి, తల్లిదండ్రులకు వారి పిల్లల అభ్యాస స్థాయిని వివరించడానికి, పాఠశాల-తల్లిదండ్రుల మధ్య సమన్వయాన్ని పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా మెగా పి టి ఎమ్ కార్యక్రమాన్ని నిత్యం నిర్వహిస్తున్నాము అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ మెగా పి టి ఎమ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, వారి వ్యక్తిగత అభివృద్ధి, ఆరోగ్యం, పోషణ, భద్రత వంటి అంశాలపై తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా చర్చ జరుగుతుందని, పాఠశాలల్లో అమలవుతున్న ప్రభుత్వం కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన కల్పించబడుతుందని ఆయన వివరించారు. పిల్లల విద్యా నాణ్యతను పెంచేందుకు ప్రభుత్వం మన బడి, డిజిటల్ లెర్నింగ్, పోషణ కార్యక్రమాలు, పుస్తకాలు, యూని ఫాం, ట్రాన్స్పోర్ట్ వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు మేలుకై తల్లిదండ్రులు నియమితంగా ఇలాంటి సమావేశాలకు హాజరై, ఉపాధ్యాయుల సూచనలను గౌరవించి, ఇంట్లో పిల్లలకు ఒక చదువు వాతావరణం సృష్టిస్తే, విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగడం ఖాయం అని హరీష్ బాబు అన్నారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో విద్యా రంగం, యువత అభివృద్ధి మరియు ఉపాధి సృష్టి కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గద ర్శకత్వంలో సంస్కృతి సేవా సమితి ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన హరీష్ బాబు, రూ. 35 లక్షలు వ్యయం చేసి లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా 20 మంది యువతలకు ఉచిత ఐఏఎస్ శిక్షణ అందించడం, జాబ్ మేళా ద్వారా 2,400 మంది యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం, కొత్తగా 12 మంది యువతకు ఉచిత బ్యాంకు కోచింగ్ ప్రారంభించడం వంటి చర్యలు యువత భవిష్యత్తును మారుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ధర్మవరంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, ఇటీవల బత్తలపల్లి కేజీబీవీ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజుల కోసం 2,087 మంది విద్యార్థులకు మొత్తం రూ. 2,60,875 చెల్లించడం వంటి కార్యక్రమాలు అన్ని ధర్మవరం నియోజకవర్గంలో విద్యార్థుల విద్యా పరిరక్షణకు మంత్రి సత్య కుమార్ యాదవ్ తీసుకుంటున్న సంకల్పబద్ధమైన చర్యలని ఆయన తెలిపారు. నాణ్యమైన విద్య, యువతకు అవకాశాలు, పాఠశాలలకు అవసరమైన సదుపాయాలు అందించడమే మంత్రి సత్య కుమార్ యాదవ్ లక్ష్యమని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 గోపాల్ నాయక్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, పేరెంట్స్ మీటింగ్ కమిటీ చైర్మన్ యాస్మిన్, పంచాయతీ సెక్రెటరీ మురళి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మరుగుజ్జుపై రాజకీయ కక్ష తగదు

-చౌక ధాన్యపు డిపో డీలర్ నుండి తొలగింపు -కొనసాగించాలని విజ్ఞప్తి


ప్రజాభూమి, హిందూపురం టౌన్

పుట్టుకతోనే మరుగుజ్జు, బాగా చదివాను, ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయం లేదు, కూలి పని చేయడానికి చేతకాదు దీంతో తన జీవన ఉపాధి కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో తనకు హిందూపురం రూరల్ కగ్గల్లు గ్రామానికి చౌక ధాన్యపు డీలర్ గా నియమించినట్లుధ ఆదినారాయణప్ప పేర్కొన్నారు. అయితే ఇటీవల రాజకీయ కక్షతో తనను చౌక ధాన్యపు డీలర్ నుండి తొలగించినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమూ శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలర్ గాథ నియమించినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులకు నిత్యావసర వస్తువులు సరఫరా చేయడం జరిగిందన్నారు. అయితే ఇటీవల మరుగుజ్జు అనే కనికరం లేకుండా రాజకీయ కక్షతో తనను చౌక ధాన్యపు డీలర్ షిప్ నుండి సస్పెండ్ చేశారని వాపోయారు. తాను ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ కార్డుల లబ్ధిదారులకు నిత్యావసర వస్తువులు సరఫరా చేయడం జరిగేదన్నారు. గ్రామంలో కూడా తనపై ఎలాంటి ఆరోపణలు లేవని, అంతేకాకుండా రెండు మార్లు విజిలెన్స్ అధికారులు వచ్చి స్టోర్ తనిఖీలు చేశారని, అందులో ఎలాంటి అవినీతి లేదని నిర్ధారించడం జరిగిందన్నారు. అయితే ఇటీవల కొంతమంది తనపై రాజకీయ కక్ష ధోరణి అవలంభిస్తూ లేని పోనీ ఆరోపణలతో మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అందుకు తాను సంజాయిషీ ఇవ్వడం చేయడం కూడా జరిగిందన్నారు. తనపై కక్ష కట్టిన కొందరు అధికారులపై ఒత్తిళ్లు చేసి ఈ నెలలో తన డిపోకు కు బియ్యం బస్తాలు రాకుండా చేశారని, ఆఖరికి డీలర్ షిప్ ను సస్పెండ్ చేసినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను డీలర్ షిప్ నుండి సస్పెండ్ చేయడం ద్వారా జీవనాధారం కష్టంగా మారే అవకాశం ఉందని ఆదినారాయణప్ప ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అంటే నాకు ఎంతో అభిమానమని, సినీ రంగం, రాజకీయ రంగంలో ఆయన చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామంలో కొంతమంది తనపై కక్ష కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పనిచేయడానికి చేతకాని మరుగుజ్జుపై కనికరం చూపి యధావిధిగా తన డీలర్ షిప్ కొనసాగే విధంగా సహకరించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ, సంబంధిత ఉన్నతాధికారులకు ఆదినారాయణప్ప చేశారు.

## లేపాక్షి ఓరియంటల్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

2553 ప్రభుత్వ పాఠశాలల్లో 2.65 లక్షల మంది విద్యార్థులకు ఉచిత విద్య

ఓరియంటల్ పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ భేష్ :జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




ప్రజాభూమి, లేపాక్షి:

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఓరియంటల్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రధానోపాధ్యాయులు వివిసిగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్కు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగి న సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి టి ఎం లు విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు మెరుగు పరుస్తాయన్నారు. పాఠశాలల అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 2553 ప్రభుత్వ పాఠశాలల్లో 2.65 లక్షల మంది విద్యార్థులు ఉచిత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. 12,500 మంది ఉపాధ్యాయులు,672 మంది బోధ నేతల సిబ్బంది పాఠశాలల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు, బాల్య వివాహాలపై నాటిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శనీయమన్నారు. విద్యార్థుల క్రమశిక్షణ భేష్ గా ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సమన్వయంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందజేయాలన్నారు. సత్యసాయి జిల్లాను బాల్యవివాహాల రహితంగా రూపొందించడంలో తల్లిదండ్రులు, ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాల్యవివాహాల నివారణ అవగాహన కోసం 100 రోజుల కార్యక్రమప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. అన్నింటిలో బాలికలే ముందుండాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన బాల్య వివాహాల నిర్మూలన నాటిక అందరిని అలరిం చింది. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎంఐపీ జిల్లా పిడి సుదర్శన్, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి,ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప, ఎంపీడీవో నరసింహామూర్తి, మండల కన్వీనర్లు అభిలాష్, నరసింహమూర్తి, బాలాజీ బాలాజీ, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, గోవిందు, మంజు నాథ్, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాస్, నాగరాజులు,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి, శివయ్య స్వామి మాల ధారణ భక్తులకు బిక్ష ఏర్పాటు

**– శివయ్య స్వామి భక్తులు ఆకుల సురేష్, వరలక్ష్మి దంపతులు**



ప్రజాభూమి, వేంపల్లె

అయ్యప్ప స్వామి మాల, శివయ్య స్వామి మాల ధారణ చేసే భక్తులు నిరాహార దీక్షలు, ఆచారాలు, నియమాలను పాటిస్తూ తమ జీవితాల్లో ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇస్తారు. అలాంటి భక్తులకు సేవ చేయడం మహా భాగ్యం అని శివయ్య స్వామి భక్తులు ఆకుల సురేష్, వరలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. మండలం లోని చింతలమడుగుపల్లి గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలో అయ్యప్ప స్వామి భక్తులకు, శివ మాల ధారణ భక్తులకు పెద్ద ఎత్తున బిక్ష ఏర్పాటు చేశారు. భక్తులకు పండ్లు, ఫలహారాలు అందించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి పాటలు పాడుతూ పరవశించిపోయారు. కాలనీ అంతా అయ్యప్ప స్వామి భక్తి పాటలతో మార్మోగిపోయింది. అనంతరం ఆకుల సురేష్, వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ, శివ మాల ధారణ ధరించే భక్తులు 41 రోజుల పాటు దీక్షలో ఎంతో నియమ నిష్ఠలతో ఉంటారని, అటువంటి భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్య కార్యమని తెలిపారు. భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేసినట్లే నని



వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా భక్తి భావంతో మెలగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి, శివ మాల ధారణ భక్తులతో పాటు కాలనీ వాసులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 20
శనివారం 06 డిసెంబర్ 2025

# కష్టానికి విలువిచ్చిన నాయకత్వం చలపతికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి

- సేవ విధేయతకు గౌరవం సాధారణ కార్యకర్తకు ఉన్నత స్థానం
- పార్టీ కోసం నిలిచిన కృషికి గుర్తింపు చలపతిని ముందుకు తెచ్చిన నిర్ణయం
- కులంమతం పక్కనబెట్టి సేవకే ప్రాధాన్యం- చలపతికి కీలక బాధ్యతలు
- కార్యకర్తల నమ్మకానికి నిలువెత్తు ఉదాహరణ- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నిర్ణయం చర్చనీయాంశం

ప్రజభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తి రాజకీయాల్లో సేవకు, విధేయతకు విలువ ఉన్న నాయకుడు ఉన్నాడు అనే విషయాన్ని మరోసారి నిరూపించే నిర్ణయం తాజాగా చోటుచేసుకుంది. కనపర్తి గ్రామానికి చెందిన సాధారణ దళిత కార్యకర్త చలపతికు ప్రతిష్టాత్మకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి లభించడం స్థానికంగా విశేష చర్చనీయాంశమైంది



**కష్టపడి పనిచేసే కార్యకర్త... గుర్తించిన నాయకత్వం**

గత ప్రభుత్వ కాలంలో చలపతి పలు ఇబ్బందులు ఎదుర్కొన్నా, తన పార్టీ పట్ల విశ్వాసం విడువలేదు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా క్షణం వెనక్కి తగ్గకుండా, పార్టీ కోసం పని చేసిన చలపతి సేవలను స్థానికంగా అందరూ గుర్తించేవారు. బొజ్జల కుటుంబాన్ని నమ్మి, పార్టీ పట్ల సంపూర్ణ విధేయతతో పనిచేసే చలపతి ప్రజా సమస్యలు, రాజకీయ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం ఏదైనా పని అప్పగిస్తే అది పూర్తి చేసేవాడు. అలాంటి వ్యక్తిని ముందుకు తేవడం ద్వారా నాయకత్వం తమ విలువలను మరోసారి నిరూపించింది.

**నాయకత్వానికి పదవి కాదు%ౌ% కార్యకర్తలే శక్తి**

నాయకత్వం అంటే కేవలం హొదాలు, పదవులు కాదు.తమ కోసం శ్రమించిన వారిని ముందుకు తీసుకెళ్లడం ం అదే నిజమైన నాయకత్వం.సుదీర్ రెడ్డి ఈ ప్రమాణాన్ని అనుసరిస్తూ చలపతిని మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపిక చేయడం కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహం నింపింది. కులం మతం చూడకుండా, పార్టీ కోసం కష్టపడిన వ్యక్తికే గౌరవం ఇవ్వాలన్న సిద్ధాంతం సుదీర్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తోంది. సేవ చేసిన వారికి ఉన్నత స్థానాలు ఇచ్చే రాజకీయ వాతావరణం ఇప్పుడు ప్రతి కార్యకర్తలో ఆశ, నమ్మకం పెంచుతోంది.

**చలవతి పదవి- కార్యకర్తలకు సందేశం**

ఈ నియామకం కేవలం ఒక పదవి కాదు. సేవకు ఇచ్చిన గౌరవం. విధేయతకు ఇచ్చిన గుర్తింపు.పని చేస్తే గుర్తింపు వస్తుంది అన్న నమ్మకానికి చలపతి ప్రయాణం నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది. ఇది చూసి సాధారణ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం భరోసా పెరుగుతోంది.

# డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

## మహాపరినిర్వాణ దివస్ సందర్భంగా దేశమంతా నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు



భారత రాజ్యాంగ రూపశిల్పి, మహాన్యాయవేత్త, సామాజిక సమానత్వానికి అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని దేశ వ్యాప్తంగా సోమవారం మహాపరినిర్వాణ దివస్‌గా పిలువబడుతుంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న జరుపుకునే ఈ వర్ధంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పలు ప్రజాసంస్థలు, రాజకీయ పార్టీలు, సాంస్కృతిక సంఘాలు ఘనంగా నివాళులు అర్పిస్తారు. రాజ్యాంగానికి హృదయ రూపం ఇచ్చిన అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రజలు వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు, స్మృత్యోత్సవాలు, ప్రత్యేక సభలను నిర్వహిస్తారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి, ఆయన చూపించిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ మార్గాన్ని నడిచేందుకు ప్రతిజ్ఞ చేస్తారు. సమాజపు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన కారణంగా అంబేద్కర్‌ను "బాబాసాహెబ్"గా గౌరవిస్తారు. ఆయన ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా కూడా ప్రేరణగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రవచనాలు, అంబేద్కర్ రచనల పై చర్చలు, యువతలో రాజ్యాంగ జ్ఞానాన్ని విస్తరించే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహాపరినిర్వాణ దివస్ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో ఆయన చరితార్థాన్ని స్మరించుకుంటూ..సమానత్వాన్ని స్థాపించే భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తున్నారు...

## శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి - విజయపురం



మండలంలోని శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో,విద్యార్థుల ప్రగతి సాధనలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. పాఠశాలలో బోధన అభ్యాసన సామగ్రి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపిడివో సుబ్రమణ్యంరాజు, విశ్రాంత ఎంఈవో జయదేవరాజు,ఉపాధ్యాయులు సురలక్ష్మి, సురేష్, సుబ్రమణ్యం, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు చిన్నపాపయ్యా పాల్గొన్నారు. మండల పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. అలాగే కేశవపురం పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ.టిడిపి లీడర్ కొండూరు దామోదర్ రాజు మధ్యాహ్నం భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, ఎంఇఓ హరిప్రసాద్ వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత స్థానిక సంస్థలలు సర్పంచ్ ఎలక్షన్ లో పాల్గొని రాజకీయాలలో మార్పులు తేవాలి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



ఎదురు చూస్తుంది నీ గ్రామం. ఒక యువకుడి పాలన కోసం. సిద్ధం కండి యువకులారా..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు గెలిస్తే చరిత్ర. ఓడితే అనుభవం. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత ముందుకు రావాలిఅని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, తడ శ్రీనివాసులు యువతను ప్రొచాహించాలి అని అన్నారు. యువత రాజకీయంగా ముందు స్థానిక సర్పంచులు గాను మరియు నియోజకవర్గ జిల్లా స్థాయి రాజకీయంలో పోటీపడి రాజకీయాలకు పునాదులు వేసి ముందుకు సాగాలని అయన యువతను ప్రొచాహించారు...

## విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల వితరణ

ప్రజాభూమి ప్రతినిధి - నగరి




ప్రత్యేక విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలోని విభిన్న ప్రతిభావంతులకు నగరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపకరణాలు వితరణగా అందించారు. శుక్రవారం విద్యార్థులకు క్యారియర్ బాక్సులు, ఇతర ఉపకరణాలను రిటైర్డ్ డీవైఈవో ప్రభాకర్ రాజు విరాళంగా అందించగా ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సహకారం అందించేందుకు దాతలు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఏ మోహన్, డైరెక్టర్ రాధాకృష్ణ, కోశాధికారి శక్తి వేలు, కిషోర్ కుమార్, దేవన్, షఫీ, ఏపీఎం సుభాషిణి, శిక్షకులు భవాని నాయక్, ఫిజియోథెరపిస్ట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పెరెంట్ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి - విజయపురం

మండలంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలు పన్నూరు, శ్రీహరిపురం, జంబాడ, విజయపురం, జీఎంపురంలో మెగాపేరెంట్ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కేశవపురం ప్రాథమిక పాఠశాలలో నియోజవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఉపాధ్య క్షుడు కొండూరు దామోదరం విద్యార్థులకు విద్యాసామగ్రి అందించారు. కోసలనగరంలో సింగల్ విండో అధ్యక్షుడు బాబుయాదవ్, ఆలపాకంలో సాగునీటి సంఘఅధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, శివలింగం, శ్రీహరిపురంలో టీడీపీ నాయకులు సురేష్ రాజు, ఇళ్ళత్తూరులో మునిభాస్కర్ రాజు, ఎంపీడీవో రాజేంద్ర, బూచివానత్తంలో బాబ మురళీ, కేవీపురంలో మధునాయుడు, వేణుగోపాల్నాయుడు, పాతార్కాడులో సర్పంచ్ బొబ్బిలి తదితరులు తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని ప్రభుత్వం కల్పించు సదుపాయాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.
- ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, కూటమి నాయకులు ఘన స్వాగతం.
- స్వాగత కార్యక్రమంలో విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలుఆకట్టుకున్నాయి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి




తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వ రాకతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా మరియు ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ఆలోచనా విధానాంతో రాష్ట్రం అభివృద్ధి పదం వైపు పరిగెడుతుంది. విద్యా వ్యవస్థను కూడా ఆదాయ వనరుగా మార్చుకున్న ఘనత గత వైసిపి పాలకులకు దక్కుతుంది. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తూ..పిల్లల తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేసింది. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు సలహాలతో వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుంది అని అన్నారు. కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి వారి తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తుంది. ఆత్మీయ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ పథకాలు తీరును పాఠశాలలోని విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. మన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన విద్యా భ్యాసం కొనసాగిస్తుంది అని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మంచి భవిష్యత్తు ప్రణాళికతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథక నిర్వహణ పై విద్యార్థులను అడిగి తెలుసుకొని వారితో పాటుగా కలిసి భోజనం చేశారు...



# శ్రీకాళహస్తీశ్వర స్వామి 1.41 కోట్ల హుండీ ఆదాయం



ప్రజభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో శుక్రవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో గత 23 రోజులకు గాను 1,41,30,077 ఆదాయం నమోదైంది. ఆలయం నందలి శ్రీ గురు దక్షిణామూర్తి సన్నిధి ఎదుట ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో, ఉదయం నుంచి నిర్వహించిన లెక్కింపు సాయంత్రం వరకు కొనసాగింది. కార్యనిర్వాహణాధికారి టీ. బాపిరెడ్డి పర్యవేక్షణలో, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్, సభ్యుల సమక్షంలో హుండీలను తెరుచుకుని లెక్కింపు చేపట్టారు. అనంతరం అధికారులు అధికారిక ఆదాయ వివరాలను వెల్లడించారు. బంగారం 34 గ్రాములు 200 మిగ్రా ,వెండి 375 కిలోలు 800 గ్రాములు నగదు ఆదాయం ఇలా భారతీయ కరెన్సీ నోట్లు 1,35,53,222 భారతీయ కరెన్సీ నాణేలు 5,76,855 మొత్తం నగదు ఆదాయం 1,41,30,077 విదేశీ చెందిన భక్తులు సమర్పించిన మొత్తం 108 విదేశీ కరెన్సీ నోట్లు హుండీల నుంచి వెలికితీశారు. అమెరికా, మలేసియా, యూరోపియన్ యూనియన్, సింగపూర్, యుఏఈ, ఒమన్/ఖతార్, కెనడా తో పాటు ఇతర దేశాలకు చెందిన కరెన్సీలు కూడా నమోదయ్యాయి. లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్, కార్యనిర్వాహణాధికారి టీ. బాపిరెడ్డి, సభ్యులు వి. గుర్రప్పశెట్టి, కె. నాగరాజు, కుసుమకుమారి, సావిత్రి, డై.ఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఏఈఓ హేమామాలిని, లోకేష్ బాబు, పర్యవేక్షకులు రవి, లావణ్య, శ్రీహరి, ఇండియన్ బ్యాంకు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దిత్వా దెబ్బకు రైతులు దివాలా

- గురువారం వరకు మండలంలో నష్టపోయిన వంట 283 హెక్టార్ల పైమాటే
- నీటి వరద తగ్గిన తర్వాత ఎంత నష్టం అంచనా వేస్తాం ఎవో జ్యోతి

ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం



దిత్వా తుఫాను దెబ్బకు రైతులు దివాలా తీసే పరిస్థితి దొరవారి సత్రం మండలంలో ఏర్పడింది. దిత్వా తుఫాన్ కారణంగా ఏడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు,కాలవలు, వాగులు, చెరువులు పొంగి పంట పొలాల వైపు నీరు ప్రవహించడంతో రైతు వేసిన వరి పైరు మొత్తం తుఫాను దెబ్బకు కన్నీరు మిగిల్చింది. దొరవారిసత్రం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలో వందల ఎకరాలు వరి పైరు నీటి పాలు అయ్యాయి ముఖ్యంగా కన్నా కాలువ తన ఉగ్రరూపం చూపడంతో పూలతోట, కట్టువపల్లి, శింగనాల్తూరు, పూలతోట ఎస్సీ కాలని, జంగాలపల్లి రైతులు చెరువులు తలపిస్తున్న నీటి ప్రవాహంలో తన పొలం ఎక్కడుందో వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని ఏకొల్లు, అక్కరపాక, వెదురుపట్టు, తనియాలి, తల్లంపాడు, మిజూరు, కల్లూరు, పూలతోట, శింగనాల్తూరు మొదలగు పంచాయతీలలో రైతులు వెల్దిని వరి పైర్లు వేయడంతో అవి అన్ని ఈ భారీ వర్షాల కారణంగా నీట మునిగి పొలాలు అన్ని చెరువు లాగా తలపిస్తూ ఉన్నాయి. దీంతో రైతులు ఈ ఏడాది కూడా నష్టాలేను అంటూ కంటి నీరు పెడుతున్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను అధికారులే ఆదుకోవాలి అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గురువారం వరకు పంట నష్టం 283 హెక్టార్ల పైమాటే ఎవో జ్యోతి**

మండలంలో గురువారం వరకు నష్టపోయిన పంటను అంచనా వేయగా 283 హెక్టార్లు అని నివేదిక అందిందని గురువారం తర్వాత కురిసిన వర్షం వలన ఎంత నష్టపోయిందో వరద ప్రవాహం తగ్గిన తర్వాత అంచనా వేయాలని దొరవారిసత్రం వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి తెలిపారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత పంట నష్టం ఎంత అనేది పూర్తిగా అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామని ఆమె తెలిపారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - విజయపురం



మండల కేంద్రమైన విజయపురం విద్యావనరుల కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు ఏంఈవో హరిప్రసాదవర్మ బహుమతులు ప్రధానం చేశారు. దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పునరావాస సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పన్నూరు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్రెడ్డి, భవిత కేంద్ర సిబ్బంది శివకుమార్, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ వేదికలో అర్జీకి స్పందన

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోట పంచాయతీ పరిధిలోని శ్యామ సుందరపురం కాలనీలో సీసీ అడ్డ రోడ్డులు వేయలేదని డ్రైనేజీలు సరిగ్గా లేవని చెత్తా చెదారం పంచాయతీ అధికారులు సరిగ్గా తీయడం లేదని ఇటీవల కోటలో జరిగిన ప్రజా దర్బార్ వేదికలో శ్యామసుందరపురం కాలనీకి చెందిన మధు శేఖర్ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి అర్జీ రూపంలో తాము ఎదుర్కొంటున్న సమస్య గురించి తెలిపారు. వెంటనే స్పందించిన గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ పంచాయతీ అధికారులకు వెంటనే చెత్తను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పంచాయతీ అధికారి మేరి ఆ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే పంచాయతీ కార్మికు లచే చెత్తను తొలగించారు. ఈ సందర్భం గా మధు శేఖరు మాట్లాడుతూ..సమస్యను తెలిపిన వెంటనే స్పందించి పరిష్కారం చూపిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. పంచాయతీ అధికారి మేరీ వెంట కోట గ్రామ సర్పంచ్ ఇండ్ల.వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు చిట్టి, తదితరులు ఉన్నారు...



# మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం
- జాతీయ స్థాయి నెట్‌బాల్‌కు ఎంపికైన విద్యార్థులకు ఘన సత్కారం

ప్రజాభుమి ప్రతినిధి -శ్రీకాళహస్తి టౌన్



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్యాంపస్‌కు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు విద్యార్థులు శ్రమించి మంచి చదువుతో ఉన్నత స్థాయికి ఎదగాలని, వారి ఎదుగుదలతోపాటు కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం చేయాలని సూచించారు.



**జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సత్కారం**

పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన శేషాద్రి, కార్తిక విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఛాంపియన్ గా నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మెగా పేరెంట్స్ డే సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్‌కు మంచి పేరును తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఆయన పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌లను ప్రారంభించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు

శనివారం 06 డిసెంబర్ 2025

# దళిత మహిళ పై దాడి

## శేఖర్ నాయుడునీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం.పెంచలయ్య



ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి దక్కిలి మండలం చెన్న సముద్రంకు చెందిన దళిత మహిళ వరలక్ష్మి పై దుర్మార్గంగా దాడి చేసి హత్య చేయాలని చూసిన శేఖర్ నాయుడును తక్షణమే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం.పెంచలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దక్కిలి పోలీసు స్టేషన్ ఎదుట బాధిత కుటుంబ సభ్యులతో కలిసి శేఖర్ నాయుడిని అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం.పెంచలయ్య మాట్లాడుతూ.. దక్కిలి మండలం తురకపల్లి చెన్న సముద్రం గ్రామానికి చెందిన దక్కిలి తిరుపాలుకు చెందిన భూమిని అదే ప్రాంతంలో ఉన్న మిట్ట పాలెంకు చెందిన శేఖర్ నాయుడు అనే వ్యక్తి దౌర్జన్యంగా గత రెండు సంవత్సరాలుగా దున్ని సాగు చేసుకుంటున్నాడు. దళిత కుటుంబాన్ని ఆ భూములోకి రానివ్వకుండా దౌర్జన్యంగా అధికార మదముతో వారిని అనేక మార్లు ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ విషయం పై అనేక మార్లు రెవెన్యూ అధికారులు పోలీసులు సక్రమమైన పద్ధతులు సమస్యను పరిష్కరించక పోవడంతో డిసెంబర్ ఒకటో తారీఖున దళితులకు చెందిన భూమి దగ్గరకు వెళ్లినందుకు శేఖర్ నాయుడు మరియు వారి బంధు వర్గం వ్యవసాయ భూమి వద్దకు వచ్చి భార్యా భర్తలు ఇద్దరినీ దారుణంగా బురద కయ్యలో వేసి తొక్కి కొట్టి కోడి కత్తులతో చంపాలని ప్రయత్నించారన్నారు. వారు గట్టిగా కేకలు వేయడంతో వారుని వదిలిపెట్టి వెళ్లారు. ఇంత దారుణానికి వడి గట్టిన శేఖర్ నాయుడును పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ యాక్ట్ చట్టం కింద మరియు హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో దళితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. దళితులు గత 60 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూమి వివరాలను ప్రభుత్వం సమగ్రంగా గుర్తించి దళితులకు చెందిన అసైన్డ్ భూమిని తిరుపాలు కుటుంబం సాగు చేసుకొనుటకు రెవిన్యూ వారు సహకరించాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని అధికార దర్పణంతో కులాహంకార ధోరణితో శేఖర్ నాయుడు ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఎస్సీ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని దూషిస్తూ ఉంటాడని దక్కిలి మండల వ్యాప్తంగా ప్రచారంలో ఉందన్నారు. వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడుతూ.. వరలక్ష్మి అనే మహిళను అతి దారుణంగా కొట్టడం భూమిలోకి వస్తే చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేయడం శేఖర్ నాయుడుకు తగదని శేఖర్ నాయుడు తక్షణమే దళితుల భూమిని దళితులకు అప్పగించకపోతే సిపిఐ నాయకత్వంలో ఎర్రజెండాలు నాటి దళితుల భూమిని దళితులకు అప్పగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి మండల కార్యదర్శి నరసింహులు, హ్యూమన్ రైట్స్ నాయకులు సాల్మన్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు...

# పిల్లల చదువులు పై కూడా వారి తల్లిదండ్రులు దృష్టి సారించాలి

## -టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు.మధు సూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం స్థానిక గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో వాకాడు టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు. మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు. పిల్లల చదువుల పై కూడా వారి తల్లిదండ్రులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తిరుపతి జిల్లా వాకాడు టిడిపి మండల అధ్యక్షులు దువ్వూరు. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగానే స్థానిక అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్.కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రులను ఉపాధ్యాయుల సమావేశానికి వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, వాకాడు ఎంపీడీవో సాయి ప్రసాద్, వాకాడు ఎంఈఓ ఆనంద్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాకాడు టిడిపి మండల అధ్యక్షులు దువ్వూరు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. చదువులో విద్యార్థుల పురోగతి, వారి సామర్థ్యాలు ఎలా ఉన్నాయి? ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సమన్వయం వంటి అనేక విషయాలను స్వయంగా తెలుసుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు అయన గుర్తు చేశారు. వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు సంబంధిత ఉపాధ్యాయులు చదువుల పై బోధించడం ఒక ఎత్తు అయితే ఇండ్లకు తిరిగి వచ్చినప్పుడు కాసేపు వారి పిల్లలను చదివిపించడం తల్లిదండ్రుల బాధ్యతగా గుర్తించాలన్నారు. ముఖ్యంగా పిల్లల పై తల్లిదండ్రులు దృష్టి సారించకపోతే చెడు మార్గాల వైపు పయనించే అవకాశాలు లేకపోలేదు అని అన్నారు. వాకాడు ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ..నేటి సామాజిక పరిస్థితుల దృశ్య పిల్లల వద్ద వారి తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. తల్లిదండ్రులకు వృత్తిపరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల కోసం కొంత సమయాన్ని వెచ్చించి వారికి ప్రేమతో మంచి మాటలు చెప్పాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని ఆమె గుర్తు చేశారు. వాకాడు ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంచడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అన్నారు. తదనంతరం కళాశాల కు సంబంధించి ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ నేపథ్యం లోనే కళాశాల అభివృద్ధికి సంబంధించి తల్లిదండ్రులు కొందరు పలు సూచనలు చేశారు. అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ..ఒక్క విద్య వల్లన అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. నేటి పౌరులే రేపటి బాలలు అని కిషోర్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ ఆనంద్, మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, మండల పరిషత్ పరిపాలన అధికారి సాయి ప్రసాద్, గురుకుల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, పేరెంట్స్ విద్య కమిటీ అధ్యక్షులు సిహెచ్ చెంగమ్మ, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

తిరుపతి లోని రాజీవ్ గాంధీ కాలనీ ప్రైమరీ స్కూల్, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ,ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, డా పూరిమిట్ల కుమారి. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కుమారికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలకడం జరిగింది. 49 వార్డు అధ్యక్షరాలు , రాణి, యూనిట్ కో ఇంచార్జి లక్ష్మీ దేవి, లలిత యస్సీ సెల్ అధ్యక్షుడు వి.సాధు , సతీష్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు పేరెంట్స్ ,నాయకు లు, పాల్గొన్నారు. డా, పూరిమిట్ల కుమారి మాట్లాడుతూ ముక్యంగా ఈ



రోజు ఈ కార్యక్రమం ఉద్యేశం అభివృద్ధి చెందిన దేశాలలో ప్రతి విద్యార్థి ఎలా చదువుతున్నారు అలాగే రాష్ట్రం లొ విద్యార్థులు యొక్క చదువు ఎలా ఉంది వారి ప్రవర్తన ఎలా ఉంది అని వారి తల్లి దండ్రుల కు తెలియజేయడమే,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను ఉన్నతం గా తీర్చి దిద్దాలనే లక్ష్యంతొ ప్రధాని మోడీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రత్యేక కృషి చేస్తున్నారు,అందులో భాగంగా డిసెంబర్ 5న పి టి ఎం 3.0 ను నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్ అభివృద్ధి కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సమన్వయము చేస్తు సమవేశం నిర్వహించారు . ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పురోగతి చదువు లొ ఎదురవుతున్న సమస్యలు పాఠశాల తల్లి దండ్రుల సమన్వయం విద్యా ప్రమాణాలు అభివృద్ధి వంటి కీలక అంశాల పై సమావేశం లొ మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమం భాగంగా ప్రధానోపాధ్యాలు పాఠశాల రిపోర్ట్ తెలియ జేయగ విద్యార్థులు లకు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే కూటమి ప్రభుత్వం అధికారం లొ కి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ లొ విప్లవాత్మక మార్పులు వచ్చింది అని. విద్యార్థులుకు మధ్యాహ్నం భోజనం, ఉచిత యూనిఫాం, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి కి 15000 రూపాయలు అందించడం జరిగింది. తల్లి దండ్రుల ఈ పేరెంట్స్ మీటింగ్స్ కి రావడం చాలా అవసరం.ఒక వ్యక్తి భవిష్యత్ లో గొప్ప స్థాయికి ఎదగాలి అంటే విద్యార్థి దశనుంచే విద్యార్థి యొక్కబవిష్యత్, తరగతి గది లోనే, నిర్ణయించ బడుతుంది అని మాట్లాడం జరిగింది.

# స్క్రబ్ టైఫస్ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

## -ఎంపీ గురుమూర్తి



ప్రజాభూమిబ్యూరో – తిరుపతి

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, వైద్య శాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో చిత్తూరు ముందంజలో ఉండడం ఆందోళనకు గురిచేస్తోందని ఎంపీ తెలిపారు. తిరుపతి జిల్లాలో కూడా కేసులు పెరుగుతున్నాయి కావున ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా సదుపాయాలు, అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా వైద్య శాఖ తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు పిలుపునిచ్చారు. స్క్రబ్ టైఫస్ ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి కాబట్టి ప్రజలు భయపడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఏ చిన్న అనుమానం వచ్చినా సమీప ఆసుపత్రిలో వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# గొల్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

- **ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఏఎంసీ చైర్మన్ పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి. సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి**
- **విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి – సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి**
- **చదువు వలనే సంఘంలో గౌరవం, చదివే మిమ్మల్ని ధనుకుల్ని చేస్తుంది**
- **పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని గొల్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు గా టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఏఎంసీ చైర్మన్ పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులతో మమేకమై పాఠశాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం టిడిపి నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..చదివే అన్నిటికీ మూలం, చదివే జీవిత సత్యం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతోనే సాధ్యం అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమన్వయంతో ఉండాలనీ దేశంతో ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మన ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ కి చదువుకునే పిల్లలంటే ఎంతో ఇష్టమని, ప్రతి ఒక్కరూ పిల్లల్లో చైతన్యం నింపాలని ప్రతిసారి చెబుతూ ఉంటారని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ..చదివే అన్నిటికీ మూలం, చదివే జీవిత సత్యం అని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, తల్లికి వందనం చంద్రన్న విద్యా కానుక వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. చదువు చెప్పే గురువు దైవంతో సమానమని, గురువుల పట్ల గౌరవంగా ప్రదర్శించాలని గురువులు చెప్పింది సరిగా విని నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# వాహనదారులు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోండి

## -నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు

## -దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన డిఎస్పి





ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ ని సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసులకు సంబందించిన ఫైల్స్, పోలీస్ స్టేషన్ పరిసరాలు డిఎస్పి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్ యాక్సిడెంట్స్ తగ్గించమని, మహిళల మీద జరిగే నేరాలు నియంత్రించాలని , దొంగతనాలు జరక్కుండా చూడాలని , హెల్మెట్ లేకుండా బైక్ నడిపే వాహనాలు సీజ్ చేయమని, మందు తాగి వాహనం నడిపే వారిపై కేసు నమోదు చేయాలని ముఖ్యంగా ప్రయాణికులు తీసుకుని వెళ్లే వాహనాలు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ ను పోలీస్ స్టేషన్ సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిఎస్పీతోపాటు నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు పాల్గొన్నారు.

# మండలంలో దిగ్విజయంగా మెగా పేరెంట్స్ మీట్

**– పూలతోట జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులు పిల్లల తల్లితండ్రులుతో చర్చ**





ప్రజభూమిప్రతినిది – దొరవారిసత్రం

దొరవారిసత్రం మండల పరిధిలోని అన్ని గ్రామాల పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 3.0 ఘనంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా పూలతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి పిల్లల చదువుల గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ సందర్భంగా చదేవే విద్యార్థులను అభినందిస్తూ చదవని వాళ్ళని వాళ్ళ తల్లితండ్రులు కు ఇళ్ల దగ్గర శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే పాఠశాల లో కొన్ని రూమ్ లు సరిగా లేవని దీనిపై అధికారులుకు సమాచారం అందచేసామని త్వరలో రెడి చేపిస్తామని తెలియజేశారు.అనంతరం ప్రధాన ఉపాధ్యాయలు అనిల్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి పిల్లలకు అతి దగ్గరలో పరీక్షలు ఉన్నందున సమయానికి మించిన క్లాసులు తీసుకుంటామని దీనికి పిల్లల తల్లితండ్రులు సహకరించాలని తెలియజేశారు.అంతే కాకుండా పిల్లల చదువులు కోసం చాలా శ్రమిస్తున్నామని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. పేరెంట్స్ అండ్ టీచర్స్ 3.0 సమావేశానికి కు పిలవగానే తల్లితండ్రులు హాజరు అయ్యినందుకు చాలా సంతోషం గా ఉందని ఉపాధ్యాయలు అందురు ఆనందం వ్యక్తం చేశారు.

# ఐటి, విద్యాశాఖ మంత్రి లోకేష్ సంస్కరణలే మార్పుకు నాంది-ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ




ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి బాలికల గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అవుతున్న విద్యా కార్యక్రమాలు, నూతన సంస్కరణలను ఆయన సమీక్షించారు. పాఠశాల తరగతి గదులు, ల్యాబ్‌లు, డిజిటల్ లెర్నింగ్ రూమ్‌లను పరిశీలిస్తూ విద్యార్థులతో స్వేచ్ఛగా ముచ్చటించారు.



ప్రభుత్వం అందిస్తున్న వసతులు, టాబ్లెట్లు, డిజిటల్ మెటీరియల్స్, స్కిల్ కిట్స్, విద్యార్థులకు ఎంతగా ఉపయోగపడుతున్నాయో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థులు చూపిన ప్రతిభ, టూల్స్‌తో సాధిస్తున్న పురోగతి పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు పాఠశాలలను కొత్త దశలోకి తీసుకెళ్తున్నాయి. నాణ్యతతో కూడిన విద్య అందేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. పాఠ్య పుస్తకాలు, డిజిటల్ సాధనాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల అమలును ప్రశంసించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే తల్లిదండ్రులతో మాట్లాడి వారి పిల్లల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న చర్యలను వివరించారు. విద్య మాత్రమే కాదు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంలో ఉపాధ్యాయులు మరింత చురుకుగా పనిచే యాలి అని సూచించారు. వెంకటగిరిలో విద్యా వాతావరణాన్ని విపులంగా అధ్యయనం చేసిన తరువాత భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని ప్రగతి సాదించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రామకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు...

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

తిరుపతి సత్యనారణ పురం జడ్పీ పి హై స్కూల్ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ఏపీ స్టేట్ శాప్ చైర్మన్ రవినాయుడు, ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, డా పూరిమిట్ల కుమారి. మహేష్ యాదవ్ గంగమ్మగుడి చైర్మెన్, టీచర్స్, విద్యార్థులు నాయకులు, పాల్గొన్నారు. డా, పూరిమిట్ల కుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను ఉన్నతం గా తీర్చి దిద్దాలనే లక్ష్యం తొ ప్రధాని మోడీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రత్యేక కృషి చేస్తున్నారు,అందులో భాగంగా డిసెంబర్ 5న పి టి ఎం 3.0 ను నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్ అభివృద్ధి కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్య సమన్వయము చేస్తుసామవేశం నిర్వహించారు . ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పురోగతి చదువు లొ ఎదురవుతున్న సమస్యలు పాఠశాల తల్లి దండ్రుల సమన్వయం విద్యా ప్రమాణాలు అభివృద్ధి వంటి కీలక అంశాల పై సమావేశం లొ మాట్లాడారు.

# మౌలిక వసతులతో విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం

– ముచ్చువోలు లో మెగా పేరెంట్స్ డే ఘనంగా సైన్స్ స్పోర్ట్స్

– రేపటి నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు







ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్ :

మండలంలోని ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల సభ్యుల సమక్షంలో మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవిలు మాట్లాడుతూ%ొ% పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి మౌలిక వసతులను, విద్యా సామగ్రిని, క్రీడా సామగ్రిని అందిస్తున్నదని వివరించారు. మధ్యాహ్న భోజనంలో డొక్కా సీతమ్మ వంటకం, తల్లికి వందనం, విద్యార్థులకు రాధాకృష్ణ విద్యా కిట్లు, బ్యాగులు, బూట్లు వంటి సదుపాయాలు ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి, నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించి, ఈసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించడం లక్ష్యంగా పాఠశాల కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. అలాగే కెరీర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి, బాలికల సంరక్షణ, నైతిక విలువలు, డ్రగ్స్ నివారణ అవగాహన వంటి ముఖ్య అంశాలను పాఠశాలల్లో పద్ధతిగా బోధిస్తున్నామని చెప్పారు. స్పోర్ట్స్ కిట్, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ సౌకర్యాల గురించి వివరించారు. తదుపరి ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన స్టెమ్ సైన్స్ ల్యాబ్ ను తల్లిదండ్రులు సందర్శించి, తమ పిల్లలు సైన్సుపై ఆసక్తి పెంచుకునేందుకు ఇలాంటి ల్యాబ్స్ ఎంతో దోహదం చేస్తున్నాయని ప్రశంసించారు. ప్రగతి సంస్థ నిర్వాహకులు కేవీ రమణకు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులందరికీ ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్, కో–కన్వీనర్ రామచంద్ర, ఉపాధ్యాయులు డాక్టర్ శర్మ, నరసింహులు, నాగరాజు, పాఠశాల కమిటీ సభ్యులు, దాతలు, ప్రజాప్రతినిధులు నరసింహులు, మురళీ, కృష్ణారెడ్డి, ముని రామయ్య, స్వప్న, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 22

శనివారం 06 డిసెంబర్ 2025

# పోక్సో కేసులో ముద్దాయి కి 3 ఏళ్ల కఠిన జైలు

- రూ.10 వేల జరిమానా, బెదిరించి వేధించిన నిందితుడికి శిక్ష
- కేసు ఛేదించడంలో ఉత్తమ ఫలితం సాధించిన దొరవారిసత్రం పోలీసులు

ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం




దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చిన్నారిపై దాడి (పోక్సో) కేసులో నిందితుడు కల్లెంబాకం సుమన్ (27) కు మూడు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ నెల్లూరు పోక్సో ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. న్యాయమూర్తి సి. సుమ ఇచ్చిన ఈ తీర్పు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో జిల్లా పోలీసు శాఖ , దొరవారిసత్రం పోలిసులు అమలు చేసిన గుడ్ ట్రయల్ పర్యవేక్షణ వ్యవస్థ ప్రభావంతో వచ్చింది. విచారణ ప్రక్రియలో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, రూరల్ సీఐ సంగమేశ్వర రావు, దొరవారిసత్రం గత ఎస్సై తిరుమల రావు, ప్రస్తుత ఎస్సై అజయ్ కుమార్ , కోర్టు ప్రధాన కానిస్టేబుల్ 3419 శ్రీనివాసులు రెడ్డి కీలక పాత్ర పోషించారు. కుప్పారెడ్డిపాలెం గ్రామానికి చెందిన సుమన్ బాధితురాలను కొంతకాలంగా వేధిస్తుండగా, 06.12.2022 ఉదయం 10.45 గంటలకు బాధితురాలు ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో కత్తితో బెదిరించి, ఆమెను తాకి, ముద్దు పెట్టుకుని, విషయం చెబితే చంపేస్తానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు దొరవారిసత్రం పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై తిరుమల రావు అధ్వర్యంలో కేసు నమోదు చేయబడింది. కేసు నంబర్: 79/2022 విభాగాలు: భారతీయ శిక్షాస్మృతి 354(అ), 506 సెక్షన్లు మరియు చిన్నారుల రక్షణ చట్టంలోని 7వ సెక్షన్‌తో కలిపిన 8వ సెక్షన్ కింద కేసు నమోదు దర్యాప్తు అధికారి దొరవారిసత్రం ఎస్సై జె. తిరుమలరావు బలమైన సాక్ష్యాలు సమర్పించగా, ప్రభుత్వ తరఫున న్యాయవాది డి. చంద్రశేఖర్ వాదనలు వినిపించారు. విచారణలో అభియోగాలు రుజువవడంతో నిందితుడికి శిక్ష ఖరారైంది. తీర్పు అనంతరం ముద్దాయిని జైలుకు తరలించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన దొరవారిసత్రం పోలీస్ అధికారులకు ఉన్నతాధికారులు అభినందించారు.

# రోడ్ ఆక్రమిస్తే జెసిబితో సమాధానమే

## -కమిషనర్ వై.ఓ నందన్

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్



నెల్లూరు జిల్లా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో రోడ్డు ఆక్రమణల తొలగింపు చర్యలను శుక్రవారం చేపట్టారు. స్థానిక 54వ డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీ, బృందావనం, ఎస్ 2 సినిమా హాల్స్ రోడ్డు ప్రాంతాల్లో డ్రైను కాలువలు, రోడ్లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను జెసిబి యంత్రాల సహాయంతో పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ రఘునాధరావు, ఏ.సి.పి వేణు, టి.పి.బి.ఓ సురేంద్ర, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు కృష్ణ, నిసార్, వాణి, చైన్ మెన్ లు పాల్గొన్నారు...

# ఏకే బేడు ఎంపీపీఎస్‌లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్




ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

మండలం లోని అడవి కోడియం బేడు ఎంపీపీఎస్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. సర్పంచ్ కేబీ కిరణ్ కుమార్, చైర్మన్ దేవికళ, ఉపాధ్యాయులు సుబ్రహ్మణియన్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు, హాజరు, ప్రగతి, ప్రవర్తనపై క్లాస్‌వారీగా టీచర్లు తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలపై గమనిక, ఇంటిపాఠాల పర్యవేక్షణ, మొబైల్‌కు దూరంగా ఉంచడంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని సర్పంచ్ సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోటలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే..

**–తల్లిదండ్రులు పిల్లలను బడి వరకు నడిపిస్తే..మిగిలిన జీవితమంతా బడి నడిపిస్తుంది..**

**– తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు సెల్ షేక్ జలీల్ అహ్మద్.**

ప్రజాభూమి ప్రతినిధి – కోట




తిరుపతి జిల్లా కోట మండలం ఏ.వి.కే.ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఘనంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు పిల్లలను బడి వరకు నడిపిస్తే..మిగిలిన జీవితమంతా బడి నడిపిస్తుంది..అని అన్నారు. విద్యార్థుల చదువు బాధ్యత మొదటగా తల్లిదండ్రులు తీసుకోవాలి. చదువే అన్నిటికీ మూలం, చదువే జీవిత సత్యం, చదువే క్రమశిక్షణ నేర్పిస్తుంది అని అన్నారు. చదువు వలనే సంఘంలో గౌరవం లభిస్తుంది, చదువే మిమ్మల్ని దనికుల్ని చేస్తుంది, చదువే మీ సమస్యలకి పరిష్కారం చూపుతుంది. చదువు చెప్పే గురువు దైవంతో సమానమని విద్యార్థులకు తెలియజేశారు. గురువుల పట్ల గౌరవం ప్రదర్శించాలని..గురువులు చెప్పింది శ్రద్ధగా విని నేర్చుకోవాలి.. అని అన్నారు. విద్యార్థులు వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. కోరుకుంటున్నానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట ఎంఈవో, ఎంపీటీసీ శంషుద్దీన్, టీడీపీ జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు షేక్.నౌసాద్ బాష, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు...

# తల్లికి వందనం ఒక చరిత్ర

**రాజకీయాలకు తావు లేకుండా స్కూళ్ల అభివృద్ధి.**

**గత ప్రభుత్వంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసిన ఘనత యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దే..**

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.**

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్



నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్ జడ్పీ హై స్కూల్ బాయ్స్, లో మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..తల్లికి వందనం ఒక చరిత్ర. రాజకీయాలకు తావు లేకుండా స్కూళ్ల అభివృద్ధి. గత ప్రభుత్వంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసిన ఘనత యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దే..అని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, యువనేత, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో చదువుతున్న ఎందరు పిల్లలుంటే అందరు పిల్లలకు తల్లికి వందనం నేరుగా తల్లి అకౌంట్ కే నగదు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దే..అని అన్నారు. గత ప్రభుత్వంలో నాలుగైదు క్లాసులకు ఒకే ఉపాధ్యాయుడుంటే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ క్లాస్ కు ఒక టీచర్ విధానం ప్రవేశ పెట్టారు, కావున విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి, జన్మనిచ్చిన తల్లి తండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి అని విద్యార్థులకు తెలియజేశారు...



# తిరుపతి జిల్లాలో మెగా పిటిఎం 3.0 మహా విజయవంతం

## - జిల్లా వ్యాప్తంగా 2,63,389 మంది పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణ

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:






రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మెగా పిటిఎం 3.0 కార్యక్రమం తిరుపతి జిల్లాలో అత్యంత ఉత్సాహభరితంగా, సమర్థవంతంగా నిర్వహించబడింది. జిల్లా వ్యాప్తంగా తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, దాతలు, అధికారులు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని మహోత్సవంలా మార్చారు. జిల్లా స్థాయి ప్రధాన కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, చంద్రగిరి లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి కే.వి.ఎన్. కుమార్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకరరావు, సమగ్ర శిక్ష – కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి. సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారి లలిత కుమారి మరియు భాస్కర్ బాబు కూడా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా స్థాయి కార్యక్రమ ప్రత్యేకతలు విద్యార్థుల సైన్స్, ఇన్నోవేషన్ ప్రాజెక్ట్‌ల ప్రదర్శన, పాఠశాల లైబ్రరీ పుస్తకాల ప్రదర్శన, సైన్స్ కిట్స్, మ్యాథ్స్ కిట్స్, డిజిటల్ ఎడ్యుకేషన్ కిట్స్ ఏర్పాటు, వొకేషనల్ ఎడ్యుకేషన్ విభాగాల ప్రదర్శన, తల్లిదండ్రులు –ఉపాధ్యాయుల మధ్య అకాడమిక్ ఇంటరాక్షన్ సెషన్, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కే.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రత్యేక విద్యా ప్రణాళిక రేపటినుండి అనగా 6 వ తేదీ నుండి అన్ని ప్రభుత్వ యాజమాన్యం పాఠశాలలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజులు అత్యంత కీలకం అని, విద్యార్థులందరూ 100 శాతం హాజరు నమోదు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువులో భాగస్వామ్యం పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా అన్ని పరీక్షలు అసెస్మెంట్ బుక్స్ ద్వారా జరుగుతున్న అని తెలియజేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రతి పాఠ్యాంశం బోధించిన సమ్మరీ వీడియోస్ ఐదు నిమిషాలు పాటు చూపించడం వలన విద్యార్థులకు సదర పాఠ్యాంశము బాగా అర్థమవుతుందని తెలియజేసిన్నారు. ప్రైవేటు పాఠశాలలకు మించి విద్యార్థులకు అన్ని విషయములలో బోధనాం సములలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులందరూ చదవటము రాయటం వచ్చు విధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని బడుచున్నవి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం నందు వైట్ రైస్ ఉపయోగించటం వలన విద్యార్థులందరూ ఇష్టముగా పాఠశాల యందు పౌష్టికాహారం భోజనం చేయుచున్నారు. తల్లిదండ్రులందరికీ ఉపాధ్యాయులు వారి యొక్క పిల్లల హాజరు మరియు విద్యా సంబంధ విషయములపై కోలంకశముగా కార్డులు చూపించి వివరించడం జరిగింది. ఏపిసి గౌరీ శంకరరావు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్‌ను పూర్తిగా చదువు కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. వొకేషనల్ ఎడ్యుకేషన్ విద్యార్థుల భవిష్యత్తు నైపుణ్యాల అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష %–% కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి. సురేష్ నివేదిక సీఎంబీ జి. సురేష్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మొత్తం 2220 పాఠశాలల్లో మెగా పిటిఎం 3.0 విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. వరదల కారణంగా 26 పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించలేకపోయామని వివరించారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం పాల్గొన్న వారి సంఖ్యను ఇలా వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా హాజరు గణాంకాలు విద్యార్థులు: 1,15,683, తల్లిదండ్రులు: 22,789, ఓల్డ్ స్టూడెంట్స్: 2,445, ప్రజాప్రతినిధులు: 2,547, అధికారులు: 2,485, ఇతరులు: 4,121, మొత్తం హాజరు (విద్యార్థులు ం ఇతరులు): 2,63,389 మంది, ఇంత భారీ సంఖ్యలో పాల్గొనడం ఈ కార్యక్రమం పట్ల ప్రజల అంకితభావానికి నిదర్శనమని తెలిపారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన మెగా పిటిఎం 3.0 రాష్ట్రంలోనే అత్యంత విజయవంతమైన కార్యక్రమంగా నిలిచింది. జిల్లాకు చెందిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఒక సమిష్టి బాధ్యతగా విద్యా వ్యవస్థను బలపరచడంలో భాగస్వాములు కావడం గర్వకారణమన్నారు.

# తిరుపతి చాప్టర్ చైర్‌గా నితిన్ దత్తులూరి

## సహ-చైర్‌గా ప్రణిత్ పోలవరపు

## 2026 సంవత్సరానికి సిఐఐ యంగ్ ఇండియన్స్ నితిన్ దత్తులూరి నియమితులయ్యారు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



సిఐఐ యంగ్ ఇండియన్స్, తిరుపతి చాప్టర్ తన వార్షిక సెషన్‌ను శుక్రవారం తిరుపతిలోని తాజ్ తిరుపతిలో నిర్వహించింది. ఈ సందర్భంగా, యంగ్ ఇండియన్స్ జాయింట్ చైర్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ప్రదీప్ చెంథిల్‌కుమార్, రావండ్స్ ప్లాస్టెక్, సేల్స్ మార్కెటింగ్ హెడ్, నితిన్ దత్తులూరిని 2026 సంవత్సరానికి తిరుపతి చాప్టర్‌కు చైర్‌గా, బాలాజీ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, ప్రణిత్ పోలవరపును ఖైర్‌గా ప్రకటించారు. 2021లో భారతదేశంలో మైక్రో ఇరిగేషన్ కోసం విప్లవాత్మక పేటెంట్ పొందిన ఉత్పత్తులను ప్రవేశపెట్టడంలో మార్గదర్శకుడైన రావండ్స్ ప్లాస్టెక్‌లో నితిన్ దత్తులూరి సేల్స్, మార్కెటింగ్‌కు నాయకత్వం వహిస్తున్నారు. సింగపూర్‌లోని సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ నుండి మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ (2020–2021) పూర్తి చేశారు. ఆయన గతంలో వెంచర్ ఆటోమేషన్ టూలింగ్ ఇండియా, కోల్గేట్ పామోలివ్ ఇండియాలో వివిధ హోదాల్లో పనిచేశారు. నితిన్ టేబుల్ టెన్నిస్‌లో చెప్పుకోదగ్గ రికార్డు కలిగిన అంకితభావంతో కూడిన క్రీడా ఔత్సాహికుడు, వివిధ రాష్ట్ర మరియు సౌత్ జోన్ స్థాయి టోర్నమెంట్‌లలో రాణించారు. టేబుల్ టెన్నిస్‌కు మించి, నితిన్ క్రికెట్, టెన్నిస్ మరియు ఫుట్‌బాల్‌తో సహా బహుళ క్రీడలలో చురుకుగా పాల్గొంటాడు, బహుముఖ ప్రజ్ఞ మరియు క్రీడల పట్ల లోతైన ఆసక్తిని ప్రదర్శిస్తాడు. ప్రణిత్ పోలవరపు ప్రస్తుతం చిత్తూరులోని బాలాజీ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ సంస్థ తన దివంగత తాత డాక్టర్ వుప్పలపాటి సుందర్ నాయుడు స్థాపించిన కుటుంబ వ్యాపారం. 2021 నుండి, ఆయన కంపెనీలో కార్యాచరణ ఆధునీకరణ, వ్యూహాత్మక విస్తరణ మరియు రుణ తగ్గింపుకు నాయకత్వం వహించారు. కొత్త వ్యవస్థాపక వెంచర్‌లో, ప్రణిత్ సెప్టెంబర్ 2024 నుండి ఉర్ధెక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించి డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఉర్ధెక్స్ అనేది భారతీయ వినియోగదారులకు ప్రీమియం, పోషకాలు అధికంగా, పచ్చిక బయళ్లలో పెంచిన గుడ్లను తీసుకురావడంపై దృష్టి సారించిన పునరుత్పాదక ఆహార వెంచర్, ఇది 108 చదరపు అడుగుల పచ్చిక బయళ్ళు మరియు సేంద్రీయ ఆహారంతో కూడిన నమూనాను ఉపయోగిస్తుంది. ప్రణిత్ నేపథ్యంలో న్యూయార్క్‌లోని జైలెమ్‌లో కార్పొరేట్ సామాజిక పెట్టుబడి పని మరియు జోహన్నెస్‌బర్గ్‌లోని ఇంపాక్ట్ హబ్‌లో ఆపరేషన్స్ కన్సల్టింగ్ ఉన్నాయి. ఆయన వైఐ తిరుపతి మరియు శ్రీ కృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థల ద్వారా సమాజ సంక్షేమంలో కూడా చురుకుగా పాల్గొంటున్నారు, వేలాది మంది విద్యార్థులను ప్రభావితం చేస్తున్నారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి ఎన్ మౌర్య ఈ ప్రాంతంలోని యువతలో యి తిరుపతి చాప్టర్ చూపిన ప్రభావాన్ని ప్రశంసించారు. యి ప్రారంభించిన చైల్డ్ సేఫ్టీ ఇనిషియేటివ్‌ను ఆమె ప్రశంసించారు మరియు మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలలు మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అవగాహన సెషన్‌లను నిర్వహించాలని యికి సూచించారు. యంగ్ ఇండియన్స్ (వై) ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ జాయింట్ చైర్ శ్రీ ప్రదీప్ చెంథిల్‌కుమార్ తన ప్రత్యేక ప్రసంగంలో, యంగ్ ఇండియన్స్ (వై) తిరుపతి చాప్టర్ వాటాదారుల నిశ్చితార్థం మరియు సమాజ కార్యక్రమాల వైపు వివిధ లక్ష్యాలను సాధించడంలో తన పాత్రను పోషించడంలో వినూత్నంగా వ్యవహరించినందుకు ప్రశంసించారు. భారత్ రైజింగ్ స్ఫూర్తిని మనం జరుపుకుంటున్న ఈ సమయంలో, మా ఊపుకు అత్యంత శక్తివంతమైన సూచికలలో ఒకటి పెరుగుతున్న యి సోదరభావం అని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో యి వృద్ధిలో గణనీయమైన పెరుగుదలను చూసింది, కొత్త శిఖరాలను చేరుకుంది. నేడు, మేము 7,500 కంటే ఎక్కువ మంది బలమైన సభ్యత్వ స్థావరంతో గర్వంగా నిలబడతాము ఇది దేశవ్యాప్తంగా ఉన్న యువ భారతీయుల విశ్వాసం, శక్తి మరియు నిబద్ధతకు నిదర్శనం. సిఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, ఫ్లూయెంట్‌గ్రిడ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కృష్ణ గన్నమణి తన ప్రత్యేక ప్రసంగంలో మాట్లాడుతూ, యువ భారతీయుల శక్తి, సృజనాత్మకత మరియు నాయకత్వాన్ని ప్రగతిశీల మరియు సమ్మిళిత భవిష్యత్తును నిర్మించడానికి యి ఒక శక్తివంతమైన వేదికగా మారిందని అన్నారు. వ్యవస్థాపకత, నైపుణ్యాభివృద్ధి, స్థిరత్వం మరియు పౌర నిశ్చితార్థంలో చొరవల ద్వారా యువతను శక్తివంతం చేయడం ద్వారా ఈ దార్శనికతలో యి కీలక పాత్ర పోషిస్తుంది. తలిర్ మరియు యువ వంటి కార్యక్రమాలు మన రాష్ట్ర ఆర్థిక మరియు సామాజిక నిర్మాణాన్ని రూపొందించే భవిష్యత్ సిద్ధంగా ఉన్న నాయకుల పైప్‌లైన్‌ను సృష్టిస్తున్నాయి. ఈ మిషన్‌లో యికి మద్దతు ఇవ్వడానికి మరియు ప్రతి చొరవ బలమైన, భవిష్యత్తు సిద్ధంగా ఉన్న భారత్‌కు దోహదపడుతుందని నిర్ధారించడానికి సిఐఐ ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందనన్నారు. యంగ్ ఇండియన్స్ (తిరుపతి చాప్టర్) చైర్‌పర్సన్ శ్రీమతి వర్ష విశ్వనాథ్ కస్తూరి తన ప్రసంగంలో, యంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ ప్రారంభ సంవత్సరంలో సాధించిన ముఖ్యాంశాలు మరియు మైలురాళ్లను ప్రస్తావించారు. 8,400 మంది తలిర్ విద్యార్థులు మరియు 5,000 మంది యువ విద్యార్థులు ఆన్‌బోర్డ్‌లో చేరడం, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వంతో బలమైన భాగస్వామ్యాలు మరియు సమ్మిట్ వంటి వేదికలలో ప్రాతినిధ్యంతో, ఈ చాప్టర్ ప్రభావం మరియు ఆవిష్కరణలకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించింది.